- ఇన్‌స్టాగ్రామ్‌లో విడాకులిచ్చిన దుబాయ్ యువరాణి
- పిల్లలకు వ్యాక్సిన్‌లో భారత్ వెనుకంజ: యూనిసెఫ్
- కొవిడ్ సోకిన పిల్లల్లో వేగంగా డయాబెటిస్ లక్షణాలు
- ఏడు రోజుల్లో ఏడు ప్రపంచ వింతల సందర్శన!
- ట్రైనీ ఐఏఎస్ పూజా ఖేద్కర్ ఇంటిపైకి బుల్డోజర్

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

గురువారం THURSDAY 18.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 | సంచిక (Issue): 43 | వెల (Price) రూ.6.50 | వాసుదేవ ద్వాదశి

గురువారం, సూర్యోదయం: 5-51, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ ఋతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి రాత్రి 8-45 వరకు. నక్షత్రం: జ్యేష్ఠ రాత్రి 3-25 వరకు. వర్జ్యం: ఉదయం 8-52 నుంచి ఉదయం 10-29 వరకు. రాహుకాలం: పగలు 1-30 నుంచి పగలు 3-07 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-12 నుంచి ఉదయం 11-04 వరకు, పునః దుర్ముహూర్తం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-16 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-32 నుంచి రాత్రి 8-09 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



సింగరేణి ఓసీపీ-2లో ప్రమాదం

సైడ్‌వాల్ కూలి ఇద్దరు కార్మికుల దుర్మరణం

మరో ఇద్దరికి గాయాలు > 10



యూపీ బీజేపీలో అసమ్మతి

సీఎం యోగి ఆదిత్యనాథ్ డిప్యూటీ సీఎం మధ్య విభేదాలు

- కొనసాగుతున్న లోక్‌సభ ఎన్నికల ఫలితాల చిచ్చు
- రాజీనామాకు సిద్ధపడ్డ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు
- ఉప ఎన్నికల రూపంలో త్వరలో మరో సవాల్ > 7



ప్రాణాలు తీస్తున్న వీధి కుక్కలు

సగటున రోజుకు 70 దాడులు
రేబిస్‌తో సగటున ఇద్దరు మృతి
206 రోజుల్లో 239 ఘటనలు
7 నెలల్లో 15 మంది మృత్యువాత
తాజాగా సిద్దిపేట జిల్లాలో 16 నెలల చిన్నారి మృతి > 2



ఏడాదికి రెండుసార్లు పరీక్షపై డైలమా

విస్తృత సంప్రదింపుల్లో సీబీఎస్‌ఈ సెమిస్టర్ విధానం మరో ఆప్షన్ 10, 12 పరీక్షలపై తర్జనభర్జన > 8



పండుగపూట పడిగాపులు

గురుకుల సిబ్బందిని కౌన్సెలింగ్‌కు పిలిచి.. చెప్పకుండా వాయిదా
సొసైటీ ఉన్నతాధికారుల తీరుపై టీచర్ల ఆగ్రహం
ఇప్పటికే మూడుసార్లు వాయిదా వేశారని ఆవేదన
ఇప్పటికైనా కచ్చితమైన తేదీని ప్రకటించాలని డిమాండ్ > 5



అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఏఐజీ దవాఖానలో చికిత్స పొందుతున్న ఎల్బీనగర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. చిత్రంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తదితరులు ఉన్నారు

కుట్రదారులకు చెంపపెట్టు

రాజకీయాల్లో కక్ష సాధింపులకు చోటు లేదు

- పాలన వదిలేసిన కాంగ్రెస్ ప్రతీకారంపైనే దృష్టి
- ఇకనైనా బుద్ధితెచ్చుకొని సమస్యలు పరిష్కరించాలి
- తీరు మార్చుకోకుంటే ప్రజాక్షేత్రంలోనూ ఇదే తీర్పు
- సుప్రీం తీర్పుపై బీఆర్‌ఎస్ నేత కే తారకరామారావు

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు కొనుగోళ్లకు సంబంధించి కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు ప్రయత్నం చేసిన ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ మీద కాంగ్రెస్ అధికార దుర్వినియోగంపై సుప్రీంకోర్టు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చిందని తెలిపారు. రాజకీయాల్లో కక్ష సాధింపు, ప్రతీకారాలకు చోటు ఉండకూడదని బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాలన గాలికి వదిలేసి రాజకీయ కక్షలు, ప్రతీకార చర్యలపైనే ఎక్కువ దృష్టి సారించిందని విమర్శించారు. రాజకీయ కక్షలు, ప్రతీకార చర్యలకూ ఓ పరిమితి ఉంటుందని, ఆ పరిమితులను దాటి కాంగ్రెస్ పార్టీ > 2వ పేజీలో

సుప్రీంకోర్టు తీర్పునే తప్పుబడుతున్నారా?



స్థాయి మరిచి కేసీఆర్‌పై వ్యాఖ్యలా?
కోర్టు తీర్పును తప్పుబట్టిన మీపై చర్యలు ఎందుకు తీసుకోకూడదు?
కవితను దోషి అని ఎలా అంటారు?
జస్టిస్ నర్సింహారెడ్డిపై క్రిశాంక్ ఫైర్

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు కమిషన్ ఛైర్మన్‌ను మార్చాలన్న సుప్రీంకోర్టు తీర్పును కూడా తప్పుబడుతున్నారా? అంటూ జస్టిస్ నర్సింహారెడ్డిని ఉద్దేశించి బీఆర్‌ఎస్ నేత మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. సుప్రీం తీర్పు రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా వచ్చినదిగానే అభిప్రాయపడుతున్నట్టు > 2వ పేజీలో



జట్టు కట్టి చెట్టును నిలబెట్టి

వనపర్తి జిల్లా పెద్దూరులో మరో భారీ వృక్షానికి గ్రామస్థులు ప్రాణం పోశారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తొలగించిన 50 ఏండ్ల నాటి ఈ జమ్మిచెట్టును బుధవారం వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో తిరిగి నాటారు. -పెద్దూరు



కన్నడనాట లోకల్ రచ్చ

- ప్రైవేటు ఉద్యోగాల్లో స్థానికులకు రిజర్వేషన్ > 7
- బిల్లుకు కర్ణాటక మంత్రి మండలి ఆమోదం

నిబంధనలు ఉల్లంఘిస్తే 25 వేల వరకు ఫైన్
సర్కారు నిర్ణయంపై పారిశ్రామికవేత్తల ఫైర్
రాష్ట్రం నుంచి కంపెనీలు పోతాయి: నాస్కామ్
వైపుణ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని సూచన
కంపెనీలకు ఆహ్వానం పలికిన ఏపీ, కేరళ
విమర్శలతో వెనక్కి తగ్గిన కర్ణాటక ప్రభుత్వం
లోకల్ బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటన

కర్ణాటక కాంగ్రెస్ సర్కారు 'స్థానికత' చిచ్చును రాజేసింది. ప్రైవేటు కంపెనీల్లో కన్నడిగులకు కోటా ఇవ్వాలని రూపొందించిన బిల్లును సిద్దరామయ్య క్యాబినెట్ ఆమోదించింది. ఈ నిర్ణయం పారిశ్రామికవర్గాల్లో అసంతృప్తికి కారణమైంది. ఈ నిర్ణయంతో కంపెనీలు రాష్ట్రం వదిలిపోతాయని, కొత్త పెట్టుబడులు రావని పలువురు వ్యాపారవేత్తలు హెచ్చరించారు. ఈ గందరగోళాన్ని గుర్తించిన ఏపీ, కేరళ.. అసంతృప్తిగా ఉన్న కంపెనీలను తమ రాష్ట్రాలకు రావాల్సిందిగా ఆహ్వానించాయి. వ్యతిరేకతతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం ఈ బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది.

జన్మలో కాంగ్రెస్‌కు ఓటెయ్యం

రేవంత్ ఖబడ్దార్.. మీ పార్టీ పతనం మొదలైంది

స్థానిక ఎన్నికల్లో అడుగడుగునా అడ్డుపడతం: నిరుద్యోగులు

ఆత్మసాక్షిగా చెప్తున్నం.. ఇందుకోసం ఎంతకైనా తెగిస్తం
డీఎస్సీ పరీక్ష వాయిదావేస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేంది?
స్టూడెంట్స్‌తో పెట్టుకుంటే ఏమైతదో త్వరలోనే తెలుస్తది
బహిరంగ లేఖలో తెలంగాణ డీఎస్సీ అభ్యర్థులు
హైదరాబాద్‌లో విడుదల.. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

అభ్యర్థుల డిమాండ్లపై తర్జనభర్జన

గ్రూప్-2, 3 పరీక్షల వాయిదా, అదనపు పోస్టులపై తేల్చని సర్కారు
నిరుద్యోగులతో కొలిక్కిరాని చర్చలు.. విభజించి వేర్వేరు హామీలు?
నిరుద్యోగుల్లో భిన్నాభిప్రాయాలు.. కొనసాగుతున్న పోరు > 3

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): డీఎస్సీ పరీక్షలను పరీక్ష వాయిదా వేయాలని అభ్యర్థించినా, ఆందోళనలు చేసినా రేవంత్ సర్కారు పట్టించుకోవడం లేదని డీఎస్సీ అభ్యర్థులు మరో అస్త్రాన్ని సంధించారు. జన్మలో కాంగ్రెస్‌కు ఓటు వేయబోమని, ఇతరులెవ్వరికీ ఓటు వేయనివ్వబోమని అల్టిమేటం జారీచేశారు. ఈ మేరకు సీఎం, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరిస్తూ డీఎస్సీ అభ్యర్థులు బుధవారం హైదరాబాద్‌లో బహిరంగ లేఖ విడుదల చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయబోమని అభ్యర్థులు ప్రతిజ్ఞ చేశారు. తమ కుటుంబసభ్యులు, బంధువులు కూడా కాంగ్రెస్‌కు ఓటెయ్యకుండా ప్రచారం చేస్తామని స్పష్టంచేశారు. 'తెలంగాణ డీఎస్సీ అభ్యర్థులమైన మేము.. డీఎస్సీ పరీక్ష వాయిదా వేయకుండా, ప్రిపరేషన్‌కు తగిన సమయం ఇవ్వకుండా, మా డిమాండ్లను నెరవేర్చకుండా, నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయబోమని, కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని మా కుటుంబసభ్యులు, బంధువుల్లో ప్రచారం చేస్తామని > 3వ పేజీలో



12 మంది నక్సల్స్ మృతి

- గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్
- ఎస్సై, ఇద్దరు జవాన్లకు గాయాలు
- పోలీసులకు రూ.51 లక్షల రివార్డు

ముంబై/ కొత్తగూడెం క్రైం, జూలై 17 (నమస్తే తెలంగాణ): మహారాష్ట్ర - ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఓ ఎస్సై, ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి. గడ్చిరోలి ఎస్పీ నీలోత్పల్ కథనం ప్రకారం.. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా వండోలి గ్రామ సమీపంలో సుమారు 15 మంది > 8వ పేజీలో



భూవివాదం విషయంలో కాంగ్రెస్‌లు నేతలు బెదిరించడంతో సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దమ్మక్కపల్లి గ్రామానికి చెందిన బండి కిష్టయ్య ఆత్మహత్యకు యత్నించారు. ములుగు మండలంలోని లక్ష్మక్కపల్లిలోని ఆర్వీఎం దవాఖానలో చికిత్స పొందుతున్న రైతును బుధవారం హరీశ్‌రావు పరామర్శించారు. > 3

ఫిరాయింపు ఎమ్మెల్యేలు మాజీలయ్యేదాకా నిద్రపోము

- త్వరలో రాష్ట్రంలో ఉపఎన్నికలు తథ్యం
- బీఆర్‌ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి
- ఎమ్మెల్యేలు పోతే బీఆర్‌ఎస్ మూతపడదు
- వైఎస్ హయాంలో 12మందిని చేర్చుకున్నరు అయినా రాష్ట్రం సాధించి పదేండ్లు పాలించాం
- రుణమాఫీపై సర్కారు కొత్త జీవో ఇవ్వాలి
- పటాన్‌చెరులో మీడియాతో హరీశ్‌రావు
- కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా

సంగారెడ్డి, జూలై 17 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు మాజీలు అయ్యే వరకు నిద్రపోమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టంచేశారు. త్వరలో రాష్ట్రంలో ఉపఎన్నికలు రావడం తథ్యమని, బీఆర్‌ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో బుధవారం బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో హరీశ్‌రావు సమావేశమయ్యారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ మారినా ఎవ్వరూ అధైర్యపడవద్దని, కార్యకర్తలకు పార్టీ, తాను అండుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని, మళ్లీ ఈ రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని చెప్పారు. ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ మూడునెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని గుర్తుచేశారు. ఇదే విషయమై హైకోర్టులో కేసు వేశామని, త్వరలో సుప్రీంకోర్టుకు సైతం వెళ్తామని తెలిపారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టాలన్న రేవంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఇంటికి వెళ్లి కండువాలు కప్పడం విడ్డూరంగా ఉన్నదని ఎద్దేవా చేశారు. వైఎస్ > 3వ పేజీలో

నేడు లక్ష రుణం మాఫీ

సాయంత్రం 4 గంటలకు రైతుల ఖాతాల్లోకి 6098 కోట్లు

11.42 లక్షల మందికి రుణవిముక్తి
ట్రయల్‌రన్ నిర్వహించిన అధికారులు
రైతువేదికల్లో సంబురాలకు ఏర్పాట్లు
రుణమాఫీ జాబితాపై రైతుల్లో ఆందోళన
మూడు విడతల్లో రుణమాఫీ: రేవంత్
నిద్రలేని రాత్రులు గడిపాం: భట్టి



హైదరాబాద్, జూలై 17(నమస్తే తెలంగాణ): రైతు రుణమాఫీ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానున్నది. తొలివిడతలో సాయంత్రం 4 గంటలకు రూ.లక్ష వరకు రుణం ఉన్న 11.42 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 కోట్లను ప్రభుత్వం నేరుగా జమ చేయనున్నది. ఇందుకు సంబంధించి వ్యవసాయ, ఆర్థిక శాఖలు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేశాయి. వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులు ట్రయల్‌రన్ కూడా నిర్వహించారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణాన్ని మాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. రుణమాఫీకి మొత్తం 39 లక్షల కుటుంబాలు అర్హత సాధించగా, ఇందులో 60 లక్షల మంది రైతులు ఉన్నట్టు ప్రభుత్వం తెలిపింది. రుణమాఫీకి మొత్తం రూ.31 వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా వేసింది. గురువారం రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేస్తుండగా, నెలాఖరులోగా రూ.1.5 లక్షల వరకు, ఆగస్టులో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సాయంత్రం 4 గంటలకు రుణమాఫీ ముహూర్తం > 5వ పేజీలో



రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీకి నిధులా?

పెట్టుబడి సాయానికి పాస్‌బుక్కు పనికిరాదా?
రుణమాఫీ మార్గదర్శకాల్లో సవరణలేవి?
షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి
బీఆర్‌ఎస్ కట్టిన రైతువేదికల్లోనే సంబురాలు
మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): రుణమాఫీకి పాస్‌బుక్కే ప్రామాణికమన్న ముఖ్యమంత్రి రైతు భరోసాకి పాస్‌బుక్కును ఎందుకు ప్రామాణికంగా తీసుకోవడంలేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు. రైతు భరోసా నిధులు ఇవ్వడానికి కుంటిసాకులు వెతుకుతున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి జోగు రామన్నతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అన్నదాతలు > 5వ పేజీలో



విజయ డెయిరీ బకాయి 120 కోట్లు

అన్నదాతలకు శాపంగా మారిన సంస్థ నిర్లక్ష్యం

ఈఎంఐల నిలిపివేత.. పాడి రైతులకు బ్యాంకు నోటీసులు
తదుపరి పరిణామాలకు మీరే బాధ్యులంటూ హెచ్చరికలు
పాల బిల్లులు చెల్లించకపోవడంతో రైతులకు తిప్పలు
రుణ ఎగవేతదారులుగా ముద్ర వేస్తున్న బ్యాంకులు > 2



డేంజర్ డాగ్స్

ప్రాణాలు తీస్తున్న వీధికుక్కలు • రాష్ట్రంలో సగటున రోజుకు 70 దాడులు • రేబిస్‌తో సగటున ఇద్దరు దుర్మరణం

గడిచిన 206 రోజుల్లో 239 ఘటనలు • 7 నెలల్లో 15 మంది బలి • విశాల్ కేసు సుమోటోగా స్వీకరించిన హైకోర్టు

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): ఒకప్పుడు వీధి కుక్కలంటే ఆ వాడకు రక్షణగా ఉండేవి. ఎవరైనా అపరిచితులు వచ్చినా, రాత్రి పూట ఆగంతకులు చొరబడినా పసిగట్టి మొరుగుతూ ప్రజలను అప్రమత్తం చేసేవి. కానీ, ఇప్పుడు అవే కుక్కలు ప్రజలు, ముఖ్యంగా పసిపిల్లల పాలిట మృత్యుపాశాలుగా మారాయి. ఒంటరిగా దొరికినా, బంధువుల రక్షణలో ఉన్నా వెంటపడి మరీ దాడి చేసి ఒక్కోసారి ప్రాణాలు తీస్తున్నాయి. రాష్ట్రమంతటా ఏరోజుకారోజు కుక్కకాటు కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఇటీవల ఆరేండ్ల బాలుడిని వీధి కుక్కలు దాడిచేసి చంపేసిన ఘటన జాతీయ పత్రికల్లో పతాక శీర్షికగా నిలిచింది. ఆ కేసును రాష్ట్ర హైకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ చేస్తున్నది.

ఏడు నెలల్లోనే 15 మంది దుర్మరణం

డిసెంబర్ 12 నుంచి ఈ నెల 2వరకు 206 రోజుల్లో 239 కుక్కకాటు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఒక్కోచోట 10 నుంచి 15మంది వరకు గాయపడ్డారు. ఈ ఏడు నెలల్లోనే కుక్కల దాడిలో 15 మంది చనిపోయారు. వీరిలో కొందరు రేబిస్‌తో మరణించారు. గుంపులుగా తిరిగే కుక్కలు మూగజీవాలపైనా దాడి చేస్తున్నాయి. గొర్రెలు, పశువులపై విరుచుకుపడుతున్నాయి.

కుక్కకాటుతో వచ్చే వ్యాధులు

రేబిస్, మెదడువాపు, బ్రూసెల్లోసిస్, క్షయ, సాల్మనెల్లోసిస్, లెప్టోస్పైరసిస్, ప్లేగు, టెటనస్, ఆంత్రాక్స్, దవడ, గొంతు పక్షవాతం, సెటిని మానినా, నీటి కళ్లం విన్నా భయం

పూర్తి వివరాలు ఇవ్వండి: హైకోర్టు

చిన్నారులపై కుక్కల దాడుల ఘటనలపై రాష్ట్ర హైకోర్టు తీవ్రంగా స్పందించింది. జూన్ 28న విశాల్ (6)ను కుక్కలు దాడిచేసి చంపిన కేసును సుమోటోగా స్వీకరించింది. గతంలో అంబర్‌పేటలోని ఎరుకల బస్తీలో వీధి కుక్కలు స్కూల్‌కు వెళ్లే చిన్నారులపై దాడిచేయగా ఓ బాలుడు చనిపోవడం, అంతకుముందు జరిగిన దాడులకు ఈ కేసును జతచేసింది. ఇలాంటి ఘటనల్లో బాధితులపై కనికరం చూపాలని, కేవలం పరిహారం చెల్లిస్తే సరిపోదని, కుక్కల దాడులు పునరావృతం కాకుండా రాష్ట్రప్రభుత్వం సమర్థవంతమైన విధానాలను రూపొందించాలని చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే నేతృత్వంలోని బెంచ్ ఆదేశించింది. రాష్ట్ర సీఎస్, ఆరోగ్య కార్యదర్శి ఈ ఘటనపై పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశాలు జారీచేసి విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది.

15మంది మృతుల వివరాలు

2023, డిసెంబర్ 15: గోల్కొండ విజయనగర్‌లో గుడిసెలో ఉన్న 5 నెలల శరత్‌పై కుక్కలు దాడి చేశాయి. మెడ, తల, ముఖంపై తీవ్రగాయాలు కావడంతో దవాఖానలో చికిత్సపొందుతూ చనిపోయాడు.

2024, జనవరి 9: నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం కల్లెడికి చెందిన ఐదేండ్ల హర్షవర్ధన్‌పై మేకల కాపరుల కుక్కలు దాడిచేయగా చికిత్స పొందుతూ చనిపోయాడు.

జనవరి 29: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లెర్లలో ఓ వ్యక్తిపై కుక్కలు మూకుమ్మడిగా దాడిచేయడంతో దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు.



ఫిబ్రవరి 2: శంషాబాద్ రాజీవ్ గృహ కల్ప సామ ఎన్‌క్లేవ్ సమీపంలో కుటుంబసభ్యులతో కలిసి నిద్రిస్తున్న ఏడాది వయస్సున్న నాగరాజును కుక్కలు నోటకరుచుకొని బయటకు లాక్కెళ్లి చంపేశాయి.

ఫిబ్రవరి 8: కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లచ్చాపేటలో ఆరుబయట కూర్చున్న రామవ్వ(60)పై కుక్కల గుంపు దాడిచేయడంతో చనిపోయింది.

మార్చి 23: ఆదిలాబాద్ జిల్లా ఏంబి మండలం తాటిగూడకు చెందిన నాలుగేండ్ల కార్తీక.. పిచ్చి కుక్కలు దాడితో చికిత్స పొందుతూ మృతిచెందింది.

మార్చి 31: నిజామాబాద్ జిల్లా నందిపేటకు చెందిన బొడ్డు మహేశ్ (34) లక్కంపల్లి శివారు సెజ్‌లో వాచ్‌మెన్. గేటు వద్ద నిద్రిస్తున్న ఆయన కుక్కల దాడితో చికిత్స పొందుతూ చనిపోయాడు.

ఏప్రిల్ 2: రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారానికి చెందిన అరుణ్ (28)పై కుక్కలు దాడిచేయగా రేబిస్ సోకి మృతిచెందాడు.

ఏప్రిల్ 13: నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం బసిరెడ్డిపల్లికి చెందిన తుడుం నరేందర్(30)పై కుక్కలు దాడి చేయగా సరైన చికిత్స చేయించుకోక ఐదు నెలల తర్వాత చనిపోయాడు.

ఏప్రిల్ 14: హైదరాబాద్‌లోని పీర్జాదిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఐదేండ్ల దీపాలి ఆడుకుంటుండగా కుక్కలు దాడిచేశాయి. చికిత్స పొందుతూ చనిపోయింది.

మే 15: వికారాబాద్ జిల్లా తాండూరులో ఐదు నెలల బాలుడిపై ఇంట్లోకి చొరబడి కుక్క దాడిచేసి చంపేసింది.

జూన్ 6: హైదరాబాద్‌లోని మియాపూర్‌లో ఆరేండ్ల సాత్విక్‌ను కుక్కల మంద దాడిచేసి చంపేసింది.

జూన్ 9: జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం ఫతేపూర్ శివారు లూనావత్‌తండాలో ఆరేండ్ల గుగులోత్ అభిరామ్‌ను కుక్కలు పొలాల్లోకి లాక్కెళ్లి చంపేశాయి.

జూన్ 18: మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మడిపల్లిలో 45రోజుల ఆయాన్ష్‌ను కుక్క నోటకరుచుకుని వెళ్లింది. బాలుడు చికిత్స పొందుతూ మరుసటి రోజే చనిపోయాడు.

జూన్ 29: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో బీహార్‌కు చెందిన విశాల్ (6)పై వీధి కుక్కలు దాడిచేసి తలకొరికి చంపేశాయి.

మరికొన్ని ఘటనలు

- హైదరాబాద్ రహ్మత్‌నగర్ మధురానగర్‌లో ఓ పెంపుడు కుక్క కారణంగా రెండు కుటుంబాలు ఘర్షణ పడి కర్రలతో కొట్టుకొని రావులుకుల మధ్య జనియాలో చేరి చికిత్స పొందారు. పరస్పరం క్రిమినల్ కేసులు పెట్టుకున్నారు.
- హైదరాబాద్‌లో ఇంట్లోంచి కుక్క దూసుకురావడంతో భయపడి ఫుడ్ డెలివరీ బాయ్ మూడో అంతస్తు నుంచి దూకి తీవ్రంగా గాయపడ్డాడు.

కుక్కకాటు కేసులు

2022	2023
19,847,	26,349

- కుక్కదాడుల్లో సగటున రోజుకు 70 మందికి గాయాలు
- నెలకు ఇద్దరు చొప్పున రేబిస్ వ్యాధితో మరణిస్తున్నారు.
- 2019-2024 ఏప్రిల్‌లోపు హైదరాబాద్‌లోనే 54మంది మృత్యువాత
- ఒక్క హైదరాబాద్‌లోనే 5.50 లక్షల వీధి కుక్కలున్నట్టు అంచనా
- డిసెంబర్ 12 నుంచి జూలై 2 వరకు 239 ఘటనలు
- కుక్కకాటుతో ఏడు నెలల్లో 15 మంది చనిపోయారు.
- చనిపోయిన మూగజీవాల సంఖ్యకు లెక్కలేదు.
- దేశవ్యాప్తంగా ఉన్న కుక్కలు 1.53 కోట్లు
- రేబిస్‌తో దేశంలో ఏటా 20 వేలమంది మృత్యువాత
- సుమారు 2కోట్ల మంది దవాఖానల పాలు
- ప్రపంచవ్యాప్తంగా పోలిస్తే దేశంలోనే 36శాతం మరణాలు
- ఎండాకాలంలో తాపాన్ని తట్టుకోలేక కుక్కలు దాడికి ప్రయత్నిస్తాయి.
- కుక్కకాటుతో దాదాపు 19 రకాల వ్యాధులు వస్తాయి
- పెంపుడు కుక్కలకు తరచూ రేబిస్ వ్యాక్సిన్లు వేయించాలి.
- వీధి కుక్కలకు వైద్యాధికారులు కు.ని ఆపరేషన్లు చేయాలి.

లోకం పోకడ



ఈ ప్రభుత్వం నిర్వహించే డీఎస్సీ పరీక్షకు ఇలా ప్రిపేర్ అవుతున్నా మమ్మీ!

వానకాలం

	గరిష్ఠం	కనిష్ఠం
ఆదిలాబాద్	35.4°c	23.6°c
రంగారెడ్డి	34.7°c	22.1°c
నిజామాబాద్	30.4°c	23.3°c
ఖమ్మం	31.0°c	26.0°c
మెదక్	30.9°c	22.8°c
హైదరాబాద్	30.8°c	23.6°c
కరీంనగర్	30.0°c	26.0°c
నల్లగొండ	30.0°c	23.0°c
వరంగల్	30.0°c	25.0°c
మహబూబ్‌నగర్	28.8°c	23.5°c

రాష్ట్రంలో భారీ వర్షాలు

19న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

వచ్చే 5 రోజులు భారీ వానలు

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): ఉపరితల ఆవర్తన ప్రభావంతో గడిచిన 24గంటల్లో నిజామాబాద్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా నవీపేటలో 15.4 సెం.మీ, ఆసిఫాబాద్ జిల్లా దహెగాంలో 13.7 సెం.మీ వర్షపాతం నమోదైంది. రాగల ఐదురోజులు రాష్ట్రంలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 19నాటికి పశ్చిమ మధ్య ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ విభాగం పేర్కొన్నది. ఈ మేరకు వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. గురు, శుక్రవారాల్లో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతాయని వెల్లడించారు. అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్లను 1070, 112, 18004250101 ఏర్పాటు చేసినట్టు విపత్తు నిర్వహణ అథారిటీ అధికారులు పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పునే తప్పుబడుతున్నారా?



తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేత క్రిశాంక్

› మొదటిపేజీ తరువాయి...

చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్టు పేర్కొన్నారు. విద్యుత్తు కమిషన్‌కు కేసీఆర్ రాసిన లేఖలో జస్టిస్ నర్సింహారెడ్డి వ్యక్తిగత విషయాలను ఎక్కడా ప్రస్తావించలేదని, తీసుకున్న నిర్ణయాలను మాత్రమే తప్పుబట్టారని పేర్కొన్నారు. వాటిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు నర్సింహారెడ్డిని బాధ్యతల నుంచి తప్పించిందని తెలిపారు. రాజీనామా తర్వాత నర్సింహారెడ్డి స్థాయి మరిచి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్‌పైనా, ఎమ్మెల్సీ కవితపైనా ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు చెప్పారు. కేసీఆర్ ఇంకా సమాధానం ఇవ్వలేదని అంటూనే కమిషన్ నివేదిక సిద్ధం అయిందని ఎలా చెప్తారని ప్రశ్నించారు. దీనినిబట్టి ఆయన దురుద్దేశాలు అర్థమవుతున్నాయని విమర్శించారు. విచారణ ఎదుర్కొంటున్న కవితను దోషి అన్నట్టు ఎలా మాట్లాడతారని నిలదీశారు. కోర్టు తీర్పును తప్పుబట్టే నర్సింహారెడ్డిపై ఆర్టికల్ 142 ప్రకారం చర్యలు ఎందుకు తీసుకోకూడదని ప్రశ్నించారు. నర్సింహారెడ్డి భూకబ్జాలకు పాల్పడ్డారని అప్పట్లో పీసీసీ చీఫ్‌గా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహా అనేక మంది కాంగ్రెస్ నేతలు ఉద్యమం కూడా చేశారని, మరిప్పుడు ఆయననే విచారణ కమిషన్ చైర్మన్‌గా ఎలా నియమించారని ప్రశ్నించారు. నర్సింహారెడ్డిని విద్యుత్తు కమిషన్ చైర్మన్‌గా నియమించిన రేవంత్‌రెడ్డి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ముందూరు మారుతిరావు హత్యకేసు నిందితుల తరఫున వాదించిన జస్టిస్ నర్సింహారెడ్డిపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడాలన్నారు. గతంలో నర్సింహారెడ్డిపై సీబీఐ విచారణ చేపట్టాలని దళిత సంఘాలు ఆందోళన చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. నర్సింహారెడ్డితో ఒవైసీ మామా అన్న సంగతి అందరికీ తెలుసని అన్నారు.

ఒవైసీ వ్యాఖ్యల్లో అర్థంలేదు

కేసీఆర్ మెమోరియల్‌కు చైర్మన్‌గా ఉన్న నర్సింహారెడ్డిని కమిషన్ చైర్మన్‌గా నియమించడంపై అసదుద్దీన్ ఒవైసీ ఎందుకు స్పందించడం లేదని క్రిశాంక్ ప్రశ్నించారు. బీజేపీతో సంప్రదింపుల కోసమే కేటీఆర్, హరీశ్ ఢిల్లీ వెళ్లారన్న తప్పుడు వార్తలపై ఒవైసీ వివరణ కోరడంలో అర్థం లేదని అన్నారు. సుప్రీం కేసుల విషయమై వర్కింగ్ ప్రెసిడెంట్ ఢిల్లీ వెళ్లారు తప్పితే అందులో ఎలాంటి రాజకీయాలు లేవని స్పష్టం చేశారు. ఒవైసీకి కేసీఆర్ జవాబుదారీ కాదని, బీజేపీతో బీఆర్‌ఎస్ పొత్తు ఉత్త వదంతేనని తేల్చి చెప్పారు.

కుక్కల దాడిలో బాలుడి మృతి

• జవహర్‌నగర్‌లో తీవ్ర విషాదం



బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాలు, రాజకీయ నాయకులు

జవహర్‌నగర్, జూలై 17: జవహర్‌నగర్‌లో కుక్కల దాడిలో గాయపడిన బాలుడు విహాన్(16 నెలలు) చికిత్స పొందుతూ మృతి చెందాడు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డికి చెందిన భరత్‌కుమార్, భార్య లక్ష్మి, ఇద్దరు కూతుళ్లు, కుమారుడితో కలిసి జవహర్‌నగర్‌లోని ఆదర్శ్‌నగర్‌లో అద్దెకు ఉంటున్నారు. భరత్‌కుమార్ స్థానికంగా కార్పెంటర్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. మంగళవారం రాత్రి 7గంటలకు కుమారుడికి జ్వరంగా ఉందని తల్లి లక్ష్మి మాత్రలు తీసుకురావడానికి మెడికల్ షాపునకు వెళ్లింది. కుమారుడు విహాన్ ఆడుకుంటూ గేటు బయటకు రాగా గుంపుగా వచ్చిన కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. తలభాగాన్ని నోట కరుచుకొని చెట్లపొదల్లోకి తీసుకెళ్లాయి. కుమారుడి కోసం కుటుంబసభ్యులు వెతుకుతుండగా చెట్ల పొదల్లో బాలుడు కనిపించాడు. కుక్కలను తరిమివేసి బాలుడిని స్థానిక హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గాంధీ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి చనిపోయాడు. ఇద్దరు కూతుళ్ల తరువాత 11ఏండ్లకు పుట్టిన కుమారుడు విగతజీవిగా ఉండడంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. కుక్కల దాడిలో చనిపోయిన బాధిత కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు నిరసనకు దిగారు. బాలుడి కుటుంబాన్ని ఆదుకుంటామని కమిషనర్ శాతిమోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. కలెక్టర్ దృష్టి తీసుకెళ్లి విహాన్ కుటుంబానికి న్యాయం చేస్తామని తెలిపారు. బాధిత కుటుంబసభ్యులను మేయర్, డిప్యూటీమేయర్, కార్పొరేటర్ నిహారిగౌడ్ పరామర్శించారు. విహాన్ అంత్యక్రియలను వారి స్వగ్రామం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డిలో నిర్వహించారు.



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట మండలంలోని ఉచ్చమల్లి వాగు వద్ద ఆగి ఉన్న అంబులెన్స్ వద్దకు నడుచుకుంటూ వెళ్తున్న నిండు గర్భిణి సౌందర్య

బురదలో గర్భిణి నడకయాతన

ఆసిఫాబాద్ జిల్లాలో అప్రోచ్ రోడ్డు లేక అవస్థలు

పెంచికల్ పేట్, జూలై 17: పురిటి నొప్పులతో దవాఖానకు బయలుదేరిన గర్భిణికి అవస్థలు తప్పలేదు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట మండలంలోని ఎల్లగూడకు చెందిన గిరిజన మహిళ ఆత్రం సౌందర్యకు బుధవారం పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. కిలోమీటర్ దూరంలో ఉన్న ఉచ్చమల్లి వాగు లోలెవల్ వంతెన వరకే అంబులెన్స్ వచ్చి ఆగింది. ఇటీవల వంతెన నిర్మించినా అప్రోచ్ రోడ్డు వేయకపోవడంతో బురదమయంగా మారింది. దీంతో గర్భిణి బంధువు సాయంతో బైక్‌పై వాగు వద్దకు వచ్చింది. అక్కడి నుంచి సుమారు 200 మీటర్ల బురదమయమైన రోడ్డుపై అవస్థలు పడుతూ నడుచుకుంటూ వెళ్లి అంబులెన్స్ ఎక్కింది. అక్కడి నుంచి కాగజ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అప్రోచ్ రోడ్డు నిర్మించి రాకపోకలు సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

దాశరథి శత జయంతికి ప్రభుత్వ ఏర్పాట్లేవి?

హైదరాబాద్, జూలై 17(నమస్తే తెలంగాణ): అభ్యుదయ కవిసామ్రాట్ డా. దాశరథి కృష్ణమాచార్యను రాష్ట్ర సర్కారు విస్మరించిందా? అంటే సాహితీవేత్తల నుంచి అవుననే సమాధానం వస్తున్నది. తెలంగాణ సాయుధ పోరాటంలో, సాహితీ రంగంలో ఆయన విశిష్టత, ప్రత్యేకత ఉన్నది. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ', 'మా నిజాం రాజు జన్మజన్మల బూజు' అనే మాటలు నేటికీ ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2015 నుంచి దాశరథి సాహితీ పురస్కారాన్ని అందిస్తున్నది. ఈ శత జయంతి సంవత్సరాన్ని గొప్పగా జరుపుకోవాలని సాహితీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం నుంచి వేడుకలు, పురస్కారంపై ప్రకటన రాకపోవడంపై సాహితీవేత్తలు విచారం వ్యక్తంచేస్తున్నారు.

22న ఎమ్మెల్సీ గోరటికి పురస్కారం

సాహితీ సాంస్కృతిక వేదిక 'మహామహి' ఆధ్వర్యంలో ఈ నెల 22న మహామహి- దాశరథి ప్రజా సాహిత్య పురస్కారాన్ని ప్రజా వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్నకు ప్రదానం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లా అదనపు జడ్జి మురళీమోహన్ అధ్యక్షతన కార్యక్రమం జరుగుతుంది.

బీసీ సంక్షేమానికి 2లక్షల కోట్లు కేటాయించాలి

ఎంబీసీ సంఘాల సమితి కోకన్వీనర్ కొండూరు

హైదరాబాద్, జూలై17 (నమస్తే తెలంగాణ): కేంద్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా బీసీల సంక్షేమం కోసం 2 లక్షల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని తెలంగాణ ఎంబీసీ సంఘాల సమితి రాష్ట్ర కోకన్వీనర్ కొండూరు సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ప్రధాని నరేంద్రమోదీకి ఆయన లేఖ రాశారు. బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని, జనగణనలో కులగణన చేపట్టాలని ఆయన ఆ లేఖలో కొండూరు సత్యనారాయణ కోరారు.

కుట్రదారులకు చెంపపెట్టు

› మొదటిపేజీ తరువాయి...

కేసీఆర్‌పై దుష్ప్రచారాలకు పూనుకున్నదని మండిపడ్డారు. అలాంటి ప్రయత్నాలు ఎక్కువ కాలం నిలబడవని సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పు స్పష్టం చేసిందని తెలిపారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని, లేదంటే ప్రజా క్షేత్రంలో కూడా ఇలాంటి తీర్పు రావటం ఖాయమని హెచ్చరించారు. కాంగ్రెస్ చేసే దుష్ప్రచారాలకు దేవుడు కూడా తగిన బుద్ధి చెప్తాడని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినప్పటికీ చివరికి సత్యమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు.

విజయ డెయిరీ బకాయి 120 కోట్లు

- రైతులకు శాపంగా మారిన సంస్థ నిర్లక్ష్యం
- ఈఎంఐ చెల్లింపులు నిలిపివేత
- పాడి రైతులకు బ్యాంకు నోటీసులు
- తదుపరి పరిణామాలకు మీరే బాధ్యులంటూ హెచ్చరికలు
- పాల బిల్లులు అందక రైతులకు తిప్పలు
- రుణ ఎగవేతదారులుగా బ్యాంకుల ముద్ర



హైదరాబాద్, జూలై 17(నమస్తే తెలంగాణ): విజయ డెయిరీ నిర్లక్ష్యం పాడి రైతులకు శాపంగా మారింది. ప్రభుత్వం, డెయిరీ చేసిన తప్పుల కారణంగా పాడి రైతులకు బ్యాంకులు నోటీసులు జారీ చేస్తున్నాయి. కొన్ని నెలలుగా విజయ డెయిరీ రైతులకు ప్రభుత్వం పాల బిల్లులు చెల్లించడం లేదు. దీంతో ఆయా రైతులు బ్యాంకులకు చెల్లించాల్సిన ఈఎంఐల చెల్లింపులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో రుణాలు చెల్లించాలంటూ బ్యాంకులు రైతులకు నోటీసులు జారీ చేస్తున్నాయి. 'తీసుకున్న రుణాలు చెల్లించండి. లేదంటే తదుపరి పరిణామాలకు మీరే బాధ్యులు' అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. ఈ విధంగా చేయని తప్పులకు రైతులు బలికావాల్సిన పరిస్థితి ఏర్పడింది. జనగామ జిల్లాలో ఇప్పటికే తొమ్మిది మంది రైతులకు ఒక బ్యాంకు నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. ఈ జిల్లాకు చెందిన రాధిక అనే మహిళా రైతుకు గేదెల కొనుగోలు కోసం ఐడీబీఐ బ్యాంకు నుంచి విజయ డెయిరీ రూ.80 వేల రుణం ఇప్పించింది. ఇందులో కొంత చెల్లించగా ఇంకా రూ.46,125 చెల్లించాల్సి ఉన్నది. విజయ డెయిరీ నుంచి కొన్ని రోజులుగా పాల బిల్లులు రాకపోవడంతో ఈఎంఐ చెల్లింపులు నిలిచిపోయాయి. దీంతో బ్యాంకు అధికారులు జూన్ 24న ఆమెకు నోటీసులు జారీ చేశారు. తీసుకున్న రుణం చెల్లించాలని, లేనిపక్షంలో చట్టపరంగా ముందుకెళ్తామని, తదుపరి ఘటనలకు పూర్తి బాధ్యత మీదే అంటూ స్పష్టం చేశాయి. ఈవిధంగా చాలామంది రైతులకు ఆయా బ్యాంకులు నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. తమ తప్పు లేకున్నా తమపై అప్పు ఎగవేతదారులుగా ముద్ర పడుతున్నదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

డెయిరీ నిర్లక్ష్యం... రుణ ఎగవేతదారులుగా రైతులు

ప్రస్తుతం పాడి రైతులకు విజయ డెయిరీ నుంచి రూ.120 కోట్లకుపైగా పాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్టు తెలిసింది. ప్రతి పదిహేను రోజులకోసారి బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ, గత మూడు నెలలుగా బిల్లులు చెల్లించడం లేదు. దీంతో రైతులు ఆర్థిక కష్టాలు చుట్టుముట్టాయి. రుణం చెల్లించకపోవడంతో రైతులను బ్యాంకులు రుణ ఎగవేతదారులుగా ప్రకటిస్తున్నాయి. సకాలంలో ఈఎంఐలు చెల్లించకపోవడంతో రైతుల సిబిల్‌స్కోర్‌పై ప్రభావం పడుతున్నది. ఇది భవిష్యత్తులో రైతులు రుణం తీసుకోవాలంటే ఇబ్బందికరంగా మారే ప్రమాదం ఉన్నది. దీంతో పాటు గతంలో పదిహేను రోజులకోసారి బిల్లులు రావడంతో ఈ డబ్బులతో ఇంటి అవసరాలు తీర్చుకునేవారు. ఇప్పుడు బిల్లులు రాకపోవడంతో ఇంటి అవసరాలకు కూడా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కనీసం గేదెలకు దాణా కూడా పెట్టలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఒక వైపు విజయ డెయిరీ నుంచి బిల్లులు రాకపోవడం, మరోవైపు బ్యాంకులు రుణం చెల్లించాలంటూ ఒత్తిడి చేస్తుండటంపై ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. విజయ డెయిరీ నుంచి తమకే బిల్లులు రావడం లేదని, అలాంటప్పుడు ఈఎంఐలు ఏ విధంగా చెల్లిస్తామంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఈఎంఐలు చెల్లించని విజయ డెయిరీ

పాడి రైతులు గేదెలు కొనుగోలు చేసేందుకు విజయ డెయిరీ గతంలో పలు బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించింది. ప్రతినెలా రైతులకు రావాల్సిన పాల బిల్లుల నుంచి విజయ డెయిరీనే రైతుల తరఫున బ్యాంకులకు ఈఎంఐలు చెల్లిస్తున్నది. నాలుగైదు నెలలుగా రైతులకు పాల బిల్లులు చెల్లించడంలో జాప్యం జరుగుతున్నది. గతంలో మాదిరిగా డెయిరీ రైతుల తరఫున బ్యాంకులకు ఈఎంఐలు చెల్లించలేకపోతున్నది. దీంతో విజయ డెయిరీతో తమకు సంబంధం లేదని, రుణం చెల్లించాలంటూ బ్యాంకులు రైతులపై ఒత్తిడి చేస్తున్నాయి.

రవిప్రకాశ్‌కు యూరో బ్యాంక్ నోటీసులు

100 కోట్ల పరువు నష్టం దావా

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): ఆర్‌టీవీ ఎడిటర్, పబ్లిషర్ రవిప్రకాశ్‌కు లండన్‌కు చెందిన యూరో ఎగ్జిమ్ బ్యాంకు రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని నోటీసులు జారీ చేసింది. పలు నిర్మాణ పనులను టెండర్లలో బాగుగా దక్కించుకున్న మేఘా ఇంజినీరింగ్ సంస్థ తరఫున ప్రభుత్వానికి యూరో ఎగ్జిమ్ బ్యాంకు ఇచ్చిన బ్యాంకు గ్యారెంటీని దొంగ బ్యాంకు గ్యారెంటీలని పేర్కొంటూ ఆర్‌టీవీలో రవిప్రకాశ్ స్వయంగా కథనాలు ప్రసారం చేశారు. ఈ నేపథ్యంలో రవిప్రకాశ్‌కు యూరో ఎగ్జిమ్ బ్యాంకు తరఫున లీగల్ ఏజెన్సీ నోటీసులు జారీ చేసింది. ఈ కథనాల వల్ల కంపెనీకి ఆర్థికంగా నష్టం వాటిల్లిందని, పరువు ప్రతిష్ఠలు భంగపడ్డాయని ఆ నోటీసులో పేర్కొన్నది. తమ బ్యాంకు లండన్ కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నదని, ఇండియాలో పలు ఇన్‌ఫ్రా కంపెనీలకు బ్యాంకు గ్యారెంటీలను చట్టబద్ధంగా ఇస్తున్నదని వివరించింది. యూరో ఎగ్జిమ్ బ్యాంకు వార్షిక వ్యాపారం 8 కోట్లు మాత్రమేనని ఆ కథనంలో పేర్కొనడాన్ని ఏజెన్సీ తప్పుపట్టింది. కనీసం 1,900 కోట్ల టర్నోవర్ కలిగి ఉండగా, తప్పుడు వార్తలు ప్రసారం చేసినందుకు వెంటనే క్షమాపణ చెప్పాలని, ఆ విధంగా తొలగించకపోతే కోర్టులో 100 కోట్లకు పరువు నష్టం దావా వేస్తామని, సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని బ్యాంకు తరఫున చెన్నైకు చెందిన అడ్వకేట్ టీఎస్వీ ప్రకాశ్‌కుమార్ ఆర్‌టీవీ రవిప్రకాశ్‌కు నోటీసులు పంపించారు.

నేతలకు ఐటీ చెల్లింపుపై నోటీసులు

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, క్యాబినెట్ ర్యాంకు కార్యదర్శులు, ఇతరులు పొందే వేతనాలపై ఆదాయపు పన్నును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించే విధానాన్ని రద్దు చేయాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు స్పందించింది. ఆదాయపు పన్నును రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడంపై వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. వేతనాలు, పెన్షన్, అనర్హతపై తొలగింపు చట్టం-1953 చట్టంలోని సెక్షన్ 3(4)ను సవాల్ చేస్తూ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ తరఫున కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి దాఖలుచేసిన పిల్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం ఇటీవల విచారించింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ.. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులతో పాటు క్యాబినెట్ ర్యాంకు ఉన్న సలహాదారులు, ప్రైవేట్ వ్యక్తులు, పార్లమెంట్ కార్యదర్శులు కూడా ఆదాయ పన్ను చెల్లించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వమే పన్ను చెల్లించేలా చట్ట సవరణ తీసుకుంటున్నదని పేర్కొన్నారు. వాదనలు ఆలకించిన ధర్మాసనం, రాష్ట్ర సీఎస్, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. విచారణను వాయిదా వేసింది.

మత సామరస్యం వెల్లివిరియాలి

- ఏకాదశి, మొహర్రం సందర్భంగా కేసీఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో మత సామరస్యం వెల్లివిరియాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కోరారు. దానిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడాలని సూచించారు. బుధవారం ఉపవాస దీక్షలతో, భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి జరుపుకుంటున్న హిందువులు, హిందూ ముస్లింలు ఐక్యంగా జరుపుకుంటున్న మొహర్రం పర్వదినాలను పురస్కరించుకొని ఆయన రాష్ట్ర ప్రజలకు ఒక ప్రకటనలో ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గంగా, జమునా సంస్కృతికి తెలంగాణ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కేసీఆర్ ప్రార్థించారు.

నిరుద్యోగుల పాలిట రేవంత్‌రెడ్డి శాపం

- బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీశ్



హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): సీఎంగా రేవంత్‌రెడ్డి రావడం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీశ్ ధ్వజమెత్తారు. డీఎస్సీ, గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలని అభ్యర్థులు ఎంతగా కోరినా ముఖ్యమంత్రి పెడచెవిన పెట్టారని ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ రెండు పరీక్షల మధ్య తక్కువ సమయం ఉన్నదని వివరించినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఒకమాట అధికారంలోకి వచ్చాక మరో మాటగా వ్యవహరిస్తూ, నిరుద్యోగులపై లాఠీచార్జి చేయిస్తున్న సీఎం నియంతృత్వ పోకడలకు పోతున్నాడని తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో రైతులపై దౌర్జన్యాలు

- మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపణ
- ఆత్మహత్యకు యత్నించిన రైతుకు పరామర్శ

ములుగు, జూలై 17: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో నిరుపేద రైతులపై దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగిపోయాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. కొంత మంది కాంగ్రెస్ నాయకుల అండదండలతో భూకబ్జాదారులు అధికారులను లొంగదీసుకొని ఇష్టారీతిన వ్యవహరిస్తూ రైతులను చిత్రహింసలకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. భూవివాదంలో ఆత్మహత్యకు యత్నించిన సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దమ్మక్కపల్లి గ్రామానికి చెందిన బండి కిష్టమ్మను హరీశ్‌రావు బుధవారం పరామర్శించారు. ములుగు మండలం లక్ష్మక్కపల్లిలోని ఆర్వీఎం దవాఖానలో ఆయన చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. బాధిత రైతుకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. బండి కిష్టమ్మ తన భూమికి హద్దులు చూపించాలని సర్వేయర్‌కు దరఖాస్తు చేసుకోగా, సర్వేకు వచ్చిన టీం మొదట సరిహద్దులు చూపి తరువాత కాంగ్రెస్ నేతల సూచనంతో సరిహద్దులు మార్చి తన పొలానికి దారి లేకుండా ఇబ్బందులకు గురి చేసి రూ. 20 లక్షలు డిమాండ్ చేశారని ఆరోపించారు. తమకు కాంగ్రెస్ నేతల అండదండలు ఉన్నాయని, మమ్మల్ని ఎవరూ ఏమి చేయలేరని, మీరు ఎక్కడికి వెళ్లినా న్యాయం జరగదని బెదిరించి అన్యాయంగా పోలీస్ కేసు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేశారని, బాధితుడి భార్య చెప్పిందని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో అనేక చోట్ల కాంగ్రెస్ నేతల అండదండలతో అనేక దౌర్జన్యాలకు పాల్పడి నిరుపేద రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మనుచౌదరితో ఫోన్‌లో హరీశ్‌రావు మాట్లాడారు. వెంటనే విచారణ జరిపి బాధిత రైతుకు న్యాయం చేయాలని కోరారు.



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో హరీశ్‌రావు సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు



పటాన్‌చెరులో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

ఫిరాయింపు ఎమ్మెల్యేలు మాజీలయ్యేదాకా నిద్రపోము

> మొదటిపేజీ తరువాయి...

రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా ఇదేవిధంగా 12 మంది ఎమ్మెల్యేలను చేర్చుకొని బీఆర్ఎస్‌ను ఇబ్బందిపెట్టే కుట్రలు చేశారని చెప్పారు. ఎమ్మెల్యేలు పోయినంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీ పని అయిపోలేదని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రావడంతోపాటు పదేండ్లు అద్భుతమైన పాలన అందించామని అన్నారు. ఇప్పుడు కూడా ఎవ్వరి కుట్రలు పనిచేయవని, ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని హరీశ్‌రావు తెలిపారు.

మహిపాల్‌రెడ్డికి ఎలా మనసొప్పిందో

తల్లిలా ఆదరించి మూడుసార్లు ఎమ్మెల్యేను చేసిన బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మనసెలా ఒప్పిందో అర్థం కావడం లేదని హరీశ్‌రావు అన్నారు. మహిపాల్‌రెడ్డికి పార్టీ ఏమి తక్కువ చేసిందని ప్రశ్నించారు. పటాన్‌చెరు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడితేనే ఆయన మూడుసార్లు ఎమ్మెల్యే అయ్యారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పాలనలో పటాన్‌చెరు నియోజకవర్గానికి నిధుల వరద పారింది అభివృద్ధి చేశామని అన్నారు. మహిపాల్‌రెడ్డి పార్టీ నుంచి పోయినా బీఆర్ఎస్ క్యాడర్ గుండె ధైర్యాన్ని కోల్పోవద్దని హరీశ్‌రావు కోరారు. పటాన్‌చెరు నాయకులు, కార్యకర్తలకు పార్టీ, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గంపై మళ్లీ గులాబీజెండా ఎగరడం ఖాయమని అన్నారు.

పంట రుణమాఫీ జీవో మార్చాల్సిందే

రేవంత్‌రెడ్డి సర్కార్ పంట రుణమాఫీ జీవోను మార్చాల్సిందేనని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రేషన్‌కార్డు, కుటుంబాల ఆధారంగా పంట రుణమాఫీ చేస్తామని జీవో ఇచ్చి, ఇప్పుడేమో రేషన్‌కార్డు పట్టా పాస్‌బుక్ చాలు అంటున్నారని చెప్పారు. రుణమాఫీకి సీఎం నోటిమాటలు చెల్లవని, కొత్తజీవోలు కావాలని అన్నారు. పీఎం కిసాన్ నిబంధనలు లేకుండానే రుణమాఫీ చేయాలని హరీశ్‌రావు కోరారు.

ఆరునూరైనా మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దే

ఆరునూరైనా భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఏ రాష్ట్రంలోనూ రెండోసారి అధికారంలోకి రాలేదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహానికి గురికాకుండా పార్టీ బలోపేతం కోసం కృషిచేయాలని కోరారు. రాబోయే రోజుల్లో పార్టీ నాయకత్వం, కార్యకర్తల సంక్షేమంపై మరింత దృష్టిపెడతామని తెలిపారు. పార్టీ క్యాడర్‌ను పువ్వుల్లో పెట్టి చూసుకుంటామన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె సత్యనారాయణ, కార్పొరేటర్లు సింధూ ఆదర్శ్‌రెడ్డి, మెట్టుకుమార్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్లు రోజాబాల్‌రెడ్డి, లలితాసోమిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, శ్రీధర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి కేటీఆర్ పరామర్శ

ఎల్బీనగర్, జూలై 17: ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో దవాఖానకు వెళ్లిన కేటీఆర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేటీఆర్‌తో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఖానాపూర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి కమలాసుధీర్‌రెడ్డి ఉన్నారు.

పూరీ జగన్నాథ్‌పై చర్యలు తీసుకోండి

- ఎల్బీనగర్ డీసీపీకి బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 17 (నమస్తే తెలంగాణ): డైరెక్టర్ పూరీ జగన్నాథ్‌పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు రజితారెడ్డి, గుర్రపు సతీశ్ బుధవారం ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కు ఫిర్యాదు చేశారు. పూరీ జగన్నాథ్ తీసిన డబుల్ ఇస్మార్ట్ సినిమాలోని ఓ ఐటమ్ సాంగ్‌లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలను వాడి యావత్ తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా చేశారని పేర్కొన్నారు. పాటలో కేసీఆర్ మాటలను వెంటనే తొలగించాలని లేదంటే పూరీ జగన్నాథ్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. జనం విలువలతో సినిమాలు తీయాలని డైరెక్టర్‌కు సూచించారు. పూరీపై కేసు నమోదు చేయాలని డీసీపీకి విజ్ఞప్తి చేశారు.



ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న రజితారెడ్డి, సతీశ్

చంద్రబాబు రెండు కండ్ల సిద్ధాంతాన్ని నిజం చేసేందుకు రేవంత్ తహతహ

- గురుశిష్యులిద్దరూ తెలంగాణ అస్తిత్వాన్ని కాటగలిపే ప్రయత్నం
- అంతర్గత ఒప్పందంతోనే కాంగ్రెస్, బీజేపీ చెరి సగం సీట్లు
- ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్



హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): చంద్రబాబు రెండు కండ్ల సిద్ధాంతాన్ని నిజం చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి తహతహలాడుతున్నాడని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ అన్నారు. గురుశిష్యులిద్దరూ తెలంగాణ అస్తిత్వాన్ని కాటగలపాలని చూస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కొత్త దనమేమీ లేదన్నారు. బుధవారం ఓ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన సంచలన విషయాలు వెల్లడించారు. కోదండరాంరెడ్డి గారూ అని సంబోధించినప్పుడు మోతీలాల్ గారూ అని, బక్క జడ్సన్‌గారూ అని ఎందుకు అనరని వినోద్‌కుమార్ ప్రశ్నించారు. నిరాహార దీక్ష చేస్తున్నది దళితులు, లంబాడీలు అని మాట్లాడటం ఏమిటి? అని ప్రశ్నించారు. ఆధిపత్యవర్గాల ప్రతినిధిగా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 'నేను పాలకుడిని కాదు సేవకుడిని' అని గొప్పలు చెప్పుకున్న రేవంత్‌రెడ్డి నిలువెల్లా అహంకారాన్ని, ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారని ధ్వజమెత్తారు.

చంద్రబాబు వారసుడే రేవంత్‌రెడ్డి..

చంద్రబాబు, రేవంత్‌రెడ్డి ఇద్దరూ గురుశిష్యులనే విషయం లోకమంతా తెలుసని ప్రొఫెసర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ పదాన్నే నిషేధించి, తెలంగాణ పాటను బెల్టి లతిత్కర రూపంలో ముక్కలు చేసిన చంద్రబాబును తెలంగాణ ఎట్లా నమ్ముతుందని ప్రశ్నించారు. బాబు వారసుడే రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు.

ఒప్పందంతోనే బీజేపీకి 8 ఎంపీ సీట్లు

తెలంగాణ అస్తిత్వాన్ని క్లోజ్ చేయాలని, బీఆర్ఎస్‌ను బొందపెట్టాలని పార్లమెంట్ ఎన్నికల ముందు ఒప్పందం జరిగిందని ప్రొఫెసర్ వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. అందులో భాగంగానే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు చెరో 8 సీట్లను గెలిచాయన్నారు. నిజానికి ఇందులో తన గురువైన చంద్రబాబు కలను నిజం చేయాలనే కుట్ర దాగి ఉన్నదని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి సహకరించినట్టే రేపు చంద్రబాబు కూటమికి సహకరిస్తాడని, అందులో ఎలాంటి అనుమానమూ లేదన్నారు. చంద్రబాబు కూటమిలో భాగమైన జనసేన, బీజేపీ కలిసి తెలంగాణలో తమ పూర్వచరిత్రకు పూర్వవైభవం తీసుకురావాలని చూస్తున్నాయని ఆరోపించారు.

రెడ్డి వర్గం సీఎం కావాలని కోదండరాంరెడ్డి అనుకున్నడు..

తన సామాజిక వర్గానికి చెందిన జైపాల్‌రెడ్డినో, జానారెడ్డినో తెలంగాణకు సీఎం కావాలని నాడు సోనియాగాంధీకి కోదండరాంరెడ్డి చెప్పిండు. అయితే పరిస్థితులు తలకిందులై కేసీఆర్ సీఎం కాగానే కోదండరాంరెడ్డి ఆటలు సాగలేదు. అందుకే పగబట్టినట్టు వ్యవహరించాడని వినోద్‌కుమార్ వెల్లడించారు.

జన్మలో కాంగ్రెస్‌కు ఓటెయ్యం

> మొదటిపేజీ తరువాయి...

ప్రమాణం చేస్తున్నాం' అంటూ పేర్కొంటూ ప్రకటన విడుదల చేశారు. ఐతమిద్ధంగా పేర్కొంటూ లేని ఆ లేఖ పూర్తి సారాంశం ఇలా..

శ్రీయుత గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, ఎమ్మెల్సీలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు నమస్కరించి తెలియజేయునది..

మేము టీఎస్ డీఎస్సీ స్టూడెంట్స్. గత నెల రోజులుగా డీఎస్సీ పోస్ట్‌పోన్ గురించి రోడ్లమీద ధర్నాలు చేయడం జరుగుతున్నది. మీరు ఇంతవరకు స్పందించడం లేదు. పైగా మా వెనుక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని చెప్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు అందరూ కాంగ్రెస్ పార్టీలో చేరినంక ఎవరు మాకు సపోర్ట్‌గా ఉన్నది?. మీరు దాటవేయడానికి చెప్పే ముచ్చటని అర్థమవుతున్నది. పోస్టులు అమ్ముకున్నారు అంటున్నారు. అది ఎంతవరకు నిజమో మీకే తెలియాలి. పరీక్ష పోస్ట్‌పోన్ చేయడం వల్ల మీకు వచ్చే నష్టమేమిటో మాకు అర్థం కావట్లేదు. ఒకటే మాత్రం చెప్తున్నాం. రెండు లక్షల తొంభై వేల మంది డీఎస్సీ రాస్తున్నారు. మీరు 11వేల పోస్టులు వేశారు. రెండు లక్షల తొంభై వేల మందిలో 11వేల మంది మాత్రమే జాబులు కొడతారు. మిగతా నిరుద్యోగులు మీ కాంగ్రెస్ పతనానికి కారకులవుతారు గుర్తుపెట్టుకోండి. రేపు ఎగ్జామ్ మీరు జరపాలని ఫిక్స్ అయ్యారు. పోస్ట్‌పోన్ చేయరని మాకు అర్థమవుతున్నది. నీకు, కాంగ్రెస్‌కు ఓటు వేసినందుకు మా చెప్పుతో మేమే కొట్టుకోవాలి. గుర్తుపెట్టుకోండి కాంగ్రెస్ నాయకులారా.. వచ్చేది ఎలక్షన్లు ఉన్నాయి. ఎంపీటీసీ ఉంది.. జడ్పీటీసీ ఎన్నికలున్నాయి. ఏ కాంగ్రెస్ నాయకుడికీ ఓటు వేయం. జరుగబోయేది మీకు అర్థమవుతుంది. ఒక్కొక్క స్టూడెంట్ తలుచుకుంటే ఏమి జరుగుతుందో కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే అర్థమవుతుంది. నిరుద్యోగులు రోడ్లమీద తిరుగుతుంటే సిగ్గు లేకుండా నవ్వుతూ పోస్ట్ ముచ్చట్లు చెప్తున్నారు. మీలాంటి నాయకులను ఎనుకున్నందుకు మమ్మల్నిమేము కొట్టుకోవాలి. ఇక నుంచి చూడండి. మా ఆత్మసాక్షిగా చెబుతున్నాం. జన్మలో కాంగ్రెస్‌కు ఓటు వేయం. మా తల్లిదండ్రులకు, మా చుట్టాలకు, అన్నదమ్ములకు కలిసి ప్రతి ఒక్కరికీ చెప్తాం. కాంగ్రెస్‌కు ఓటేస్తే జరిగే నష్టాలపై ప్రచారం చేస్తాం. మాదిరి పోటీయుండేసిన దాటిపై. మా అన్నదమ్ములు అక్కాచెల్లెళ్లంతా కలిసి రోడ్లమీద చేసిన ధర్నాలకు, ఆందోళనలకు మీరు స్పందించలేకపోయారు. ఖబడ్దార్ రేవంత్‌రెడ్డీ.. గుర్తుపెట్టుకో..! నీ పతనం మొదలైంది. మేము కాంగ్రెస్ వస్తే బాగుపడ్తం అనుకున్నం. చదువుకునే టైం ఇవ్వలేకుంటే రాయలేము మా పరిస్థితి ఏమిటో అర్థమవుతున్నది.నువ్వు చెప్పులే వెంటతో ఏమున్నా చేసుకో..! ఎలక్షన్ల ఎప్పుడూ నీకు ఓటు వెయ్యం. కాంగ్రెస్‌కు ఓటేయనివ్వం. మేము ఇంతవరకు ఏ పార్టీ స్టేజీల దగ్గరికి పోలేదు. మద్దతు ఇవ్వాలని కూడా అడగలేదు. ఎందుకంటే కాంగ్రెస్ న్యాయం చేస్తదని నమ్మినం. కానీ మీలాంటి మూర్ఖులను ఎన్నుకున్నందుకు మాకు బాగా బుద్ధి చెప్పారు. డీఎస్సీ పోస్ట్‌పోన్ చేస్తేనే లెక్క, లేకపోతే నీ పతనం మొదలైంది చూసుకోండి.

– మీ తెలంగాణ పాలిట నిరుద్యోగులు.. డీఎస్సీ అభ్యర్థులు

ప్రజాభవనా? పార్టీ ఆఫీసా?

- పేరుమార్చి ప్రజలకు దూరం చేసిండ్రు
- సెక్రటేరియట్‌లోకి సీఎం సోదరుడు ఎలా వస్తడు?
- బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి ధ్వజం

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ భవనాలు కూడా పార్టీ ఆఫీసులుగా మారిపోతున్నాయని, ప్రజాభవన్‌లో పార్టీ మీటింగులు నిర్వహించటం దుర్మార్గమని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజాభవన్‌లో పీసీసీ కార్యవర్గ సమావేశం నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నివాసం కోసం నిర్మించిన ప్రగతిభవన్‌ను కాంగ్రెస్ వచ్చాక ప్రజాభవన్‌గా పేరు మార్చిందని, ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగిస్తామని చెప్పి పార్టీ ఆఫీసుగా మార్చేసిందని దుయ్యబట్టారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రగతిభవన్‌ను పార్టీ కార్యక్రమాలకు వినియోగించడం దారుణమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సోదరుడు స్వయంగా సెక్రటేరియట్‌లో కూర్చొని దందాలు చేస్తున్నారని ఆరోపించారు. ఏ పదవీ లేకున్నా ఆయన సెక్రటేరియట్‌లోకి ఎలా వస్తారని ప్రశ్నించారు?. ఏ హోదాలో కంపెనీల ప్రతినిధులతో సమావేశాలు పెడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రభుత్వమా? లేక గూండాగిరా అని నిలదీశారు.

ఇది అధికార దుర్వినియోగమే? : ఏనుగు భరత్‌రెడ్డి

ప్రజాభవన్‌లో పార్టీ సమావేశాలు నిర్వహించటం దారుణమని, ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా మార్చామని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని బీఆర్ఎస్ నేత ఏనుగు భరత్‌రెడ్డి విమర్శించారు. ప్రజాభవన్‌లో కాంగ్రెస్ సమావేశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తేలేదు

- కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తా
- మాజీ మంత్రి ఎర్రబెల్లి వెల్లడి



జనగామ జిల్లా పాలకుర్తిలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, జూలై 17: తాను బీఆర్ఎస్‌ను వీడుతానని వస్తున్న వార్తల్లో నిజం లేదని, కావాలనే కొందరు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పష్టంచేశారు. బుధవారం ఆయన జనగామ జిల్లా పాలకుర్తిలో పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తానని స్పష్టంచేశారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని చెప్పారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడం లేదని విమర్శించారు. వానకాలం పంట పెట్టుబడి సాయం అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రుణ మాఫీపై కాంగ్రెస్ పాలకులు కొర్రీలు పెడుతున్నారని మండిపడ్డారు. అర్హత కలిగిన ప్రతి రైతుకూ రుణమాఫీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజాక్షేత్రంలో ఉండి పోరాడుతామని హెచ్చరించారు. ఇందుకోసం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఎర్రబెల్లి పిలుపునిచ్చారు.

అభ్యర్థుల డిమాండ్లపై తర్జనభర్జన

- గ్రూప్-2, 3 పరీక్షల వాయిదా, అదనపు పోస్టులపై తేల్చని సర్కారు
- నిరుద్యోగులతో కొలిక్కిరాని చర్చలు
- వర్గాలుగా విభజించి వేర్వేరు హామీలు?
- నిరుద్యోగుల్లో భిన్నాభిప్రాయాలు

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం గ్రూప్-2, 3 నోటిఫికేషన్‌లో అదనపు పోస్టులు కలపడమా? ఆగస్టు 7, 8 తేదీల్లో నిర్వహించే గ్రూప్ 2, నవంబర్ 17, 18 తేదీల్లో ఉన్న గ్రూప్-3 పరీక్షలు వాయిదా వేయాలా? అనే అంశాలపై ప్రభుత్వం తర్జనభర్జన పడుతున్నది. ఈ డిమాండ్ల సాధన కోసం నిరుద్యోగులు పోరాడుతుంటే కొందరు తటస్థంగా ఉన్నారు. ఇదే అదనుగా ప్రభుత్వం ఓ వర్గానికి ఒకలా, మరో వర్గానికి మరోలా నచ్చజెబుతూ మభ్యపెడుతున్నట్టు నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం గ్రూప్స్ నోటిఫికేషన్‌లో అదనంగా పోస్టులు కలిపి, సన్నద్ధత కోసం పరీక్షలు వాయిదా వేస్తుందని కొందరు నమ్ముతుండగా.. గురువారం నుంచి మొదలయ్యే డీఎస్సీ పరీక్షలనే వాయిదా వేయని సర్కారు గ్రూప్స్‌ను ఎలా వేస్తుందని మరికొందరు వాదిస్తున్నారు. ఇటు వాయిదా, అటు పోస్టుల పెంపుపై ప్రభుత్వం నుంచి స్పష్టత రాక నిరుద్యోగులు సతమతమవుతున్నారు.

చర్చలు జరిపినా ఫలితం శూన్యం

దాదాపు పది డిమాండ్లపై నిరుద్యోగులతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున కొందరు ప్రతినిధులు చర్చలు జరిపినా కొలిక్కి రాలేదని తెలిసింది. కొందరు నిరుద్యోగులతో మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చలు జరిపి, డీఎస్సీ వాయిదా ప్రసక్తే లేదని చెప్పినట్టు సమాచారం. గ్రూప్స్ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్టు చెబుతున్నా.. స్పష్టత ఇవ్వలేదని నిరుద్యోగులు వాపోతున్నారు.

కొనసాగుతున్న ఉద్యమాలు..

చర్చల పేరిట ప్రభుత్వం కాలయాపన చేస్తూ ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నదని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. డీఎస్సీ పరీక్షలు వాయిదా వేసే అవకాశం ఉన్నా నేటి నుంచి యథావిధిగా పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం ముందుకు పోతున్నదని, ప్రభుత్వ వైఖరి చూస్తుంటే గ్రూప్-2 పరీక్షలు కూడా వాయిదా వేసే అవకాశం లేదని భావిస్తున్నారు. మరోవైపు తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యమాలను కొనసాగిస్తున్నారు.

ఆ ఇంజినీరింగ్ సీట్లు ఉన్నట్టా? లేనట్టా?

- జీటెక్‌లో 11 వేల సీట్లపై సందిగ్ధత
- నిరుటితో పోల్చితే తగ్గిన సీట్లు

కన్వీనర్ కోటా సీట్ల వివరాలు

కోర్సు	2023	2024
సీఎస్ఈ, ఐటీ	56,811	49,786
ఈసీఈ,ఈఈఈ	17,567	15,104
సివిల్, మెకానికల్	8,187	6,805
ఇతర బ్రాంచీలో	1,209	1,046
మొత్తం సీట్లు	83,766	72,741

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇంజినీరింగ్ సీట్లు భారీగా తగ్గాయి. కన్వీనర్ కోటాలో 11 వేలకుపైగా సీట్లకు కోతపడింది. ఈ సీట్లు ఏమయ్యాయి? ఉన్నట్టా? లేనట్టా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సందిగ్ధత కొనసాగుతుండగానే, ఆయా సీట్లను మినహాయించి శుక్రవారం ఎప్‌సెట్ మొదటి విడత కౌన్సెలింగ్ సీట్లను కేటాయించనున్నారు. నిరుడు ఎప్‌సెట్‌లో కన్వీనర్ కోటాలో 83,766 సీట్లు భర్తీచేశారు. ఈ ఏడాది వీటి సంఖ్య 72,741కి పడిపోయింది. కన్వీనర్, మేనేజ్‌మెంట్ నిరుడు 1.10 లక్షల సీట్లు ఉంటే, ఈ ఏడాది 1.01 లక్షల సీట్లకే పరిమితమయ్యాయి. ఇవి ఇప్పట్లో అందుబాటులోకి వస్తాయా? లేదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 11 వేల సీట్ల విషయం పెండింగ్‌లో ఉండగానే తాజాగా సర్కారు కొత్తగా పలు కాలేజీల్లోని కొత్త కోర్సుల్లో 3,365 సీట్లకు అనుమతినిచ్చింది. సీబీఐటీ కాలేజీలో ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (వీఎల్ఎస్ఐ డిజైన్ అండ్ టెక్నాలజీ), ఐటీ కోర్సులు, సూర్తి ఇంజినీరింగ్ కాలేజీలో సివిల్ ఇంజినీరింగ్, తీగల కృష్ణారెడ్డి కాలేజీలో సీఎస్ఈ(ఏఐఎంఎల్), సీఎస్ఈ డాటా సైన్స్ కోర్సులకు అనుమతినిచ్చింది. వీటితో సీట్ల సంఖ్య 1,01,661కి చేరగా, ఇందులో కన్వీనర్ కోటా 72,741 ఉన్నాయి. సీట్ల తగ్గింపు విషయమై అధికారులను అడగా త్వరగా సీట్ల కన్వర్షన్ కోసం సర్కారు అనుమతి కోరినట్టు తెలిపారు.

- నిరుడు కంప్యూటర్ సైన్స్ (సీఎస్) ప్రోగ్రామ్‌లో 180 సీట్లు ఉండగా, ఈ విద్యా సంవత్సరంలో ఈ సీట్లు మొత్తం మాయమయ్యాయి.
- ఐటీలో నిరుడు 5,324 సీట్లుంటే, ఈసారి 1,577 సీట్లకు పరిమితమైంది.
- ఈఈఈలో 2,466 సీట్లు తగ్గాయి. నిరుడు ఈ సీట్లు 17,567 ఉంటే, ఇప్పుడు 15,104కు చేరాయి.
- సివిల్, మెకానికల్‌లో 1,400 సీట్లు తగ్గాయి. నిరుడు 8,187 సీట్లుంటే ఇప్పుడు 6,805కు తగ్గాయి.



టీ హబ్‌తో ఒప్పందం చేసుకున్న నెక్ట్స్ భారత్ వెంచర్స్ ప్రతినిధులు

గ్రామీణ ఆవిష్కరణలకు 'నెక్ట్స్ భారత్ వెంచర్స్' ప్రోత్సాహం

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 17 (నమస్తే తెలంగాణ): గ్రామీణ ప్రాంతాల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు టీ హబ్, సుజూకి ఇనిషియేటివ్ నెక్ట్స్ సంస్థలు భారత్ వెంచర్‌తో భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. బుధవారం టీహబ్‌లో జరిగిన కార్యక్రమంలో సీఈవో ఎంఎస్‌రావుతోపాటు నెక్ట్స్ భారత్ వెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో విష్ణులేనాథ్, సుజుకి మోటర్ కార్పొరేషన్ రోరి శివకుమార్ ఒప్పందంపై సంతకాలు చేసుకున్నారు. టీ హబ్ సీఈవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి నెక్ట్స్ భారత్ వెంచర్ ముందుకు వచ్చిందని చెప్పారు. ఎంపిక చేసిన ఆవిష్కరణలకు రూ.కోటి నుంచి రూ.5 కోట్ల వరకు పెట్టుబడులు సమకూరుస్తామని తెలిపారు.

మేం డీఎస్సీ పరీక్షలు రాయం!

అభ్యర్థుల్లో చల్లారని ఆగ్రహజ్వాల

- హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోని 31 వేల మంది
- సర్కారు వైఖరిని నిరసిస్తూ హాల్‌టికెట్ల కాల్చివేత
- 160 ప్రశ్నలు, 80 మార్కులు.. నేటి నుంచి పరీక్షలు

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): డీఎస్సీ అభ్యర్థుల ఆగ్రహ జ్వాల ఇంకా చల్లారలేదు. వెల్లువలా రగులుతూనే ఉన్నది. గురువారం నుంచి పరీక్షలు ప్రారంభంకానున్న నేపథ్యంలో వేలాది మంది తమ జీవితాలను పణంగా పెట్టేందుకూ వెనుకాడలేదు. గొంతెత్తి మొత్తుకున్నా, ఆందోళనలు నిర్వహించినా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా పరీక్షల నిర్వహణకే మొగ్గుచూపడంతో గుండెలు మండిన ఆ అభ్యర్థులు పరీక్షకు రాయబోమంటూ ప్రభుత్వంపై నిరసన బాణం వదిలారు. ఏకంగా 31,105 మంది బుధవారం నాటికి తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోలేదు. వీరంతా పరీక్షలు రాయకుండా తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. ఈసారి డీఎస్సీకి మొత్తంగా 2,79,956 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 11న అధికారులు హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. బుధవారం నాటికి 2,48,851 మంది మాత్రమే హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు, దమనకాండకు నిరసనగా వీరంతా పరీక్షలు రాయకుండా తమ నిరసనను వ్యక్తంచేస్తున్నారు. వందలాది మంది డౌన్‌లోడ్ చేసుకున్న తమ హాల్‌టికెట్లను కాల్చివేసి నిరసన తెలిపారు. తమకు ప్రిపేరేషన్‌కు తగిన సమయం ఇవ్వలేదని, తాము పరీక్ష రాయబోమంటూ.. సర్కారుపై మండిపడుతున్నారు.

ఒక్కో ప్రశ్నకు అర మార్కు

డీఎస్సీ పరీక్షలో 160 ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు అర మార్కు చొప్పున 80 మార్కులకు పరీక్ష జరుగుతుంది. జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్ నుంచి 20 మార్కులు, విద్యా దృక్పథాల నుంచి 20, కంటెంట్ (నాన్ లాంగ్వేజెస్ అండ్ లాంగ్వేజెస్) నుంచి 88, బోధనా పద్ధతుల నుంచి 32 కలిపి మొత్తం 160 ప్రశ్నలకు డీఎస్సీ పరీక్షలను నిర్వహించనున్నారు. టెట్ పరీక్షకు 20 మార్కుల వెయిటేజీ ఉండగా, అభ్యర్థులు సాధించిన మార్కుల ప్రకారం వెయిటేజీని అమలుచేసి మొత్తం 100 మార్కులుగా లెక్కలోకి తీసుకుంటారు. స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్), పీఈటీ పోస్టులకు టెట్ లేకపోవడంతో వీరికి మాత్రం 200 ప్రశ్నలతో 100 మార్కులకు పరీక్షను నిర్వహిస్తారు.

వేదిక

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

నమస్తే తెలంగాణ

మళ్లీ ఉగ్రవాద బెడద

రెండు దశాబ్దాలుగా తగ్గుముఖం పట్టిన పాక్ ప్రేరేపిత కశ్మీర్ ఉగ్రవాదం మళ్లీ జడలు విప్పుతున్నది. రోజు విడిచి రోజు అన్నట్టుగా ఉగ్ర దాడులు జరుగుతున్నాయి. భద్రతాదళ జవాన్లు తరచుగా ఈ దాడుల్లో అమరులవుతున్నట్టు వార్తలు వెలువడుతున్నాయి. సాయుధ బలగాలే కాకుండా సామాన్య పౌరులనూ ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకుంటున్నారు. ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన రోజే కశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో ఉగ్రవాదుల దాడిలో 9 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. టెర్రరిస్టుల్లో అమానుషత్వం లోలోతుల్లోకి పడిపోతున్నట్టు ఇది సూచిస్తున్నది. ఎడతెరిపి లేకుండా దాడులతో తెగబడుతూ భద్రతా దళాలకు ఉగ్రవాదులు సవాల్ విసురుతుండటం ఆందోళన కలిగిస్తున్నది.

1990-2000 సంవత్సరాలంలో కశ్మీర్‌లో టెర్రరిజం పెచ్చరిల్లిపోయిన సంగతి తెలిసిందే. 2003లో ఆపరేషన్ సర్ప వినాశ్‌తో దాన్ని అణచివేశారు. దాదాపుగా అణగిపోయిందనుకున్న ఉగ్రవాదం మళ్లీ ఇటీవలి కాలంలో ఎలా, ఎందుకు విజృంభిస్తున్నదనే ప్రశ్న దేశ ప్రజలను వేధిస్తున్నది. భద్రతా నిపుణులు ప్రధానంగా ఇందుకు రెండు కారణాలు ఎత్తి చూపుతున్నారు. మొదటిది, చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరగడంతో సైనిక దళాల మోహరింపు ఆ వైపు అధికమై కశ్మీర్‌లో తగ్గిపోవడం. ఇది నిఘా, గూఢచార వ్యవస్థపైనా ప్రభావం చూపిందని అంటున్నారు. రెండవది, అంతర్గత సమస్యల వల్ల పాకిస్థాన్‌లో నిస్పృహ పెరిగిపోతూ ఉండటంతో కొత్త కొత్త ఉగ్రవాద సంస్థలు పుట్టుకురావడం. సరిహద్దులకు ఆవల నుంచి వచ్చేవారే కాకుండా స్థానిక యువతను కూడా ఉగ్రవాదులుగా మారుస్తున్నట్టు వినవస్తున్నది. సైనిక వాహనాలపై పొంచి ఉండి దాడులు చేస్తుండటంతో జవాన్లు అధిక సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. కట్టుదిట్టమైన నిఘా మధ్య తిరిగే ఈ వాహనాలపై గురితప్పకుండా దాడి చేయడం అంత చిన్న విషయమేమీ కాదు. ఏదేమైనప్పటికీ ఉగ్రదాడుల్లో నిత్యం సుశిక్షితులైన సైనికులు, అమాయక పౌరులు మరణిస్తుండటం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు.

కశ్మీర్ ఉగ్రవాదాన్ని అణిచేసేందుకు బలగాలను పెంచడంతో పాటుగా బహుముఖ వ్యూహాన్ని అమలు చేయాల్సి ఉంటుందని చెప్పక తప్పదు. ఇందుకు అన్నిస్థాయుల్లో సత్వర, నిర్మాణాత్మక కార్యాచరణ రూపొందించుకోవడం తక్షణావసరం. ప్రామాణికమైన ఆచరణ నియమావళిని కఠినంగా పాటించాల్సి ఉన్నది. అదేవిధంగా పాక్ సరిహద్దుల్లో ఎక్కడైనా చిన్నాచితకా నిఘా లోపాలుంటే వాటిని సరిదిద్దేందుకు తక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది. 370 అధికరణం రద్దుతో కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని కోల్పోయింది. అంతేకాకుండా రాష్ట్ర హోదా కూడా రద్దయిపోయి, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడిపోయింది. లడఖ్ పోను మిగిలిన జమ్మూకశ్మీర్ ప్రాంతానికి తిరిగి రాష్ట్ర హోదా కల్పిస్తామన్న హామీ ఇప్పటికీ నెరవేరలేదు. అసెంబ్లీని ఏర్పాటు చేసి, ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో తెలియదు. ఇది స్థానిక ప్రజల్లో కొంత అసంతృప్తికి దారితీసే అంశమే. భద్రతా యంత్రాంగాన్ని బలోపేతం చేయడంతో పాటుగా భాగస్వాములందరినీ కలుపుకొని పోతే గానీ ఉగ్రవాద సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదు.

రైతన్నకు కాంగ్రెస్ కుచ్చుటోపీ!



తెలంగాణ విజయ్
94919 98702

'ఆనాటి రోజులు తెస్తాడూ మన రేవంతన్న' అంటూ ఎన్నికలప్పుడు పాటలు పాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చింది. ఆ పాటకు తగ్గట్టుగానే ఆనాటి చీకటి రోజులను తీసుకువచ్చారు ముఖ్యమంత్రి రేవంత్. ఎన్నికల్లో ఊదరగొట్టిన ఉపన్యాసాలు, అలవిగాని హామీలతో మభ్యపెట్టిన రేవంత్.. నమ్మి ఓట్లేసిన జనాల నోట్లో మట్టికొట్టారు. గత సర్కార్ అమలుచేసిన సంక్షేమ పథకాలన్నింటిని పక్కనపెట్టేశారు. ఒకటి, అరా పథకాలు అమలు చేస్తున్నా.. నిబంధనలు, మార్గదర్శకాల పేరుతో కొర్రీలు పెడుతూ నిజంగానే మళ్లీ తెలంగాణలో చీకటి రోజులు తీసుకొస్తున్నారు. 'వెంటనే రుణాలు తీస్కోండి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తా'నని దండోరాలు పలికిన రేవంత్.. నేడు రైతులకు కుచ్చుటోపీ పెడుతున్నారు.

రుణమాఫీ చేస్తానంటూ దేవుళ్ల మీద ఒట్లేసిన ముఖ్యమంత్రి రేవంత్.. ఆ ఒట్లను గట్టెక్కించేందుకు నానా తంటాలు పడుతున్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు నిబంధనల పేరిట కొర్రీలు విధిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారు. ఇవి పూర్తిగా రుణమాఫీ ఎగ్గొట్టేందుకు విడుదల చేసిన మార్గదర్శకాలే. రేషన్‌కార్డుతో ముడిపెట్టడమంటే కుటుంబంలో ఒకరికి మాత్రమే రుణమాఫీ చేస్తామన్నట్టే. ఇది అసంబద్ధమైన నిబంధన. ప్రజాపాలన పేరిట దరఖాస్తులు స్వీకరించిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పటివరకు ఏ ఒక్కరికీ రేషన్‌కార్డు మంజూరు చేయలేదు. వాస్తవానికి తెలంగాణలో కొన్నేండ్లుగా రేషన్‌కార్డులు జారీ కాలేదు. చాలా కుటుంబాల్లో అన్నదమ్ములకు వివాహాలు జరిగి, భూ పంపకాలు కూడా జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో భూమి ఉండి, రేషన్‌కార్డు విడిగా లేనివారు నష్టపోయే ప్రమాదం ఉంది. అంతేకాదు, ఇంట్లో పరిస్థితి బాగోలేక, లేదా కుమార్తెల వివాహం కోసమో కొందరు రైతన్నలు భూములు అమ్ముకున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనల కారణంగా అలాంటి రైతులు గతంలో తీసుకున్న రుణాలు మాఫీకి నోచుకోవు. దీంతో సదరు రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నది.



'నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైనట్టు' అన్నట్టుగా రూ.2 లక్షలకు పైగా అప్పులున్న రైతులు అదనంగా ఉన్న రుణాన్ని ముందుగా చెల్లించాలని షరతు పెట్టారు. అలా చేస్తేనే రుణమాఫీ చేస్తామనడం విడ్డూరం. అసలు రుణం చెల్లించలేకనే రైతన్న ఇబ్బంది పడుతుంటే ముందు చెల్లిస్తేనే రుణమాఫీ చేస్తామనడం రైతును మళ్లీ అప్పుల ఊబిలో నెట్టడమే ప్రయత్నమే. పీఎం కిసాన్ నిబంధనలను పరిగణనలోకి తీసుకుంటామనడం సబబు కాదు. ఈ నిబంధన వల్ల సుమారు 38 లక్షల మంది రైతులు రుణమాఫీకి దూరమవుతారు. రాష్ట్రంలో 68 లక్షల మందికి పైగా రైతుబంధు అందుకుంటున్నారు. ప్రభుత్వం వద్ద సదరు రైతుల డేటా ఉంది. ఆ డేటాను కాదని, పీఎం కిసాన్‌ను పరిగణనలోకి తీసుకోవడం దేనికి సంకేతం? ఇది రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నంలో భాగం కాదా? అనేది రేవంత్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

మార్గదర్శకాల్లో రైతులను ఇబ్బంది కొట్టించే మరో నిబంధన 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు అంటే సుమారు ఈ ఐదేండ్లలో తీసుకున్న రుణాలకే రుణమాఫీ వర్తిస్తుందనడం. 2018 డిసెంబర్‌కు ముందు రుణం తీసుకున్న రైతులు రైతులు కారా? ఆ రైతులు కాంగ్రెస్‌కు ఓట్లు వేయలేదా? లేదా ఆ రైతులు తెలంగాణ బిడ్డలు కాదా? వాళ్లకు అప్పులు కావా? ఎన్నికల మ్యానిఫెస్టోలో కలుపు తేదీని కాంగ్రెస్ పార్టీ పొందుపరచలేదు. అంతేకాదు, అసలు, వడ్డీ కలిపి రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. కానీ, నేడు అందుకు విరుద్ధంగా కొర్రీలు పెడుతున్నది. ఇది రైతులను మోసం చేయడమే.

రీ షెడ్యూల్ చేసిన రుణాలను మాఫీ చేయబోమని చెప్పడం అవివేకమే. ముఖ్యమంత్రికి రైతన్నలపట్ల ఏ మాత్రం ప్రేమ లేదని దీన్నిబట్టి అర్థమవుతున్నది. ఎందుకంటే, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతిన్నప్పుడు, కరువు కాటకాలు వచ్చినప్పుడు బ్యాంకులే రుణాలను రీషెడ్యూల్ చేస్తాయి. అంతే కాదు, మళ్లీ అన్నదాతలకు రుణం ఇస్తాయి. అది రైతు హక్కు. ఇది ఆర్‌బీఐ నిబంధన కూడా. రుణాన్ని రీషెడ్యూల్ చేశారంటేనే సదరు రైతు కష్టాల్లో ఉన్నట్టు. అలాంటి రైతన్నను ఆదుకోవాల్సింది పోయి, వారికి రుణమాఫీ చేయబోమని చెప్పడం బాధ్యతారాహిత్యమే.

సీఎం రేవంత్ 'ఒడ్డెక్కేదాకా ఓడ మల్లన్న' అన్నట్టు తాను ఒడ్డెక్కినాక రైతుల నడ్డివిరిచే ప్రయత్నం చేస్తున్నారు. గత బీఆర్‌ఎస్ సర్కార్ మొదటి పర్యాయం 35.31 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.16,144 కోట్ల రుణాలను మాఫీ చేసింది. రెండో పర్యాయం 22.98 లక్షల మంది అన్నదాతలకు చెందిన రూ.13 వేల కోట్ల రుణాలను మాఫీ చేసింది. మొత్తంగా రూ.29,144 కోట్ల రుణాలను మాఫీ చేసింది. కానీ, నేటి రేవంత్ ప్రభుత్వం రుణమాఫీని ఎగ్గొట్టి రైతులకు టోపీ పెట్టేవిధంగా వ్యవహరిస్తున్నది.

రేవంత్ ప్రభుత్వం కొలువుదీరాక యాసంగిలో పంటలకు సాగునీరు లేక, కరెంట్ సరిగా రాక పంటలు ఎండి రైతన్నలు నష్టాల పాలయ్యారు. ఈ వానాకాలంలోనూ సరైన వర్షాలు లేక పంట సాగు చేసే పరిస్థితి లేదు. ఈ క్రమంలో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు తీవ్ర కష్టాల్లో ఎదుర్కొంటున్న రైతాంగానికి ఈ మార్గదర్శకాలు మరిన్ని కష్టాలను తెచ్చిపెడుతున్నాయి.

ఈ నేపథ్యంలో పరిపాలన గాలికొదిలేసి రాజకీయ వలసలే పరమావధిగా భావిస్తూ రేవంత్ ఫూలకో ఎమ్మెల్యేను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు. సంక్షేమ పథకాలను అటకెక్కించి, ఆరు గ్యారంటీలను మరిచిపోయిన ఆయనపై ప్రజలు తిరగబడతారనే ఉద్దేశంతోనే అక్కరకు రాని మార్గదర్శకాలను విడుదల చేసి చేతులు దులుపుకొంటున్నారు. ఈ మార్గదర్శకాలన్నీ అమలైతే సుమారు 60 శాతం మంది రైతులు రుణమాఫీకి దూరమవుతారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన తీరును మార్చుకోవాలి. అర్థం పర్థం లేని మార్గదర్శకాలను రద్దు చేసి అందరి రుణాలను మాఫీ చేయాలి. లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు.

సవరణ

2024, జూలై 16 మంగళవారం నాటి సంపాదకీయం పేజీలో 'జీవాత్మలు-ప్రేతాత్మలు' అనే వ్యాసం అచ్చయింది. ఈ వ్యాసకర్త రిటైర్డ్ సివిల్ సర్జన్ డాక్టర్ చెన్నమనేని హన్మంతరావు కాగా, ఆయనకు బదులుగా అర్థశాస్త్ర చెన్నమనేని హన్మంతరావు ఫొటో అచ్చయింది. పాఠకులు గమనించగలరు. పొరపాటుకు చింతిస్తున్నాం.

- ఎడిటర్

మహామహులు ఒక్క మాట అన్నారంటే ఆ మాటలో ఒక్కొక్క అక్షరానికి ఒక లక్ష వరహాల విలువ ఉంటుంది. 'అక్షర లక్షలు' అంటారే, అలాగ! ఈ మధ్య చంద్రబాబు గారు అటువంటి మాటలు చాలా అంటున్నారు. అంటే ఇది వరకు కూడా అన్నారనుకోండి. 2004లో అధికారం కోల్పోయినా 2014 దాకా అటువంటి మాటలన్నీ వారు తమ ముఖ్యమంత్రిత్వం కింద జరిగిన గొప్ప గొప్ప పనుల గురించి ఉండేవి.

కుబుసాలు విడుస్తున్నారు!



కనకదుర్గ దంటు
89772 43484

2014లో చంద్రబాబు ఏపీకి ముఖ్యమంత్రి అయ్యాక, కొన్నాళ్లు దూరదృష్టి దాగ దూర పరిపాలన చేశారు. హైదరాబాద్‌లో ఎక్కువ కాలం ఉంటూ లక్షల్లో ఆంధ్రప్రదేశ్‌లో అద్దె ఇళ్లల్లో ఉండి డబ్బులు ఖర్చు పెట్టినా, పదేండ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నా, ఆకస్మాత్తుగా అమరావతికి మారిపోయారు. కారణం చెప్తే తెలంగాణ ముఖ్యమంత్రి గారికి కోపం వస్తుందని చెప్పటం లేదు. క్షమించండి! అమరావతికి మకాం మార్చాక ఇక అమరావతి రాజధానిగా ఎలా వెలిగిపోతుందో, పోలవరం వారం వారం ఎంత అభివృద్ధి చెందేస్తోందో చెప్పటం తోటే ముఖ్యమంత్రి గారి కాలమ్మంతా అయిపోయింది. డైరెక్టర్ రాజమౌళి కూడా రాజధాని రూపకల్పనలో తోడ్పడినా, చివరికి చంద్రబాబు గారు పీఠం దిగేసరికి ఆ రాజధాని అవతార్ సినిమాలాగా ఊహల్లోనే ఉండిపోయింది. ఇంద్రుడి నగరం నుంచి కిందికి దిగలేదు! ఇప్పుడు బాబు మళ్లీ ఓడయ్యాయి. మరి ప్రయాణం ఎలా ఉండబోతోంది. మొన్న శ్రీ నారా వారు అన్న మాట విన్నాక 'ఆహా' అనిపించింది. ఏమన్నారు?

'ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి చేసి, తెలంగాణ రాష్ర్టానికి వచ్చి, ఈ రాష్ర్టానికి పూర్వవైభవం తెస్తాను', అని చంద్రబాబు అన్నారు. అది వినగానే 1995 నుంచి 2014 దాకా మన తెలంగాణ ఎలా ఉండేదో ఠక్కున గుర్తుకువచ్చింది. పూర్వ వైభవం అంటే బ్యాంక్‌బండ్ మీద ఉన్న 33 విగ్రహాల్లో, 30 ఆంధ్రా వాళ్లవి, 3 తెలంగాణ వాళ్లవి. కావాలా అలాంటి వైభవం? నిజానికి చంద్రబాబు గారు మొదటి టర్మ్‌లో ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి కాదు. 1994 డిసెంబర్‌లో రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో నందమూరి తారకరామారావు గారు పార్టీని గెలిపించి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. అయితే పాపం వారికి ఏ కాలం ఉందో కానీ, ముఖ్యమొదటి సారి 1983లో ఎన్నికై ముఖ్యమంత్రి అయిన రామారావు గారికి వారి సూపరకులు నాదెండ్ల భాస్కర్‌రావే వెన్నుపోటు పొడిచి పదవీచ్యుతుడిని చేశారు. అయితే హీరో కదా మళ్లీ శత్రువులని జయించి సీఎం అయ్యారు ఆయన. అయితే 1994లో రెండవసారి వెన్నుపోటు మాత్రం కాస్త బలంగా దిగి, పీఠం దిగిపోవలసి వచ్చింది. అదుగురు కొడుకులున్నా, అల్లుడిదే పైచేయి అయి, నారా వారికి కాలం కలిసివచ్చి, ఎవరి తిరుగుండానే ముఖ్యమంత్రి మారారు. ఇక 1995-1999 దాకా, తర్వాత టీడీపీ సహాయంతో మళ్లీ 1999-2004 దాకా అప్రతిహతంగా ఉమ్మడి ఏపీకి సీఎంగా వెలిగారు బాబు. మొదట్లో కొన్ని నెలలు ఇబ్బంది పడ్డా, జనవరి 1996లో ఎన్టీఆర్ మరణం తర్వాత దండి లేకుండాపోయింది చంద్రబాబుకు. దిక్కులేకుండా పోయింది తెలంగాణకి! మళ్లీ ఆ నారా యుగం ఎలా ఉండిందో చూద్దాం.

మొట్టమొదటగా ఆంధ్రుల పాలనకు అడుగుపెట్టిన నీళ్ల నిరాధారంగా పారిపోయి తెలంగాణను ఎడారి చేశాయి. ఊళ్లల్లో పనులు లేక తెలంగాణ పల్లెల నుంచి రైతుల్లో చాలా భాగం హైదరాబాద్‌కు వచ్చి కూలీలుగా, పరిశ్రమల్లో వర్కర్స్‌గా రైతురాజులు చేరడమైపోయారు. ఇక స్కూళ్లల్లో పంతుళ్లను నియమించడపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో చాలాభాగం మూతపడ్డాయి. పైగా విద్యారంగంలో నిధులు 80 శాతం ఆంధ్ర జిల్లాలకు, 20 శాతం తెలంగాణకు వస్తే మరి పంతుళ్లెక్కడ నుంచి వస్తారు? పంతుళ్లు లేని పిల్లలు మూగేసి, సరైన సంఖ్య లేదని స్కూళ్లు మూతపడి, ఆ పిల్లలు కూడా తల్లిదండ్రులతో హైదరాబాద్‌లో చిన్న కూలీలై పోయారు.

ఇక కొద్దిగా ఉద్యోగస్తులు, పైసలున్నవాళ్లే పిల్లలను చదివించడానికి ఆంధ్ర విద్యాసంస్థలు చంద్రబాబు గారి ప్రోత్సాహంలో హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడి, ఇబ్బడిముబ్బడిగా తమ సంస్థలను పెంచేశారు. దూరదృష్టి ఉన్న రామారావు గారే ఇంజినీరింగ్, మెడిసిన్, అగ్రికల్చర్ వగైరా కోర్సులకు ఎంసెట్ పరీక్షను కలిపి గుంటూరు, తెనాలి, విజయవాడ నుంచి వారి కోచింగ్ మాస్టర్లను హైదరాబాద్ రప్పించారు. ఇక బాబు హయాంలో వారి సంస్థలు, సంపదలు బ్రహ్మాండంగా పెరిగాయి. మా స్కూళ్లు రోజుల్లో మొద్దు పిల్లలు ట్యూషన్లకు వెళ్లేవాళ్లు. మాకు జన పదముండా మొదలు కస్తూరిని పరిగెత్తేవాళ్లు. కానీ, ఆంధ్రా సంస్కృతి ఇక్కడ నిండాక ట్యూషను వెళ్లనివాళ్లు అంటరాని వాళ్లయ్యారు. 10, 12 గంటలు తమ దగ్గరే విద్యార్థులను పెట్టుకొని, వారికి సామాజిక జీవితం, లోకజ్ఞానం లేకుండా చేసేవాళ్లు విద్యావేత్తలయ్యారు. ఇంగ్లీషులో 95 శాతం మార్కులు, ఇంగ్లీషు ముక్క మాట్లాడలం రాదు! అదీ ఆంధ్ర విద్య అంటే! నిజాం కాలంలో ఉర్దూ మీడియం వారికి కూడా ఇంగ్లీషు వచ్చిగానే నేర్పేవారు. ఆ కాలంలో ఇక్కడ చదివినవాళ్ల దగ్గరికి ఇతర దేశాల వాళ్లు వైద్యానికి వచ్చేవాళ్లు.

ఇక తెలంగాణ యువతకు ఉద్యోగాలు లేక, వేరే దారి లేక అల్లాడారు బాబు కాలంలో. ఉల్లాకు 300 మంది యువకులకు తక్కువ కాకుండా నక్సలైట్ల పేరుతో ఎన్‌కౌంటర్లకు బలయ్యారు. రైతులు, ఇక్కడి యువతకు పనిపాటలు లేక. అయితే, బాబు గారి కాలంలో మేమేం జరిగిందా అంటే జరిగింది. కానీ ఎవరికి అవ్వని లెక్కలు తీస్తే తెలుస్తుంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉమ్మడి రాష్ట్రమైనప్పుడు ఒప్పు కున్న శాతం ఉద్యోగాలు రాలేదు, నదీజలాలు దక్కలేదు. నిజాం వదిలిన 3 లక్షల ఎకరాలు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్నవాటిల్లో సగం పైగా ఆక్రమణలోకి వెళ్లిపోయాయి. ఇంత జరిగినా తెలంగాణను తమ గుప్పిట్లో పెట్టుకోవాలనుకునే శక్తులు, పదేండ్ల తర్వాత కూడా కుబుసం విడిచి మళ్లీ వచ్చి బుస కొడుతున్నాయి.

తెలంగాణ ప్రజలు మేలుకొని, తమపై కుట్రలు పన్నుతున్న స్థానిక, స్థానికేతర నాయకులను రాజకీయాల్లోంచి వెళ్లగొట్టకపోతే మళ్లీ 60 ఏండ్ల ఉద్యమం చేయాల్సి వస్తుంది. జాగ్రత్త!



ఫిరాయింపులపై దొందూ దొందే!



నాంచారయ్య మెరుగుమాల

తెలంగాణలో పార్టీ ఫిరాయింపులను నేడు పాలకపక్షమైన కాంగ్రెస్ సమర్థించుకుంటున్న తీరు పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. కేంద్రంలో ఎన్డీయే సంకీర్ణ కూటమికి నాయకత్వం వహిస్తున్న మరో జాతీయపక్షం బీజేపీ కూడా ఆయా రాష్ర్టాల రాజకీయ పరిస్థితులు, అక్కడి శాసనసభల్లో తన బలాన్ని బట్టి పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడుతున్నది. ఈ విషయంలో రెండు పార్టీలది అవధులు లేని అవకాశవాదమే.



మహారాష్ట్రలో 2022లో ఫిరాయింపుల ద్వారా శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్ సంకీర్ణ సర్కారును కూల్చివేసిన బీజేపీ.. కాంగ్రెస్‌లో చేరే తెలంగాణ ఎమ్మెల్యేలు తమ పదవికి రాజీనామా చేయాలని ఇప్పుడు సలహాలిస్తున్నది. దేశంలో పార్టీ ఫిరాయింపుల ద్వారా రాజకీయ అస్థిరత సృష్టించి, ప్రయోజనం పొందడంలో రెండు జాతీయ పార్టీలూ దేనికవే సాటి. దేశంలో చట్టసభలకు ఎన్నికైన సభ్యులు పార్టీ ఫిరాయింపులకు పాల్పడేలా చేయడంలో మొదటినుంచీ ఈ జాతీయ పార్టీలది కీలకపాత్ర. దాదాపు 40 ఏండ్ల కిందట 1984, అక్టోబర్ 31న ఇందిరాగాంధీ హత్యకు గురికావడంతో రాజీవ్ గాంధీ ఆకస్మికంగా ప్రధాని అయ్యారు. ఇందిర మరణంతో లేచిన సానుభూతి పవనాలతో లబ్ధి పొందడానికి ఆయన రెండు నెలల్లోనే జరిపించిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ 415 సీట్లను కైవసం చేసుకున్నది. అప్పుడు రాజీవ్ వయసు 40 ఏండ్లే. స్వల్ప రాజకీయాలే అలంబనగా నడిచే కాంగ్రెస్ పార్టీలో ఉన్న తత్వులు మారి సీనియర్లు తన రాజకీయ అనుభవరాహిత్యాన్ని ఎక్కడ ఆసరా చేసుకొని దెబ్బతీస్తారనే భయం రాజీవ్‌ను పట్టుకున్నది. దాని ఫలితమే 8వ లోక్‌సభ ఎన్నికలైన నాలుగు నెలల్లోపే భారత పార్లమెంటు 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ఫిరాయింపు నిరోధక చట్టం ఆమోదించడం, వెంటనే అది అమల్లోకి రావడం జరిగిపోయాయి.

ఫిరాయింపు నిరోధక చట్టంలోని అనేక నిబంధనలు బలహీనంగా ఉండటం, పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని కొన్ని సెక్షన్లు పలచనచేసేలా కనిపించడంతో నాటి ప్రతిపక్షాల్లో అత్యధిక పార్టీలు రాజీవ్ సర్కారు ప్రవేశపెట్టిన బిల్లును వ్యతిరేకించాయి. 1984లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని ఫిరాయింపుల ద్వారా కాంగ్రెస్ కూలదోయడంతో పార్లమెంటులో ప్రధానంగా ప్రతిపక్షాల్లో టీడీపీ ఒక్కటే ఈ విషయంలో రాజీవ్ గాంధీకి మద్దతు పలకడం విశేషం. నాటి సోషలిస్టు నేత మధు లిమయే అన్నట్టు రాజీవ్ తెచ్చిన ఈ చట్టం ఫిరాయింపులను నిరోధించకపోగా ఫిరాయింపుల తీరు 'రిటైల్ నుంచి హోల్‌సేల్'కు మారినట్టయింది. పార్లమెంటులో ఫిరాయింపుల నిరోధక బిల్లును ప్రవేశపెట్టిన నాటి ప్రధాని రాజీవ్ మాటలు కోటలు దాటిపోయాయి. 1985 జనవరి 31న ఈ రాజ్యాంగ సవరణ బిల్లుపై 7 గంటలు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని హోదాలో రాజీవ్ ప్రసంగిస్తూ, 'ఏండ్ల నుంచి ఈ బిల్లు కోసం మనం ఎదురుచూస్తున్నాం. ఈలోగా చాలా నష్టం జరిగిపోయింది. కేవలం కిందటేడైనా ఈ బిల్లు తీసుకొచ్చి చట్టం చేయలేకపోయాం. జరిగిందేదో జరిగింది. మన ప్రజా జీవితాన్ని ప్రక్షాళన చేయడానికి తొలి అడుగు ఈ ఫిరాయింపు నిరోధక బిల్లు' అని వర్ణించారు. వెంటనే రెండు సభలూ ఆమోదించాయి. కానీ, కాంగ్రెస్, బీజేపీ వంటి జాతీయపక్షాల చేతిలో పనిముట్టుగా మారిపోయింది. అంతకు ఏడేండ్ల ముందు ఫిరాయింపులతో గరిష్ఠ ప్రయోజనం పొందిన ఆయన తల్లి ఇందిరమ్మ చివరికి వాటితో విసుగెత్తిపోయి ఫిరాయింపు నిరోధక చట్టం తీసుకురావాలని ఆలోచించారు. ఆమె అనుకున్నదే తడవు అన్నట్టు ఆగమేఘాల మీద ఫిరాయింపులు నివారించే లక్ష్యంతో బిల్లును 1973లో నాటి కేంద్ర న్యాయశాఖ మంత్రి గోఖలే పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అయితే, పాలకపక్షం కాంగ్రెస్ పార్టీలో రాజకీయ సంకల్పం లేకపోవడంతో రెండేండ్లు ఆ బిల్లు చట్టసభల ఆమోదం పొందకుండా మురిగిపోయింది. ఈలోగా 1975, జూన్ 25న దేశంలో ఎమర్జెన్సీ విధించడంతో ఇందిర తూతూ మంత్రంగా చేసిన ప్రయత్నం ఫలించలేదు. 1977-79 మధ్య కేంద్రంలో మొరార్జీ దేశాయి నాయకత్వాన ఏర్పడిన తొలి కాంగ్రెసేతర జనతా సర్కార్ హయాంలో జరిగిన ప్రయత్నం కూడా కార్యరూపం దాల్చలేదు.

కేంద్రంలో, రాష్ర్టాల్లో చట్టసభల సభ్యుల ఫిరాయింపుల వల్ల అత్యధికంగా రాజకీయ ప్రయోజనం పొందిన పార్టీ కాంగ్రెస్. ఈ చట్టం ఉనికి లేని 1967-1983 మధ్యకాలంలో 2,700 మందికి పైగా చట్టసభల సభ్యులు ఫిరాయింపులకు పాల్పడ్డారు. వారిలో 1900 మంది వరకూ కాంగ్రెస్ పార్టీలోకే ఫిరాయించారు. ఇంకా, ఈ కాలంలో పార్టీలు మారిన 15 మంది ముఖ్యమంత్రుల్లో కనీసం 10 మంది కాంగ్రెస్ నాయకులేనని రికార్డులు చెప్తున్నాయి. 1980 జనవరిలో ఇందిరాగాంధీ రెండోసారి ప్రధాని అయ్యాక 1984లో దబ్బు సంచులతో ఫిరాయింపులు ప్రోత్సహించి ఆంధ్రప్రదేశ్, సిక్కింలో ప్రాంతీయపక్షాల సర్కార్లను కూల్చివేయడానికి చేసిన ప్రయత్నాలు చివరికి విఫలం కాగా, జమ్మూకశ్మీర్‌లో ఫారూఖ్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వాన్ని కుట్రలతో కూలదోసి, ఆయన బావ జీఎం షాను ఫిరాయించేలా చేసి గద్దెనెక్కించడంలో సఫలమైంది కాంగ్రెస్. దేశంలో ధనం, పదవులు ఆశచూపి అనేక రాష్ర్టాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలను ఫిరాయింపుల ద్వారా కూలదోసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. 1990ల చివరి నుంచి, 2014 నుంచి కేంద్రంలో అధికారం అనుభవించే స్థితిలో ఉన్న బీజేపీ కూడా ఫిరాయింపుల ద్వారా ప్రతిపక్షాలను ప్రధానంగా పెద్ద ప్రాంతీయపక్షాలను దెబ్బతీయడానికి కాంగ్రెస్ మార్గాన్నే ఎంచుకుందని రెండేండ్ల నాటి మహారాష్ట్ర పరిణామాలు చెప్తున్నాయి. ఏకంగా ముఖ్యమంత్రులనే ఇతర పార్టీల నుంచి దిగుమతి చేసుకునే విషయంలో కాంగ్రెస్, బీజేపీలు పోటీ పడుతున్నాయి. 1953, అక్టోబర్ 1న నాటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటయ్యాక కొత్త రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ లేదు. ఫలితంగా ప్రజా పార్టీ నాయకుడైన టంగుటూరి ప్రకాశంను చేర్చుకొని ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్. అలాగే ఈశాన్య రాష్ట్రమైన అసోంలో బీజేపీకి బలమైన మూలాలు, నాయకుడు లేని కారణంగా కాంగ్రెస్‌లో దాదాపు ఒకటిన్నర దశాబ్దాలు గడిపిన మాజీ మంత్రి హిమంతా బిశ్వశర్మ కాషాయపక్షానికి దిక్కయ్యారు. చివరికి ఆయనే 2021లో బీజేపీ తరఫున ముఖ్యమంత్రి అయ్యారు. 2015లో బీజేపీలో చేరి ఆరేండ్లలో శర్మ సీఎం కావడం పార్టీ ఫిరాయింపులపై కాషాయపక్షం వైఖరికి నిదర్శనం. చట్టసభల సభ్యుల ఫిరాయింపుల నివారణకు 1985 నాటి ఫిరాయింపుల నిరోధక చట్టం, తర్వాత ఏబీ వాజపేయి హయాంలో నాటి ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణలు సరైన ఔషధం కాదని 2022లో మహారాష్ట్రలో శివసేన నేత ఉద్ధవ్ ఠాక్రే నాయకత్వంలోని మహారాష్ట్ర వికాస్ అఘాడీ సర్కారును బీజేపీ కూల్చిన తీరు తేల్చిచెప్పింది. ఇంకా ప్రస్తుతం తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి ప్రలోభాలు, బెదిరింపులతో చేర్చుకుంటున్న పద్ధతి చూస్తే ఈ జాతీయపక్షాలకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై ఉన్న నమ్మకం ఎంతటి బలహీనమైనదో అర్థమవుతున్నది.

అటకెక్కిన పాలన!

యూపీ ప్రభుత్వంలో అంతర్గత పోరు నడుస్తున్నది. బీజేపీ నేతలు వారిలో వారే కొట్టుకుంటున్నారు. ఇన్నాళ్లు ఇతర పార్టీలను చీల్చిన బీజేపీ ఇప్పుడు సొంత పార్టీలోనూ అదే చేస్తున్నది. ఈ అంతర్గత పోరు కారణంగా రాష్ట్రంలో పాలన అటకెక్కింది. అసలు ప్రజల గురించి ఆలోచించే వారు ఆ పార్టీలో ఒక్కరూ లేరు.

- అఖిలేశ్ యాదవ్, యూపీ మాజీ ముఖ్యమంత్రి

మూడు విడతల్లో రుణమాఫీ

- నేడు లక్ష వరకు, నెలాఖరులోగా 1.5 లక్షలు
- ఆగస్టులో రూ.2 లక్షల వరకు రుణమాఫీ
- రుణమాఫీపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి
- కాంగ్రెస్ పార్టీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి
- రుణమాఫీ కోసం నిద్రలేని రాత్రులు గడిపాం: భట్టి విక్రమార్క



హైదరాబాద్, జూలై 17(నమస్తే తెలంగాణ): రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని మూడు విడతల్లో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గురువారం రూ.లక్ష వరకు, నెలాఖరులోగా రూ.1.5 లక్షల వరకు, ఆగస్టులో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని స్పష్టంచేశారు. బుధవారం ఆయన ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేస్తున్నట్టు తెలిపారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇస్తే ఆర్థిక నిపుణులు కష్టమని అన్నారని, కానీ దానిని ఇప్పుడు నిజం చేసి చూపిస్తున్నామని చెప్పారు. పదేండ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ రూ.28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రుణమాఫీ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, దేశ వ్యవసాయ విధానంలో మోడల్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. తన జీవితంలో ఈ రోజు ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఆనందం వ్యక్తంచేశారు. గురువారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా రూ.లక్ష వరకు గల రుణాలను మాఫీ చేస్తామని, మొత్తం రూ.7వేల కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామని తెలిపారు. రుణమాఫీపై జాతీయస్థాయిలో చర్చ జరిగేలా చేయాలని పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒకే విడతలో రూ.31 వేల కోట్లతో రుణమాఫీ చేయలేదని స్పష్టంచేశారు. రుణమాఫీ తర్వాత గ్రామాల్లో, మండల కేంద్రాల్లో కూడలి నుంచి రైతు వేదికల వరకు బైక్ ర్యాలీలు నిర్వహించాలని, ఎమ్మెల్యేలు నియోజకవర్గ కేంద్రాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. రాష్ట్రంలో రుణమాఫీ సందర్భంగా ఎక్కడికక్కడ ఒక పండుగ వాతావరణం ఉండాలని, సంబురాలు చేయాలని పిలుపునిచ్చారు.

నిద్రలేని రాత్రులు గడిపాం: భట్టి విక్రమార్క

రుణమాఫీ కార్యక్రమం అమలు చేసేందుకు నిద్రలేని రాత్రులు గడిపామని, రూపాయి రూపాయి పోగుచేసి రుణమాఫీ చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. అన్ని కుటుంబాలకు రుణమాఫీ చేస్తామని, రేషన్‌కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు కూడా రుణమాఫీ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి పోలింగ్ బూతు, ప్రతి ఓటర్ దగ్గరకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే ఐదు హామీలు అమలుచేస్తున్నామని చెప్పారు. అయితే అనుకున్నంతగా ఈ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రచారం జరగడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.

రుణాలను ఒకేసారి మాఫీ చేయాలి



బ్యాంకుల్లో రూ.2 లక్షల్లోపు పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తరువాత రుణమాఫీని వర్తింపచేయడానికి పలు రకాల నిబంధనలు పెడుతున్నారు. ఈ విధంగా షరతులు పెట్టడం సమంజసం కాదు. పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేయాలి. అదేవిధంగా రూ.2 లక్షల లోపు తీసుకున్న రుణాలను ఒకేసారి మాఫీ చేస్తే బాగుంటుంది.

-శేల నారాయణరెడ్డి, చౌటపల్లి

రైతులకు న్యాయం చేయాలి



బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీని వర్తింపచేసి న్యాయం చేయాలి. రేషన్‌కార్డు ఉన్నవారికే రుణమాఫీ వర్తిస్తుందన్న షరతులు విధించడం సరికాదు. ఎక్కువ విస్తీర్ణం భూమి ఉన్న రైతులకు రేషన్‌కార్డులు ఉండవు. అటువంటి రైతులు నష్టపోయే అవకాశం ఉంది. ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు స్పష్టంగా లేక రైతుల్లో గందరగోళం నెలకొన్నది.

-శ్యామలయ్యగౌడ్, రేగడిమైలారం

బేషరతుగా రుణమాఫీ చేయాలి

- రైతులకు నష్టం జరిగితే ఊరుకోం
- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్



కురవిలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్

కురవి, జూలై 17: రాష్ట్రంలో రైతులకు నష్టం జరిగితే బీఆర్‌ఎస్ చూస్తూ ఊరుకోదని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ హెచ్చరించారు. రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి రైతుల సంఖ్యను తగ్గించేందుకు కాంగ్రెస్ సర్కార్ కొర్రీలు పెడుతున్నదని విమర్శించారు. ప్రస్తుత నిబంధనలు చూస్తే కనీసం 60 శాతం రైతులకు కూడా రుణమాఫీ అయ్యే అవకాశం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఆమె మహబూబాబాద్ జిల్లా కురవి వీరభద్రస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉన్నన్ని రోజులు రాష్ట్ర సాధకుడు, మాజీ సీఎం కేసీఆర్ పేరును ప్రజలు మర్చిపోరని అన్నారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు రైతుల కష్టాలను సీఎం దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. పార్టీలో చేరికలపై ఉన్న శ్రద్ధ ప్రజలకు అందించే పాలనపై సీఎం రేవంత్‌రెడ్డికి లేదని దుయ్యబట్టారు. అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టిన కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించే రోజు దగ్గరలోనే ఉన్నదని అన్నారు. కేసీఆర్‌ను అభాసుపాలు చేయాలనే కక్ష కోణంతోనే సీఎం రేవంత్‌రెడ్డి కాలం వెళ్లదీస్తున్నాడని మండిపడ్డారు. సుప్రీం కోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోవాలనే రేవంత్‌రెడ్డి రోజుకో కమిషన్ పేరిట కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మహబూబాబాద్ మున్సిపాలిటీకి రూ. 50 కోట్లు, మరిపెడ, డోర్నకల్ మున్సిపాలిటీలకు రూ. 25 కోట్ల చొప్పున నిధులను మంజూరు చేయించామని, ఆ పనులు పూర్తి చేస్తే తామే ప్రజాప్రతినిధులను సన్మానిస్తామని తెలిపారు. అంగన్‌వాడీలకు గుర్తింపు తీసుకువచ్చిందే కేసీఆర్ ప్రభుత్వమన్న విషయాన్ని ఆ శాఖ మంత్రి సీతక్క మర్చిపోవద్దని సూచించారు. అంగన్‌వాడీలకు రూ.13 వేల వేతనంతోపాటు పదవీకాలం ముగిస్తే రూ. 2 లక్షలు ఇవ్వాలనే జీవోను తీసుకువచ్చింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. ఎన్నికల కోడ్‌తో ఆ జీవో బయటకు రాలేదని, అది కూడా కాంగ్రెస్ చేసినట్టు చెప్పుకోవడం శోచనీయమని అన్నారు.

నేడు లక్ష రుణం మాఫీ

> మొదటిపేజీ తరువాయి...



పెట్టిన ప్రభుత్వం ఆ ప్రక్రియ పూర్తి కాగానే రైతు వేదికల్లో సంబురాలు నిర్వహించాలని నిర్ణయించింది. రుణమాఫీ నిధులను విడుదల చేసిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఆన్‌లైన్ ద్వారా రైతులతో మాట్లాడనున్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రైతువేదికల్లో వేడుకలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి స్థానిక అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేశారు. ప్రతి గ్రామం నుంచి రైతులను తరలించే ఏర్పాట్లు చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు వారి వారి నియోజకవర్గాల్లో రుణమాఫీ సంబురాల్లో పాల్గొననున్నారు.

జాబితాలపై ఫిర్యాదులు.. రైతుల్లో ఆందోళన

రుణమాఫీకి సంబంధించి అధికారులు రూపొందించిన జాబితాపై గ్రామాల్లో గందరగోళం నెలకొన్నది. తమ పేర్లు జాబితాలో లేవంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి రూ.లక్ష వరకు గల రుణ గ్రహీతల జాబితాను వ్యవసాయ శాఖ జిల్లాలకు విడుదల చేసింది. అయితే ఇందులో పలు సమస్యలు ఎదురైనట్టు తెలిసింది. బుధవారం రాత్రి వరకు కూడా కొన్ని జిల్లాల్లో ఏఈవోలకు జాబితా అందలేదని సమాచారం. మరోవైపు, జాబితాలో పేర్లు రైతుల్లో ఆందోళన నెలకొన్నది. రూ.లక్షలోపు రుణం ఉన్నప్పటికీ తమ పేరు జాబితాలో లేదంటూ వ్యవసాయ శాఖ అధికారులకు పలువురు రైతులు ఫిర్యాదు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ విడుదల చేసిన జాబితాలో కేవలం రైతు పేరు, గ్రామం, క్లస్టర్ పేరు మాత్రమే ఉన్నది. ఏ రైతుకు ఎంత మాఫీ చేస్తున్నారనే వివరాలను జాబితాలో పేర్కొనలేదు.

ప్రభుత్వానిది చరిత్రాత్మక నిర్ణయం

రుణమాఫీపై మంత్రి పొంగులేటి



హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): రైతులను రుణ విముక్తులను చేసే చరిత్రాత్మక నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని ప్రశంసించారు. రుణమాఫీకి ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు. ఆగస్టు 15కు నెల రోజుల ముందుగానే హామీని నిలబెట్టుకున్నామని పేర్కొన్నారు. గురువారం లక్ష వరకు రుణమాఫీ అమలవుతున్నదని, సాయంత్రం వరకు రైతు రుణ ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని స్పష్టంచేశారు. ఈ రోజు రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని పేర్కొన్నారు.

రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీకి నిధులు

> మొదటిపేజీ తరువాయి...

మీద ఆంక్షలు, షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం చెప్పినట్టుగా రేషన్‌కార్డు ప్రామాణికం కాదని మార్గదర్శకాల్లో ఎందుకు సవరణ చేయలేదని ప్రశ్నించారు. పాస్‌బుక్కు ఆధారంగా రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆంక్షలు, షరతులు లేకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.29వేల కోట్ల రుణమాఫీ చేసిందని ఆయన గుర్తుచేశారు. రైతుల సంఖ్యను కుదించేందుకే రుణమాఫీ మార్గదర్శకాలు లోపభూయిష్టంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. గురువారం 11లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తే, మిగిలిన 49లక్షల మంది పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రేషన్ కార్డు లేని కుటుంబాల పరిస్థితి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. కొద్దిమందికే రుణమాఫీ ఇచ్చి సంబురాలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని, రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీకి నిధులు మళ్లిస్తున్నారని ఆయన విమర్శించారు. బీఆర్‌ఎస్ పార్టీ కట్టిన రైతువేదికలే నేడు కాంగ్రెస్ వేడుకలకు పనికి వస్తున్నాయని పేర్కొన్నారు. ఆనాడు వ్యతిరేకించిన రైతు వేదికలు, కాళేశ్వరం, సచివాలయాలు నేడు కాంగ్రెస్ పార్టీకి దిక్కయ్యాయని ఎద్దేవా చేశారు.

పదేండ్లు పండుగలా వ్యవసాయం

వ్యవసాయం బలపడితే పదిమందికి ఉపాధి దొరుకుతుందని పదేండ్ల కేసీఆర్ పాలనలో అన్నదాతలకు అండగా నిలిచామని చెప్పారు. రైతుబంధు, రైతుబీమా, సాగునీరు, ఉచిత కరెంటు, పంటల కొనుగోళ్లు చేసి రైతులలో ఆత్మవిశ్వాసం నింపామని స్పష్టంచేశారు. 2014లో 1.31కోట్ల ఎకరాలలో ఉన్న సాగును 2.38కోట్ల ఎకరాలకు పెంచామని చెప్పారు. 68లక్షల మెట్రిక్ టన్నులు ఉన్న ధాన్యం ఉత్పత్తిని దాదాపు 3 కోట్ల టన్నులకు పెంచుకున్నామని తెలిపారు. అప్పు కోసం చేయిచాచని అన్నదాత కోసం పదేండ్లు పనిచేశామని, రైతుల హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నదని ఆయన విమర్శించారు.



ఉత్తమ వార్తా చిత్రం పోటీల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

జర్నలిస్టులకు ఉత్తమ వార్తాచిత్రం పోటీలు

పోస్టర్‌ను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

జూబ్లీహిల్స్, జూలై17: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఉత్తమ వార్తాచిత్రం పోటీల పోస్టర్‌ను బుధవారం హైదరాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆవిష్కరించారు. న్యూస్ ఫొటో కాంటెస్ట్‌తో నైపుణ్యాలు, సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చని భట్టి విక్రమార్క తెలిపారు. 2024-25 ఉత్తమ వార్తాచిత్రం పోటీల విజేతలకు ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ రూ.8 వేలు, తృతీయ రూ.5 వేలు, రూ.2 వేల చొప్పున 25 కన్సోలేషన్ బహుమతులతోపాటు సర్టిఫికెట్, మెమెంటోలను అందజేస్తామని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎన్ హరి తెలిపారు. పోటీలో పాల్గొనే జర్నలిస్టులు 8/12 సైజ్ ఫొటోలను టీపీజేఏ కార్యాలయం, టీయూడబ్ల్యూజే బిల్డింగ్, దేశోద్ధారక భవన్, బషీర్‌బాగ్, హైదరాబాద్‌కు ఆగస్టు 10లోపు పంపాలని సూచించారు. కార్యక్రమంలో టీపీజేఏ రాష్ట్ర నేతలు నగర గోపాల్, అలీముద్దీన్, హరి ప్రేమ్, ఆనంద్ ధర్మాన, వీ రజనీకాంత్, సుమన్‌రెడ్డి, శివకుమార్, అశోక్ పాల్గొన్నారు.

రవాణాశాఖ స్పెషల్ డ్రైవ్.. 8.72 కోట్ల ఆదాయం

- 50 రోజుల్లోనే వసూలు చేసిన అధికారులు
- రాష్ట్రవ్యాప్తంగా 936 వాహనాలకు జరిమానా

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): రవాణా శాఖ చేపట్టిన 'స్పెషల్ డ్రైవ్' ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. కేవలం 50 రోజుల వ్యవధిలో 936 వాహనాల నుంచి జరిమానాల ద్వారా సుమారు రూ. 8.72 కోట్లు వసూలు చేసింది. పర్మిట్ లేని బస్సులు, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై జూన్ 1 నుంచి రవాణాశాఖ స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. నిబంధనల మేరకు చెల్లించాల్సిన రుసుము కింద మరో రూ. 9.65 లక్షలు వసూలు చేశారు. అత్యధికంగా హైదరాబాద్‌లోనే 63 వాహనాలకు జరిమానా విధించగా, సుమారు రూ. కోటిన్నర ఆదాయం చేకూరింది. మేడ్చల్-మల్కాజిగిరిలో మరో రూ. కోటిన్నర ఆదాయం వచ్చింది. ఈ జిల్లాలో 45 వాహనాలు, కరీంనగర్ 12, నిజామాబాద్ 14, నల్లగొండ 18, వరంగల్ 23, రంగారెడ్డిలో 36 చొప్పున నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సుల నుంచి జరిమానా వసూలు చేశారు.

మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా శారద బాధ్యతలు

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బుద్ధభవన్‌లోని కమిషన్ ప్రధాన కార్యాలయంలో ఆమె పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల సంక్షేమానికి, వారి హక్కుల పరిరక్షణకు కమిషన్ చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ఆమెకు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క శుభాకాంక్షలు తెలిపారు.



మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు తీసుకుంటున్న నేరెళ్ల శారద

మేడిగడ్డ రక్షణపై రేపు ప్రత్యేక భేటీ

- 20న ఢిల్లీలో ఎన్డీఎస్‌ఏతో అధికారులతో చర్చ
- 2025 నాటికి మహబూబ్‌నగర్ ప్రాజెక్టులు పూర్తి
- తక్కువ బడ్జెట్‌తో ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రణాళికలు
- అదనంగా రూ.11 వేల కోట్ల కోసం ఆర్థికశాఖకు ప్రతిపాదనలు
- సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి
- జలసౌధలో ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ బరాజ్ రక్షణ కోసం చేపట్టాల్సిన చర్యలపై ఈ నెల 20న ఢిల్లీలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్‌ఏ) అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై చర్చించనున్నట్టు రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. సమ్మక్క బరాజ్ అనుమతుల కోసం త్వరలో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, ఆ పనులను పూర్తి చేసేందుకు కావాల్సిన బడ్జెట్, తదితర అంశాలపై బుధవారం ఆయన జలసౌధలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా బేసిన్ పరిధిలోని పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, జేసీఎస్ ఆర్‌ఎస్, డిండి, ఎస్‌ఎల్‌బీసీ, నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తి ప్రాజెక్టులతోపాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, సీతారాం, పాలెంవాగు, మత్తడివాగు, ఎస్సారెస్పీ ఫేజ్-2, చనాకా కొరాట, లోయర్ పెన్‌గంగా, దేవాదుల, మోడికుంటవాగు, ఎస్సైపీ, సీతారామ ప్రాజెక్టుల పురోగతిపై సమగ్రంగా చర్చించినట్టు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రణాళికలతో ముందుకుసాగుతున్నట్టు చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల నిర్మాణాన్ని 2025 డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో నీటిపారుదల శాఖకు అదనంగా మరో రూ.11 వేల కోట్ల బడ్జెట్ అవసరముంటుందని, ఆ నిధుల కోసం సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఆర్థిక శాఖకు ప్రతిపాదనలను పంపాలని నిర్ణయించామని వివరించారు. సకాలంలో ఈ ప్రాజెక్టులను పూర్తిచేయడం ద్వారా కొత్తగా 6.50 లక్షల ఎకరాలను సాగులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అందులో భాగంగా ఆయా ప్రాజెక్టుల నిర్మాణాలను ప్రాధాన్య క్రమంలో 3 క్యాటగిరీలుగా విభజించామని తెలిపారు. 'ఏ' క్యాటగిరీలో రూ.240.66 కోట్లతో 47,882 ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని చెప్పారు. రూ.7,500 కోట్ల అంచనా వ్యయంతో ప్రస్తుతం నిర్మిస్తున్న ప్రాజెక్టుల ద్వారా 5,84,770 ఎకరాల ఆయకట్టును సాగులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. నిర్మల్ జిల్లాలోని సదర్‌మాట్ ప్రాజెక్టును ఈ నెలాఖరున, ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టులో భాగమైన రాజీవ్ కెనాల్‌ను ఆగస్టు 15న సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. సమీక్షా సమావేశంలో నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, అదనపు కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఈఎన్సీ అనిల్ కుమార్, సీఈఅండ్‌ఎం ఎస్‌ఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణులను పట్టించుకోవడం లేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్ విమర్శించారు. బుధవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ బ్రాహ్మణులు, వేద పండితులను పట్టించుకోవడం లేదని, బ్రాహ్మణ పరిషత్ ద్వారా విదేశాలకు వెళ్లిన విద్యార్థులకు నిధులు విడుదల చేయడంలేదని, బ్రాహ్మణులకు స్వయం ఉపాధి కింద రుణసౌకర్యం ఇస్తామని చెప్పి మోసం చేశారని, వేద పాఠశాలలకు సహకారం అందించడంలేదని ఆరోపించారు. వచ్చే బడ్జెట్‌లో బ్రాహ్మణ పరిషత్‌కు తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా స్వయంభూ దేవాలయాల వద్ద పూజారులను బదిలీ చేయలేదని చెప్పారు. దేవాలయాల్లో తలదూర్చవద్దని సీఎంకు హితవు పలికారు.

నైనీ బొగ్గుబ్లాక్ పనుల్లో వేగం పెంచాలి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ) : సింగరేణి సంస్థకు ఒడిశా రాష్ట్రంలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ పనుల్లో వేగం పెంచాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో నైనీ బొగ్గు బ్లాకుపై ఇంధన శాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్, సింగరేణి సీఎండీ బలరామ్, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. 4 నెలల్లో ఉత్పత్తిని ప్రారంభించాలని సూచించారు. నిర్వాసితులకు మెరుగైన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, సీఎస్‌ఆర్ పనులు, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదేశించారు. సింగరేణికి ఒడిశా అటవీశాఖ బదలాయించిన 783.27 హెక్టార్ల స్థలం అప్పగింతపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే సానుకూలంగా స్పందించినట్టు చెప్పారు. సింగరేణి సీఎండీ బలరామ్ మాట్లాడుతూ.. నైనీ బొగ్గు బ్లాక్‌పై ప్రత్యేక శ్రద్ధచూపి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేసిన డిప్యూటీ సీఎం భట్టికి ధన్యవాదాలు తెలిపారు. అక్టోబర్ నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తామని చెప్పారు.

ఢిల్లీలో కాదు గల్లీల్లో ఉండండి

- పదవుల కోసం నన్ను కలవండి
- టైమ్ ఇస్తా..ఓఎస్డీని నియమిస్తా
- పార్టీ, ప్రభుత్వ సమన్వయ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ) : 'ఢిల్లీలో ఎక్కువ ఉంటున్నారు.. గల్లీలో తక్కువ ఉంటున్నారు' అని పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులపై సీఎం, పీసీసీ అధినేత రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తంచేశారు. 'ఇప్పట్నుంచి ఇట్ల జరుగొద్దు.. గల్లీలో ఎక్కువ కనిపించాలి.. ఢిల్లీలో తక్కువ కనిపించాలి' అని హెచ్చరించారు. 'మీకు ఏదైనా ఉంటే నన్ను కలవండి. ప్రతిరోజు సాయంత్రం సెక్రటేరియట్‌లో సమయం కేటాయిస్తా' అని చెప్పారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నేతల అపాయింట్‌మెంట్ల కోసం ప్రత్యేకంగా ఓఎస్డీని ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటిసారి ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయం కోసం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రజాభవన్‌లో బుధవారం కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పీసీసీ ఆఫీస్ బేరర్స్‌పై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేసిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో 'మీరు (మంత్రులు, ఎమ్మెల్యేలు),నేను ఫెయిల యినాం' అని ఆయన వ్యాఖ్యానించినట్టు తెలిసింది. 'చేసిన పనిని మనం చెప్పుకోలేకపోతున్నాం.. వారేమో (బీఆర్‌ఎస్) కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏ పనీ చేయడం లేదని దుష్ప్రచారం చేస్తున్నారు' అని సీఎం అసహనం వ్యక్తంచేసినట్టు తెలిసింది. 'ఇప్పటికే కొన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేశాం.. ఇంకా చేయాల్సినవి ఉన్నాయి.. కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు తప్పకుండా ఉంటుంది.. ఆ విషయాన్ని నాకు వదిలేసి మీ పని మీరు చేయండి' అని రేవంత్‌రెడ్డి అన్నట్టు తెలిసింది.

నలుగురు మంత్రులు, 8 మంది ఎమ్మెల్యేలు డుమ్మా

ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయ సమావేశానికి నలుగురు మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టడంపై రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేసినట్టు తెలిసింది. ఇంతటి ముఖ్యమైన సమావేశానికి రాకూడనంతటి పని ఏముందో కనుక్కొని చెప్పాల్సిందిగా సమావేశంలోనే సీఎంవో అధికారులను ఆయన ఆదేశించినట్టు సమాచారం. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖతో పాటు 8 మంది ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. కొండా సురేఖ మాత్రమే వరంగల్‌లో బీరప్ప బోనాల పండుగ ఉన్న కారణంగా రాలేకపోతున్నట్టు సీఎంవో అధికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది.

పంచాయతీ కార్యదర్శుల బదిలీలు చేపట్టాలి

టీ-పంచాయతీ కార్యదర్శుల ఫోరం డిమాండ్

హైదరాబాద్, జూలై17 (నమస్తే తెలంగాణ): జీవో 80 ప్రకారం పంచాయతీ కార్యదర్శుల బదిలీలను వెంటనే చేపట్టాలని టీ-పంచాయతీ కార్యదర్శుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు దిలక కరుణాకర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవోలో 40 శాతానికి మించి బదిలీలు చేయొద్దని ఉన్నదని, పంచాయతీ కార్యదర్శుల బదిలీల్లో జోన్లు, గ్రేడ్ల వారీగా 40 శాతం వరకు ఉండటమే లేదని తెలిపారు. కేవలం నాలుగేండ్లు పూర్తి చేసుకున్న కార్యదర్శులనే బదిలీ చేస్తున్నారని తెలిపారు. దీంతో వారు 15 నుంచి 20 శాతం లోపే చాలా జోన్లలో, గ్రేడ్లలో ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జీవో 80 ప్రకారం రెండేండ్ల సర్వీస్ పూర్తి చేసుకొని ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం 40 శాతం లోపల ఉన్న కార్యదర్శులను వెంటనే బదిలీ చేయాలని కరుణాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పీఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించాలి

పెండింగ్ డీఏలను మంజూరు చేయాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ) : పీఆర్సీ నివేదికను తెప్పించుకుని నూతన ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని, పెండింగ్‌లోని నాలుగు డీఏలను వెంటనే మంజూరుచేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ కార్యదర్శివర్గ సమావేశాన్ని బుధవారం దోమలగూడలోని కార్యాలయంలో నిర్వహించగా, నర్సిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, సరెండర్ లీవు, జీపీఎఫ్, పార్ట్‌ఫైనల్ లోన్స్, పదవీ విరమణ అనంతర బిల్లులను చెల్లించకపోవడం విడ్డూరమన్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే జంగయ్య, చావ రవి, సీహెచ్ రాములు, సీహెచ్ దుర్గా భవానీ, టీ లక్ష్మారెడ్డి, పీ మాణిక్‌రెడ్డి పాల్గొన్నారు.

పండుగపూట గురుకుల సిబ్బంది పడిగాపులు

- కౌన్సెలింగ్‌కు రమ్మని చెప్పాపెట్టకుండా వాయిదా
- సొసైటీ ఉన్నతాధికారుల తీరుపై టీచర్ల ఆగ్రహం



బంజారాభవన్ ఎదుట బదిలీల కోసం వచ్చి పడిగాపులుకాస్తున్న గురుకుల సిబ్బంది

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): గురుకుల సిబ్బంది బదిలీలకు షెడ్యూలును ప్రకటించి, తీరా వారు వచ్చాక కౌన్సెలింగ్‌ను వాయిదా వేశామని చెప్పడంతో సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ పరిధిలోని ఆర్ట్స్, క్రాఫ్ట్స్, మ్యూజిక్ టీచర్లు ఏకాదశి పండుగ పూట హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బంజారాభవన్ ఎదుట పడిగాపులు పడాల్సి వచ్చింది. దీంతో సొసైటీ ఉన్నతాధికారుల తీరుపై వారు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

ఇంతకీ ఏం జరిగిందంటే..

317 జీవో సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 6, 7న నిర్వహించిన కార్యక్రమానికి సొసైటీ పరిధిలోని ఇతర క్యాడర్ల సిబ్బందితో పాటు ఆర్ట్స్, క్రాఫ్ట్స్, మ్యూజిక్ టీచర్లు హాజరై తమ గోడు వెళ్లబోసుకున్నారు. అనంతరం 317 జీవో డిస్‌లొకేటెడ్ అభ్యర్థులకు 10న బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆర్ట్స్, క్రాఫ్ట్స్, మ్యూజిక్, వ్యాయామ టీచర్లకు మధ్యాహ్నం 12 గంటలకు సమయం కేటాయించారు. దీంతో ఉదయం నుంచి పడిగాపులు గాచిన వారికి ఆ రోజు రాత్రి 7.30 గంటలు దాటినా కౌన్సెలింగ్ నిర్వహించలేదు. తిరిగి 13న కౌన్సెలింగ్ నిర్వహిస్తామని చెప్పి పంపారు. ఆ రోజున సిబ్బంది మొత్తం వచ్చినా కౌన్సెలింగ్‌ను మళ్లీ వాయిదా వేస్తున్నట్టు సొసైటీ ఉన్నతాధికారులు వెల్లడించారు. 17న కౌన్సెలింగ్ నిర్వహిస్తామని మరోసారి షెడ్యూల్ ప్రకటించారు. దీంతో బుధవారం ఉదయం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి ఆర్ట్స్, క్రాఫ్ట్స్, మ్యూజిక్ టీచర్లు బంజారాభవన్‌కు చేరుకున్నారు. మధ్యాహ్నం 1 దాటినా సొసైటీ ఉన్నతాధికారులెవరూ రాకపోవడంతో అక్కడి నుంచి మాసబ్‌ట్యాంక్‌లోని గురుకుల సొసైటీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడి నుంచి ఉన్నతాధికారులను సంప్రదించేవరకు కౌన్సెలింగ్‌ను వాయిదా వేసినట్టు తెలియలేదని ఆర్ట్స్, క్రాఫ్ట్స్, మ్యూజిక్ టీచర్లు వాపోయారు.

'ఆగస్టు 15 తర్వాతే ఉద్యోగుల సమస్యలపై దృష్టి'

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ) : ఉద్యోగుల సమస్యలపై ఆగస్టు 15 తర్వాత దృష్టి పెడతామని సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పేర్కొన్నట్టు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ, టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం ముజీబ్ హుస్సేనీతో కూడిన ప్రతినిధి బృందం బుధవారం వేం నరేందర్‌రెడ్డితో భేటీ అయ్యింది. ఈ సందర్భంగా నూతన పీఆర్సీ, పెండింగ్‌లోని నాలుగు డీఏలు విడుదల చేయాలని కోరగా స్పందించిన ఆయన ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డికి అవగాహన ఉందని, చిన్నారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, దివ్యదేవరాజన్‌తో కూడిన కమిటీతో సమావేశమై సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారన్నారు. సమావేశంలో టీజీవో సెక్రటరీ నరహరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మామిళ్ల రామకృష్ణాగౌడ్ పాల్గొన్నారు.

యూపీ బీజేపీలో అసమ్మతి

- సీఎం యోగి - డిప్యూటీ సీఎం మౌర్య మధ్య విభేదాలు
- కొనసాగుతున్న లోక్‌సభ ఎన్నికల ఫలితాల చిచ్చు
- రాజీనామాకు సిద్ధపడ్డ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు
- ఉప ఎన్నికల రూపంలో త్వరలో మరో సవాల్



లక్నో, జూలై 17: లోక్‌సభ ఫలితాలు ఇచ్చిన షాక్ నుంచి ఉత్తరప్రదేశ్ బీజేపీ బయటపడటం లేదు. ఇంతకాలం ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాటే శాసనంగా నడిచిన ఆ పార్టీలో ఇప్పుడు అసంతృప్త గళాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా యోగి ఆదిత్యనాథ్‌కు ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్యకు మధ్య విభేదాలు తీవ్రమయ్యాయనే ప్రచారం జరుగుతుంది. ఇటీవలి పరిణామాలు ఈ ప్రచారానికి బలం చేకూరుస్తున్నాయి. ఒకవైపు లోక్‌సభ ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలకు బాధ్యత వహిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి భూపేంద్ర చౌదరి రాజీనామా చేయాలని నిర్ణయించారు. ఇదిలా ఉండగా త్వరలో యూపీలో 10 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఉప ఎన్నికలు బీజేపీకి మరో సవాల్‌గా మారాయి.

సీఎం వర్సెస్ డిప్యూటీ సీఎం

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య మధ్య విభేదాలు మొదలయ్యాయి. గత నెల రోజులుగా మంత్రులతో యోగి నిర్వహించిన సమావేశాలకు మౌర్య హాజరుకావడం లేదు. ఇటీవల జరిగిన పార్టీ సమావేశంలో మౌర్య మాట్లాడుతూ.. 'పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదు. ప్రభుత్వం కూడా పార్టీ కంటే ఎక్కువ కాదు' అని చేసిన వ్యాఖ్యలు యోగిని ఉద్దేశించినవే అనే భావన నెలకొన్నది. మరోవైపు యూపీలో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సీట్లు 62 నుంచి 33కు తగ్గిపోవడం పట్ల బీజేపీ నేతలు వ్యక్తిగత సంభాషణల్లో యోగి వైఖరినే నిందిస్తున్నారు. ఆయన పాలనా తీరు వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపిస్తున్నారు. యోగి మాత్రం అతివిశ్వాసం వల్లే తక్కువ సీట్లు వచ్చాయని పేర్కొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రాజీనామా

లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో పార్టీకి వచ్చిన వ్యతిరేక ఫలితాలకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు భూపేంద్ర చౌదరి నిర్ణయించారు. యూపీ వ్యవహారాలు బీజేపీ హైకమాండ్‌కు కూడా తలనొప్పిగా మారాయి. దీంతో యోగి, మౌర్య, భూపేంద్రతో నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వరుస సమావేశాలు నిర్వహించారు. బీజేపీలో ఈ పరిస్థితిపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ స్పందిస్తూ... అంతర్గత కలహాలతో బీజేపీ మునిగిపోతున్నదని పేర్కొన్నారు.

కన్నడనాట 'లోకల్'రచ్చ!

- ప్రైవేటు ఉద్యోగాల్లో స్థానికులకు రిజర్వేషన్
- బిల్లుకు కర్ణాటక మంత్రిమండలి ఆమోదం
- సర్కారు నిర్ణయంపై పారిశ్రామికవేత్తల ఫైర్
- రాష్ట్రం నుంచి కంపెనీలు పోతాయ్: నాస్కామ్
- కంపెనీలకు ఆహ్వానం పలికిన ఏపీ, కేరళ
- విమర్శలతో వెనక్కు తగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం
- లోకల్ బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటన

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): ఐటీ, ఐటీఈఎస్, పరిశ్రమలు, కర్మాగారాలు ఇలా అన్ని రకాల ప్రైవేటు సంస్థల్లోని ఉద్యోగాల్లో స్థానికులకు రిజర్వేషన్లు కల్పించాలంటూ కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం తీవ్ర కలకలం రేపుతున్నది. సిద్ధరామయ్య సర్కారు నిర్ణయాన్ని ఐటీ ఇండస్ట్రీ సమాఖ్య నాస్కామ్ సహా పలువురు వ్యాపారవేత్తలు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో లోకల్ బిల్లుపై యూటర్న్ తీసుకుంది. బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది.

ఏమిటీ నిర్ణయం?



కర్ణాటకలోని అన్ని ప్రైవేటు కంపెనీల్లోని ఉద్యోగాల్లో స్థానికులకే 100 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు వీలు కల్పించే బిల్లుకు సోమవారం రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు సీఎం సిద్ధరామయ్య సోమవారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ పరిశ్రమల్లో సీ, డీ గ్రేడ్ పోస్టులను సంబంధించి 100 శాతం కన్నడిగులనే నియమించేలా వీలు కల్పించే బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది' అని సీఎం పేర్కొన్నారు. అయితే, ఈ నిర్ణయంపై పారిశ్రామిక వర్గాల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమయ్యింది. ఈ క్రమంలో తన పోస్టును తొలగించిన సిద్ధరామయ్య.. 'ప్రైవేటు సంస్థల్లో నాన్ మేనేజ్‌మెంట్ పోస్టుల్లో 70 శాతం, మేనేజ్‌మెంట్ పోస్టుల్లో 50 శాతం పోస్టులను మాత్రమే కన్నడిగులకు కేటాయించాల'ని తాము నిర్ణయించినట్టు వెల్లడించారు. కర్ణాటకలో పుట్టినవారు, 15 ఏండ్లుగా రాష్ట్రంలో నివసిస్తున్నవారిని స్థానికులుగా గుర్తిస్తారు. కన్నడ భాషలో మాట్లాడుతూ, రాయగలిగినప్పటికీ సెకండరీ స్కూల్ సర్టిఫికెట్ గనుక లేకపోతే.. రాష్ట్ర నోడల్ ఏజెన్సీ నిర్వహించే అర్హత పరీక్షలో నెగ్గినవారిని స్థానిక అభ్యర్థిగా పరిగణించనున్నట్టు బిల్లులో పేర్కొన్నారు.

భగ్గుమన్న పారిశ్రామికవేత్తలు

కర్ణాటక ప్రభుత్వ తాజా నిర్ణయంపై పారిశ్రామికవేత్తలు మండిపడ్డారు. ఇలాంటి అసంబద్ధ నిర్ణయాలతో రాష్ట్రం నుంచి కంపెనీలు మరో చోటుకు తరలివెళ్లిపోతాయని, కొత్తగా వచ్చే పెట్టుబడులకు కూడా ఈ నిర్ణయం అడ్డంకిగా మారుతుందని ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌ఓ మోహన్‌దాస్ పాయ్ విమర్శించారు. ఇలాంటి ఫాసిస్ట్ నిర్ణయాలు తీసుకోవడం కంటే స్థానిక యువత నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు దృష్టిసారిస్తే ప్రయోజనం ఉంటుందని ప్రభుత్వానికి సూచనలు అందించారు. అధిక నైపుణ్యం ఉన్న సిబ్బంది నియామకాల విషయంలో ఈ బిల్లు నుంచి మినహాయింపునివ్వాలని, లేకపోతే కష్టమని బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా అభిప్రాయపడ్డారు.

అసంతృప్తితో ఉన్నాం

కర్ణాటక సర్కారు తీసుకొన్న నిర్ణయంపై మేము తీవ్ర ఆందోళనతో, అసంతృప్తితో ఉన్నాం. ఇలాంటి నిబంధనలతో కంపెనీలు వేరే ప్రాంతాలకు తరలివెళ్లే ప్రమాదమున్నది. స్థానికంగా తగిన నైపుణ్యాలున్న వాళ్లు లభించనప్పుడు కంపెనీలకు తరలివెళ్లడం తప్ప, వేరే మార్గం కనిపించబోదు. -నాస్కామ్

కంపెనీలకు ఏపీ, కేరళ ఆహ్వానం

కర్ణాటక ప్రభుత్వం తీసుకువచ్చిన లోకల్ బిల్లుతో అసంతృప్తిగా ఉన్న కంపెనీలను ఆంధ్రప్రదేశ్, కేరళ ఆహ్వానించాయి. విశాఖలో కంపెనీలు ఏర్పాటు చేయాలని ఏపీ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' ద్వారా ఆహ్వానించారు. మరోవైపు కేరళ పరిశ్రమల శాఖ మంత్రి పీ రాజీవ్ సైతం 'కేరళ కాలింగ్' హ్యాష్‌ట్యాగ్‌తో పరిశ్రమలను తమ రాష్ట్రానికి రావాల్సిందిగా ఆహ్వానం పలికారు.

ఇంకా రూపకల్పన దశలోనే బిల్లు: సిద్ధరామయ్య

లోకల్ బిల్లుపై వ్యతిరేకత రావడంతో ఈ బిల్లు ఇంకా రూపకల్పన దశలోనే ఉందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. ఈ బిల్లుపై వచ్చే క్యాబినెట్ సమావేశంలో సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని 'ఎక్స్' ద్వారా వెల్లడించారు.

'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్'

అవసరం లేదు

బెంగాల్ బీజేపీ నేత సువేందు అధికారి వ్యాఖ్య

కోల్‌కతా, జూలై 17: ప్రధాని మోదీ ఇచ్చిన 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్' నినాదంపై బెంగాల్ బీజేపీ నేత సువేందు అధికారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇక బెంగాల్‌లో ఆ నినాదం అవసరం లేదని అన్నారు. మైనారిటీ వర్గం మద్దతు ఇవ్వనప్పుడు ఆ నినాదం ఎందుకని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ఓడిందని సువేందు అధికారి పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ అవసరం లేదని, దాని స్థానంలో హమ్ ఉన్‌కే సాథ్ హై హమారా సాథ్ (మాతో ఉన్న వారితో మేముంటాం) పెట్టాలని సూచించారు.

కొత్త క్రిమినల్ చట్టాలపై మమత ప్రభుత్వం సమీక్ష

కోల్‌కతా: ముఖ్యమంత్రి మమత బెనర్జీ నేతృత్వంలోని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన మూడు కొత్త క్రిమినల్ చట్టాలను సమీక్షించేందుకు ఏడుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. మూడు నెలల్లోగా ఈ కమిటీ నివేదికను సమర్పించనున్నది. ఈ మేరకు మంగళవారం నోటిఫికేషన్ జారీ అయ్యింది. కాగా, ఈ కమిటీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్ కోరారు.



కూలీ ఉద్యోగాలకు పోటెత్తిన యువత

ముంబై ఎయిర్‌పోర్టుకు 25 వేల మంది.. దేశంలో నిరుద్యోగ తీవ్రతకు దర్పణం

ముంబై, జూలై 17: దేశంలో నిరుద్యోగ తీవ్రత ఏ స్థాయిలో ఉందో చాటే సంఘటన ముంబై ఎయిర్‌పోర్టులో జరిగింది. ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల లగేజీని లోడింగ్, అన్‌లోడింగ్ చేయడం కోసం లోడర్ ఉద్యోగాలు, ఎయిర్‌పోర్టులో నిర్వహణ పనుల కోసం హెల్పర్ ఉద్యోగాల భర్తీకి ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ ప్రకటన జారీ చేసింది. జీతం రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు మంగళవారం ముంబై ఎయిర్‌పోర్ట్ వద్ద ఉన్న తమ కార్యాలయానికి రావాలని పిలిచింది. దీంతో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత వేలాదిగా ఎయిర్‌పోర్టు వద్దకు పోటెత్తారు. దాదాపు 25 వేల మంది యువత అప్లికేషన్లు, సర్టిఫికెట్లు పట్టుకొని చేరుకున్నారు. గంటల తరబడి అభ్యర్థులు నిల్చున్నారు. ఆహారం, తాగునీరు లేక నిరీక్షించాల్సి వచ్చింది. వివరాలు దరఖాస్తులు ఇవ్వాలని వెల్లడించింది.

నిన్న గుజరాత్‌లో.. నేడు మహారాష్ట్రలో..

ఇటీవల గుజరాత్‌లోని భరూచ్ జిల్లాలోనూ 10 ఉద్యోగాల కోసం దాదాపు 1,800 మంది అభ్యర్థులు తరలిరావడంతో తోపులాట జరిగిన సంఘటన తెలిసిందే. ఈ ఘటనలు జరిగిన రెండు రాష్ట్రాల్లోనూ ఎన్డీఏ ప్రభుత్వాలే ఉండటం గమనార్హం.

మాల్‌లోకి రైతుకు నో ఎంట్రీ



పంచె ధరించిన ఓ రైతుకు బెంగళూరులో అవమానం జరిగింది. కుమారుడితో కలిసి మంగళవారం స్థానిక జీటీ మాల్‌లో సినిమా చూసేందుకు వెళ్లగా.. సెక్యూరిటీ ఆయన్ని నిలిపివేశారు. ప్యాంట్ వేసుకొని వస్తేనే అనుమతిస్తామని చెప్పారు. దీనిపై సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లు తీవ్ర విమర్శలు చేశారు.

న్యాయం కోసం రైతు పొర్లు దండాలు!



కాంతిలాల్ పాటీదార్.. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ వృద్ధ రైతు. తన భూమిని ల్యాండ్ మాఫియా ఆక్రమించిందని, తన భూమి తనకు ఇప్పించాలని అనేక సార్లు అధికారులకు విజ్ఞప్తులు పెట్టుకొన్నాడు. ఆ రైతు మొరను ఏ అధికారీ పట్టించుకోకపోవడంతో.. ఇక చేసేది లేక ఇలా ఏకంగా కలెక్టర్ ఆఫీస్‌లో పొర్లు దండాలు పెడుతూ.. 'నా భూమిని ఆక్రమణదారుల నుంచి విడిపించండి మహాప్రభో' అని వేడుకొన్నాడు. మధ్యప్రదేశ్‌లోని మందసౌర్ జిల్లా కలెక్టరేట్‌లో తాజాగా జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

రాజస్థాన్‌లో మాస్ కాపీయింగ్

ప్రశ్నలకు బోర్డుపై సమాధానాలు రాసిన టీచర్లు

జైపూర్: రాజస్థాన్ స్టేట్ ఓపెన్ స్కూల్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కోట గ్రామంలోని ఓ ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో ఓపెన్ స్కూల్ 10, 12 తరగతుల పరీక్షలు జరుగుతున్నాయి. ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల కోసం ఇక్కడికి వచ్చింది. పాఠశాల గేట్లకు తాళాలు వేసి ఉన్నాయి. దీంతో ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది గోడదూకి ఎక్కి, గదుల్లోకి ప్రవేశించారు. పరీక్షా పత్రంలోని ప్రశ్నలకు జవాబులను ఉపాధ్యాయులు బ్లాక్ బోర్డ్‌పై రాస్తున్నట్టు, దానిని చూసి విద్యార్థులు జవాబు పత్రాల్లో రాస్తున్నట్టు గుర్తించారు. కొందరు విద్యార్థులకు బదులుగా వేరేవారు పరీక్షలు రాస్తున్నట్టు గమనించారు. అంతేకాకుండా, ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ.2,000 చొప్పున ఉపాధ్యాయులు వసూలు చేస్తున్నట్టు విద్యార్థులు చెప్పారు.



ట్రైనీ ఐఏఎస్ పూజా ఖేద్కర్ ఇంటిపైకి బుల్డోజర్

పుణె, జూలై 17: వివాదాస్పద ట్రైనీ ఐఏఎస్ అధికారి పూజా ఖేద్కర్ ఇంటి బయట అక్రమ నిర్మాణాన్ని పుణె మున్సిపల్ అధికారులు బుధవారం బుల్డోజర్‌తో కూల్చివేశారు. ఇంటిబయట ఉన్న ఫుట్‌పాత్‌ను ఆక్రమించి అక్రమంగా కట్టిన నిర్మాణాన్ని తొలగించాలని గతంలో నోటీసులు జారీ చేసిన అధికారులు దానిపై స్పందించకపోవడంతో కూల్చివేశారు. ఇదిలాఉండగా, తనను వేధించారంటూ పుణె కలెక్టర్‌పై పూజా ఫిర్యాదు చేసిన క్రమంలో ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయడానికి పోలీసులు ఆమె ఇంటికి వెళ్లారు. ఆమె కుటుంబసభ్యులకు జారీ చేసిన నోటీసులను కూడా అంటించారు. ఇప్పటికే ఓబీసీ, దివ్యాంగుల కోటాను దుర్వినియోగం చేసినట్టు ఆమెపై ఆరోపణలు రావడంతో ఐఏఎస్ ట్రైనీ శిక్షణను నిలిపివేసిన సంగతి తెలిసిందే.

ప్రపంచ రాజకీయాల్లో భారతీయ నారీశక్తి

- యూకే, అమెరికా, న్యూజిలాండ్, కెనడా వంటి దేశాల్లో చట్టసభలకు ఎన్నిక
- అమెరికా రాజకీయాల్లో కీలకంగా మారిన కమలా హారిస్, ఉషా చిలుకూరి
- యూకే పార్లమెంటులో 15 మంది
- బ్రిటన్ ప్రతిపక్ష నేతగా ప్రీతి పటేల్?



కమలా హారిస్



ఉషా చిలుకూరి



ప్రీతి పటేల్



శివాని రాజా

హైదరాబాద్, జూలై 17: ప్రపంచ రాజకీయ యవనికపై నేడు భారతీయ మూలాలు కలిగిన మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఒకవైపు భారత్‌లో చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కోసం ఇంకా ఎదురుచూస్తున్న మహిళలు విదేశీ రాజకీయాల్లో మాత్రం సత్తా చాటి తమను తాము నిరూపించుకుంటున్నారు. అమెరికా, యూకే, కెనడా, న్యూజిలాండ్, ఇలా అనేక దేశాల్లో భారతీయ మూలాలు కలిగిన మహిళలు ప్రజా మన్ననలు పొంది చట్టసభల్లో అడుగుపెడుతున్నారు. అమెరికాలో జరుగుతున్న ఎన్నికల్లో భారతీయ మూలాలు కలిగిన ఇద్దరు మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. మరోవైపు బ్రిటన్‌లో ప్రతిపక్ష నాయకురాలిగా ఓ బ్రిటిష్ ఇండియన్ ఎన్నికయ్యే అవకాశం ఉంది. ఇలా వివిధ దేశాల్లో వేర్వేరు వృత్తుల్లో ఉంటూ రాజకీయాల్లోకి వచ్చిన భారతీయ మూలాలు కలిగిన స్త్రీలు తమదైన ముద్ర వేస్తున్నారు.

బ్రిటన్ పార్లమెంటులో 15 మంది భారతీయ మహిళలు

ఇటీవల జరిగిన బ్రిటన్ ఎన్నికల్లో 15 మంది భారతీయ మూలాలు ఉన్న మహిళలు కీలకంగా మారారు. ఇటీవల జరిగిన యూకే సాధారణ ఎన్నికల్లో 26 మంది బ్రిటిష్ ఇండియన్లు పార్లమెంటుకు ఎన్నికవగా వీరిలో 15 మంది మహిళలే కావడం విశేషం. గతంలో బ్రిటన్ హోం సెక్రటరీగా పని చేసిన ప్రీతి పటేల్ ఈసారి ప్రతిపక్ష నేత అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ప్రీతి పటేల్ పూర్వీకులు గుజరాత్ నుంచి వలస వెళ్లారు. ఇక, 29 ఏండ్లకే యూకే పార్లమెంటులో అడుగుపెట్టిన శివానీ రాజా సంచలనం సృష్టించారు. ఆమె తల్లిదండ్రులు కూడా గుజరాత్‌కు చెందిన వారు. ఆమె భగవద్గీత మీద ప్రమాణం చేయడం ఇటీవల వార్తల్లో నిలిచింది. ఇక, లేబర్ పార్టీ నుంచి రెండోసారి ఎంపీగా గెలిచిన నదియా విట్టోమ్ కూడా బ్రిటన్ రాజకీయాల్లో కీలకంగా మారారు. 2019 ఎన్నికల్లో ఆమె 23 ఏండ్ల వయస్సులోనే మొదటిసారి పార్లమెంటుకు ఎన్నికై అతి పిన్న వయస్కురాలైన ఎంపీగా చరిత్రకెక్కారు. నదియా తండ్రి పంజాబీ కాగా, తల్లి ఆంగ్లో-ఇండియన్.

కెనడాలో మహిళా మంత్రులుగా..

కెనడా రాజకీయాల్లోనూ భారతీయ మూలాలు కలిగిన మహిళా నేతలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. 2021లో జరిగిన కెనడా పార్లమెంటు ఎన్నికల్లో 17 మంది భారత మూలాలు ఉన్న వారు గెలవగా, వీరిలో ఆరుగురు మహిళలే. వీరిలో అనిత ఇందిరా ఆనంద్ కెనడా క్యాబినెట్ పోస్టుకు ఎంపికైన తొలి హిందూ మహిళగా గుర్తింపు పొందారు. గతంలో ఆమె రక్షణ మంత్రిగా పని చేశారు. మరో ఎంపీ కమల్ ఖేరా ప్రస్తుతం కెనడా మంత్రిగా ఉన్నారు. ఆమె పూర్వీకులు ఢిల్లీకి చెందిన వారు. మరో మహిళా ఎంపీ బర్దిశ్ ఛగ్గర్ కూడా మంత్రిగా పని చేశారు.

అమెరికాలో హారిస్, ఉషా వాన్స్

అమెరికా ఎన్నికల్లో ఇద్దరు భారతీయ మూలాలు కలిగిన మహిళలు కీలకంగా మారారు. డెమొక్రటిక్ పార్టీ తరఫున మరోసారి ఉపాధ్యక్ష పదవికి కమలా హారిస్ పోటీ పడుతున్నారు. రిపబ్లికన్ పార్టీ తరఫున ఈ పదవికి తెలుగు దంపతుల కూతురు ఉషా చిలుకూరి భర్త జేడీ వాన్స్ పోటీ చేస్తున్నారు. తన భర్త గెలుపు కోసం ఉషా తనవంతు సహకారం అందిస్తున్నారు. కాగా, కమలా హారిస్ ఇప్పటికే అమెరికా ఉపాధ్యక్ష పదవిని చేపట్టిన మొదటి మహిళగా, మొదటి బ్లాక్ అమెరికన్‌గా, మొదటి దక్షిణాసియా వ్యక్తిగా రికార్డు సృష్టించారు. మరోవైపు అమెరికా రాజకీయాల్లో నిక్కీ హేలీ కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమె తల్లిదండ్రులు పంజాబ్ నుంచి వలసవెళ్లారు. ఆమె రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీ పడి ఓడిపోయారు. ప్రియాంక రాధాకృష్ణన్ ఎంపీగా ఎన్నికయ్యారు. 2020 నుంచి 2023 వరకు ఆమె మంత్రిగా కూడా పని చేశారు. ఇప్పటికే సింగపూర్ తదితర దేశాల్లోనూ భారతీయ మూలాలు కలిగిన మహిళలు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు.

ఇతర దేశాల్లోనూ..

అమెరికా, కెనడా, యూకే మాత్రమే కాకుండా ఇతర దేశాల్లోనూ భారతీయ మహిళలు రాజకీయంగా రాణిస్తున్నారు. న్యూజిలాండ్‌లో ఆస్ట్రేలియా, సింగ...

ట్రంప్ హత్యకు ఇరాన్ కుట్ర!

కొన్ని వారాల క్రితమే అమెరికాకు నిఘా సమాచారం

వాషింగ్టన్, జూలై 17: అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ హత్యకు ఇరాన్ కుట్ర పన్నిందని నిఘా సమాచారం అమెరికాకు కొన్ని వారాల క్రితమే వచ్చిందని అంతర్జాతీయ మీడియా సంస్థ సీఎన్ఎన్ వెల్లడించింది. అధ్యక్ష ఎన్నికల ప్రచారం నేపథ్యంలో ట్రంప్‌కు ముప్పు పొంచి ఉన్నదని సీక్రెట్ సర్వీస్ వెల్లడించిందని ఓ అధికారి పేర్కొన్నట్టు తెలిపింది. అయితే దీనిపై స్పందించేందుకు వైట్‌హౌస్ నిరాకరించింది. గత వారం ట్రంప్‌పై హత్యాయత్నం చేసిన వ్యక్తికి స్థానిక, విదేశీ సహచరులు లేరని పేర్కొన్నారు. ట్రంప్ హత్యకు కుట్ర పన్నినట్టు వస్తున్న ఆరోపణలను ఇరాన్ ఖండించింది. ట్రంప్‌పై దాడికి తమకు ఎలాంటి సంబంధం లేదని ఆ దేశ ప్రతినిధి నస్సేర్ కనాని తెలిపారు. జనరల్ సులేమాని హత్యలో పాత్రకు సంబంధించి ట్రంప్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనే తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నదని పేర్కొన్నారు.



కొవిడ్ సోకిన పిల్లల్లో వేగంగా డయాబెటిస్ లక్షణాలు

న్యూఢిల్లీ, జూలై 17: పిల్లల్లోగానీ, పెద్దల్లోగానీ టైప్-1 డయాబెటిస్ లక్షణాలు అంత త్వరగా బయటపడవు. అయితే కొవిడ్ సోకిన పిల్లల్లో టైప్-1 డయాబెటిస్ లక్షణాలు వేగంగా బయటపడుతున్నాయని తాజా అధ్యయనం వెల్లడించింది. 'అమెరికన్ మెడికల్ అసోసియేషన్' జర్నల్ నివేదిక ప్రకారం.. విపరీతమైన దాహం, తరుచూ మూత్ర విసర్జన, నీరసం, వంటివి టైప్-1 డయాబెటిస్‌లో ప్రధాన లక్షణాలు. పిల్లల్లో, పెద్దల్లో ఈ లక్షణాలు చాలా ఆలస్యంగా బయటపడుతున్నాయి. కొవిడ్-19 బారినపడ్డ పిల్లల్లో మాత్రం.. ఆటోఇమ్యూన్ డిజార్డర్ టైప్-1 డయాబెటిస్‌ను వెంటనే గుర్తించవచ్చునని పరిశోధకులు చెబుతున్నారు. ఇది 'రోగ నిరోధక వ్యవస్థ' ప్యాంక్రియాస్‌పైనా దాడి చేసే డిజార్డర్ అని అంటున్నారు. రక్త పరీక్షలో ఇన్సులిన్ కణాల తీరును పరిశీలించి టైప్-1 డయాబెటిస్‌ను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చునని అధ్యయనం వివరించింది.

భారత్‌లో ఫేక్ ఈ-చలాన్ స్కామ్

న్యూఢిల్లీ, జూలై 17: వాట్సాప్‌లో ఫేక్ ఈ-చలాన్లు పంపుతూ వియత్నాం హ్యాకర్లు పెద్ద ఎత్తున ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారు. హ్యాకర్ల దాడితో.. భారత్‌లోని 4,400 మొబైల్ ఫోన్లకు మాల్‌వేర్ సోకింది. మోసపూరిత ఆర్థిక లావాదేవీలతో హ్యాకర్లు రూ.16 లక్షలు కొల్లగొట్టారని ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ 'క్లౌడ్‌సెక్' తాజాగా వెల్లడించింది. తొలుత హ్యాకర్లు వాట్సాప్ ద్వారా ఫేక్-ట్రాఫిక్ చలాన్ నోటిఫికేషన్స్ పంపుతారు. వాటిపై క్లిక్ చేయగానే యూజర్ల మొబైల్ ఫోన్లలోకి మాల్‌వేర్ ప్రవేశిస్తుంది. దీంతో ఓటీపీ నంబర్లు సహా అంతా హ్యాకర్లకు తెలిసిపోతున్నది. ఈ-కామర్స్ వెబ్‌సైట్లలో నకిలీ ఆర్డర్లు పెట్టి మోసానికి పాల్పడ్డారని 'క్లౌడ్‌సెక్' తెలిపింది.

పాట బాగుంటే శృంగారం!.. లేదంటే మరణమే!

- ప్రపంచంలోనే ప్రమాదకరమైన ఆడ కప్పలను కనుగొన్న శాస్త్రవేత్తలు
- మగ కప్పలతో శృంగారం కోసం సింగింగ్ కాంపిటీషన్ నిర్వహణ
- గెలిస్తే, సయ్యాట.. లేకుంటే మృత్యుక్రీడ
- ఆస్ట్రేలియా అడవుల్లో గుర్తింపు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): ఆడో ఏపు జాతి. ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరానికి ఉత్తరంగా ఉండే హారింగ్‌టన్ ద్వీపంలోని అడవుల్లో నివసిస్తాయి. ఈ జాతిలోని ఆడ కప్పలు ఆకుపచ్చ రంగులో, మగ కప్పలు బంగారు వర్ణంలో మెరిసిపోతూ ఉంటాయి. మగ కప్పలతో పోలిస్తే, ఆడ కప్పలు మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి. అయితే, బయటకు అంత అందంగా కనిపించే ఆ ఆడ కప్పల చిలిపి వ్యవహారం మాత్రం భయానకంగా ఉంటుంది. అందుకే, ఈ కప్పలను ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైనవిగా యూనివర్సిటీ ఆఫ్ న్యూకాజిల్ పరిశోధకులు అభివర్ణిస్తున్నారు.

ఎందుకు ప్రమాదకరమంటే?

తమ సంతానోత్పత్తిని వృద్ధి చేసుకోవడంలో భాగంగా ఆడ కప్పలు.. మగ కప్పల జత కోసం వెదకడం మొదలుపెడతాయి. తమకు తగ్గ జోడీని ఎంచుకోవడానికి మగ కప్పలకు సింగింగ్ కాంపిటీషన్ నిర్వహిస్తాయి. తమకు నచ్చేవిధంగా మగ కప్పలు గీతాలాపన చేస్తే, వెంటనే శృంగారంలో పాల్గొంటాయి. మగ కప్పల గొంతు నచ్చకపోతే, అప్పటికప్పుడే దాన్ని చంపేసి, నోటితో నమిలి తినేస్తాయి. ఈ మేరకు పరిశోధన నిర్వహించిన శాస్త్రవేత్త జాన్ గౌల్డ్ 'న్యూయార్క్ టైమ్స్'తో పేర్కొన్నారు.

ఎలా కనిపెట్టారంటే?

హారింగ్‌టన్ ద్వీపంలోని అడవుల్లో మూడేండ్ల కిందటే ఈ ఆడ కప్పల జాతిని గుర్తించారు. సంతతి ఎక్కువగా ఉన్నప్పటికీ, మగ కప్పల జనాభా క్రమంగా తగ్గిపోతుండటంతో శాస్త్రవేత్తలు ఈ అంశం పై దీనిపై పరిశోధనలు చేపట్టారు. కొన్ని రోజుల పాటు ఈ కప్పలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలోనే ఈ విషయం బయటపడింది. కాగా మగ కప్పలు కంటే ఆడకప్పలు శరీరం, సగం పెద్దగా ఉండటంతోనే అవి అమాంతం మగ కప్పలను నోటితో మింగేస్తున్నాయని జాన్ గౌల్డ్ వెల్లడించారు. ఆడ కప్పలు సాధారణంగా 2 అంగుళాల వరకు పెరిగితే, ఆడ కప్పలు 2.75 అంగుళాల నుంచి 3 అంగుళాల వరకూ పెరుగుతాయని వివరించారు.



చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు స్ట్రోక్?

బీజింగ్ : చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు స్ట్రోక్ వచ్చిందా? అంటే అవుననే అంటున్నది ఆ దేశ సామాజిక మాధ్యమం. సీసీపీ మూడో ప్లీనరీ సమయంలో ఆయన స్ట్రోక్‌కు గురైనట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతున్నది. మెదడుకు రక్తం సరఫరా చేసే నాళాల్లో పూడికలు ఏర్పడిన ప్పుడు, మెదడులో రక్తస్రావం జరిగినప్పుడు స్ట్రోక్ సంభవిస్తుంది. ఆయనకు స్ట్రోక్ వచ్చిన విషయాన్ని అధికారికంగా నిర్ధారించ లేదు. ఆయనకు స్ట్రోక్ వచ్చినట్టు జెన్నిఫర్ అనే రిపోర్టర్ వెల్లడించారు. 2021లో కూడా జిన్‌పింగ్ సెరిబ్రల్ ఎన్యూరిజంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందారు.

బీహార్‌లో కూలిన మరో వంతెన

పాట్నా: బీహార్‌లో మరో వంతెన కుప్పకూలింది. దీంతో ఒక నెల వ్యవధిలో కూలిన వంతెనల సంఖ్య 15కు పెరిగింది. తాజాగా, కోసి నది వరదల కారణంగా అరారియా జిల్లాలోని చిన్న వంతెన కూలిపోయింది. 2017లో గ్రామీణాభివృద్ధి పథకం కింద రూ.1.25 కోట్లతో దీనిని నిర్మించారు. ఇది బీటలువారినట్టు అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోలేదని అమ్హారా పంచాయతీ గ్రామస్థులు తెలిపారు. ఇది కూలిపోవడంతో అనేక గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందిపడుతున్నారు.

'మహా' డిప్యూటీ సీఎంలకు తప్పిన ప్రమాదం

ప్రతికూల వాతావరణంతో దారితప్పిన హెలికాప్టర్

ముంబై: మహారాష్ట్ర డిప్యూటీ సీఎంలు అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్ ఇద్దరూ త్రుటిలో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. బుధవారం ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు నాగ్‌పూర్ నుంచి గడ్చిరోలి వెళుతుండగా.. వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ప్రతికూల వాతావరణంలో చిక్కుకొని దారి తప్పింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో హెలికాప్టర్ సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. హెలికాప్టర్‌లో వారితో పాటు రాష్ట్ర మంత్రి ఉదయ్ సామంత్ కూడా ఉన్నారు. 'రుతుపవన మేఘాలు ఒక్కసారిగా కమ్ముకో వడంతో హెలికాప్టర్ దారి తప్పింది. ఆ సమయంలో నేనెంతో భయపడ్డా'నని అజిత్ పవార్ అన్నారు.

'ఏడాదికి రెండుసార్లు' పరీక్షలపై డైలమా

- విస్తృత సంప్రదింపుల్లో సీబీఎస్‌ఈ
- సెమిస్టర్ విధానం మరో ఆప్షన్
- 10, 12 తరగతుల బోర్డు పరీక్షలపై తర్జన భర్జన



న్యూఢిల్లీ, జూలై 17: 2025-26 విద్యా సంవత్సరం నుంచి 10, 12వ తరగతుల బోర్డు పరీక్షలను ఏడాదికి రెండుసార్లు నిర్వహించే విషయంలో సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్‌ఈ) డైలమాలో ఉన్నట్టు కనిపిస్తున్నది. ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నది. మరోవైపు సెమిస్టర్ విధానంలో పరీక్ష నిర్వహణ ఆప్షన్ కూడా సీబీఎస్‌ఈ ముందున్నది. దీనిపై విస్తృత సంప్రదింపులు జరుగుతున్నాయని, ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలను ఎప్పుడు, ఏ విధానంలో నిర్వహించాలనే దానిపై ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.


ప్రస్తుతం 10, 12 తరగతుల బోర్డు పరీక్షలను ఫిబ్రవరి-మార్చిలో నిర్వహిస్తున్నారు. కాగా, బోర్డు పరీక్షలను ఏడాదికి రెండుసార్లు నిర్వహించాలని కొత్త జాతీయ కరికులం ఫ్రేమ్‌వర్క్(ఎన్‌సీఎఫ్) సిఫారసులో ఉన్నది. రెండు సార్లు పరీక్షలను ఎప్పుడు నిర్వహించాలనే దానిపై సీబీఎస్‌ఈ ముందు జనవరి-ఫిబ్రవరి, మార్చి-ఏప్రిల్, జూన్ ఆప్షన్లు ఉన్నాయి. విద్యా సంవత్సరం రూపకల్పన విధానం, పోటీ పరీక్షల షెడ్యూల్, సీబీఎస్‌ఈ పాఠశాలలు దేశంతోపాటు విదేశాల్లోనూ ఉండటం దృష్ట్యా సెమిస్టర్ విధానం అంతర్జాతీయమైనదిగా కనిపించడం లేదని అధికారి ఒకరు పేర్కొన్నారు.

ఒక్కసారి నిర్వహణకే భారీ కసరత్తు

ప్రస్తుతం ఉన్న పరీక్షా విధానంలో 10, 12వ తరగతి బోర్డు పరీక్షల నిర్వహణకు 1508 పైగా సబ్జెక్టుల పేపర్లను సిద్ధం చేయాల్సి ఉంటుంది. సీబీఎస్‌ఈకి కేంద్ర విద్యా శాఖకు వెల్లడించింది. విద్యార్థుల జాబితా నుంచి సెంటర్ నోటిఫికేషన్లు, రోల్ నంబర్ల విడుదల, ప్రాక్టికల్స్ నిర్వహణ, థియరీ పరీక్షలు, ఫలితాల ప్రకటన, వెరిఫికేషన్, రీవాల్యుయేషన్ వంటి మొత్తం ప్రక్రియ కనీసంగా 310 రోజులు సాగుతుందని, రెండు పరీక్షలు నిర్వహించాలంటే కనీసం 55 రోజుల సమయం పడుతుందని తెలిపింది. ఈ నేపథ్యంలో రెండో రౌండ్ పరీక్షలకు ఇంతటి భారీ కసరత్తు అవసరం, ఎలా చేయాలనేది ప్రస్తుతం సీబీఎస్‌ఈకి సవాల్‌గా మారింది. ఫిబ్రవరికంటే ముందు బోర్డు పరీక్షలు నిర్వహించడం కష్టమని, కొన్ని రాష్ట్రాల్లో అప్పుడు విపరీతమైన మంచు కాలం ఉంటుందని అధికారి ఒకరు పేర్కొన్నారు.

పిల్లలకు వ్యాక్సిన్లలో భారత్ వెనుకబాటు

న్యూఢిల్లీ, జూలై 17: ఇతర ప్రపంచ దేశాలతో పోలిస్తే పిల్లలకు వ్యాక్సినేషన్ విషయంలో భారత్ చాలా వెనుకబడి ఉన్నదని డబ్ల్యూహెచ్‌వో, యూనిసెఫ్ తాజా నివేదిక వెల్లడించింది. రెండు నెలల వయసులో ఇచ్చే డీటీపీ(డిప్తీరియా, టెటానస్, పెర్టుసిస్) మొదటి డోస్ మిస్ అయిన చిన్నారుల సంఖ్య ప్రపంచవ్యాప్తంగా 2022లో దాదాపు 1.39 కోట్ల మంది ఉండగా.. 2023కు ఆ సంఖ్య 1.45 లక్షలకు పెరిగిందని తెలిపింది.



'ఇన్సూరెన్స్' మాదిరిగా సీబీఐ అరెస్ట్ చేసింది: కేజ్రీవాల్

న్యూఢిల్లీ: మద్యం పాలసీ కేసులో ఎట్టి పరిస్థితుల్లోనూ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను జైల్లో ఉంచాలనే ఉద్దేశంతోనే సీబీఐ ఆయనను అరెస్టు చేసిందని ఆయన తరఫు న్యాయవాది ఆరోపించారు. సీబీఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతో పాటు మధ్యంతర బెయిల్ కోరుతూ సీఎం కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఆయన తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. ఈడీ కేసులో కేజ్రీవాల్ బయటకు వస్తారేమోనన్న భయంతోనే ముందస్తుగా ఇన్సూరెన్స్ మాదిరిగా అరెస్టు చేసిందని ఆరోపించారు. అయితే ఈ వాదనను సీబీఐ కొట్టిపారేసింది. ఇరువైపులా వాదనలు విన్న కోర్టు.. తీర్పును వాయిదా వేసింది.

ఇన్‌స్టాగ్రామ్‌లో విడాకులిచ్చిన దుబాయ్ యువరాణి



న్యూఢిల్లీ: దుబాయ్ యువరాణి షైకా మహ్రా మొహమ్మద్ రషీద్ అల్ మక్తూమ్ తీసుకున్న ఓ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా సంచలనమైంది. భర్త షేక్ మనా బిన్ మొహమ్మద్ బిన్ రషీద్ బిన్ మనా అల్ మక్తూమ్‌కు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా విడాకులు ఇచ్చారు. రెండు నెలల క్రితమే ఈ దంపతులు తొలి బిడ్డకు జన్మనిచ్చారు. అంతలోనే ఈ యువరాణి ఈ నిర్ణయం తీసుకోవడం, షైకా దానిని సోషల్ మీడియా ద్వారా ప్రకటించడం చర్చనీయాంశమైంది. "డియర్ హస్బెండ్.. మీరు ఇతరుల సహచర్యాన్ని కోరుకోవడంతో నేను విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నా. నేను మీకు విడాకులు ఇస్తున్నా.. నేను మీకు విడాకులు ఇస్తున్నా.. నేను మీకు విడాకులు ఇస్తున్నా. టేక్ కేర్. మీ మాజీ భార్య" అని షైకా మహ్రా తలాక్ చెబుతూ ఇన్‌స్టాలో పోస్టు చేశారు. ఆ వెంటనే ఈ వార్త వైరల్ అయింది. షేక్ మనాకు నిరుడు మేలోనే వివాహమైంది. రెండు నెలల క్రితమే ఓ పాపకు వీరు తల్లిదండ్రులయ్యారు. షైకా మహ్రా దుబాయ్ పాలకుడు, యూఏఈ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ కుమార్తె.

మహిళా ఉద్యోగార్థులకు గర్భ నిర్ధారణ పరీక్షలు

- పలు చైనా కంపెనీల నిర్వాకం
- ప్రభుత్వం చట్టపరమైన చర్యలు!

బీజింగ్, జూలై 17: ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న మహిళలకు చైనా కంపెనీలు గర్భనిర్ధారణ పరీక్షలు చేయిస్తున్నాయి. ఇందులో పాజిటివ్ వస్తే ఉద్యోగం ఇవ్వేందుకు నిరాకరిస్తున్నాయి. దుబాయి బ్లూమ్‌బర్గ్ కథనం ప్రకారం.. అక్కడ అనేక కంపెనీలపై ఇలాంటి ఆరోపణలు రాగా, ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. తూర్పు చైనాలోని నాన్‌టోంగ్ పట్టణంలో 16 కంపెనీలపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్టు తెలిపింది. నియామకాలు పొందిన 168 మంది మహిళలు, ముందస్తు ఫిజికల్ టెస్టులు చేసుకున్నట్టు ప్రాసిక్యూటర్లు గుర్తించారు. దర్యాప్తులో బాధ్యులు కంపెనీలు, ప్రధాన దవాఖానలు, ఒక మెడికల్ ఎగ్జామ్ సెంటర్ ఈ పరీక్షల్లో భాగస్వాములు అయ్యాయి. ఫ్యామిలీ ప్లానింగ్ లేదా యువతుల పెళ్లిళ్లు ఆలస్యమవుతాయని ఉద్దేశిస్తున్నా, గర్భంతో ఉన్నా.. అలాంటి మహిళలను ఉద్యోగాల్లోకి తీసుకోవడానికి చైనాలోని పలు కంపెనీలు వెనుకంజ వేస్తున్నాయి. వారికి ఉద్యోగ గుర్తింపు కూడా ఉండటం లేదు. అయితే ఇలా చేయడం చైనా చట్టాల ప్రకారం నేరం. గర్భిణిలకు కూడా ఉన్న హక్కులను పట్ల వివక్ష చూపుతున్నారు.

12 మంది నక్సల్స్ మృతి

మొదటిపేజీ తరువాయి...

మావోయిస్టుల ప్రచారం నిర్వహిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు భద్రతా దళాలు గాలింపు చేపట్టగా వారికి మావోయిస్టులు తారసపడి కాల్పులు జరిపారు. సుమారు ఐదు గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన ఎదురుకాల్పుల్లో ఎస్‌ఐ సతీశ్ పాటిల్, మరో ఇద్దరు జవాన్లు గాయపడగా వారిని హెలికాప్టర్‌లో తరలించారు. కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో 12 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. మూడు ఏకే-47లు, రెండు ఇన్సాస్‌లు, ఒక కార్బైన్, ఒక ఎస్‌ఎల్‌ఆర్, ఇతర వస్తు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో తిప్పాగఢ్ దళానికి చెందిన డీవీసీఎం లక్ష్మణ్ ఆత్రం, విశాల్ ఆత్రం ఉన్నట్టు పోలీసులు ప్రకటించారు. ఈ ఆపరేషన్ గురించి ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ గడ్చిరోలి పోలీసు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు తనకు ఎస్పీ, ఐజీలు సమాచారం ఇచ్చారని వెల్లడించారు. ఐజీపీలో సందీప్ ఐజీ ఆధ్వర్యంలో ఆపరేషన్ జరిగిందని చెప్పారు. గడ్చిరోలి పోలీసులను అభినందించారు. వారికి 51 లక్షల రివార్డును ప్రకటించారు.



భారత్‌కు చేరుకున్న ఛత్రపతి శివాజీ 'వ్యాఘ్ నఖ్'

19 నుంచి బహిరంగ ప్రదర్శన

ముంబై : ఛత్రపతి శివాజీ వినియోగించిన వ్యాఘ్ నఖ్ (పులిపంజా ఆకారంలో ఉండే ఆయుధం) భారత్‌కు వచ్చేసింది. లండన్ మ్యూజియం నుంచి బుధవారం తీసుకువచ్చినట్టు కేంద్ర సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి సుధీర్ ముంగంటివార్ తెలిపారు. ఈ వ్యాఘ్ నఖ్‌ను ఈ నెల 19 నుంచి మ్యూజియంలో ఏడు నెలల పాటు ప్రదర్శనకు ఉంచనున్నట్టు ఆయన చెప్పారు. 1659లో సతారా యుద్ధంలో వ్యాఘ్ నఖ్ ఆయుధంతోనే బీజాపూర్ సుల్తాన్ అఫ్జల్‌ఖాన్‌ను శివాజీ మట్టుబెట్టారు. వ్యాఘ్ నఖ్‌ను మహారాష్ట్రకు తీసుకురావడానికి 14.08 లక్షలు మాత్రమే వ్యయం చేసినట్టు సుధీర్ చెప్పారు.

7 రోజుల్లో 7 ప్రపంచ వింతల సందర్శన

ఈజిప్టువాసి గిన్నిస్ రికార్డు

న్యూఢిల్లీ: ప్రపంచంలో కొత్తగా గుర్తింపు పొందిన ఏడు వింత ప్రదేశాలు, కట్టడాలను ఓ ఈజిప్షియన్ ఏడు రోజుల్లో సందర్శించి, గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ని సొంతం చేసుకున్నారు. ఆయన యాత్రకు సంబంధించిన అంశాలతో ఓ వీడియోను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. సాహస యాత్రను విజయవంతంగా పూర్తి చేసిన మాగ్డీ ఐస్సా (45) మాట్లాడుతూ, 6 రోజుల, 11 గంటల, 52 నిమిషాల్లో ఈ రికార్డును సృష్టించానని చెప్పారు. గ్రేట్ వాల్ ఆఫ్ చైనాతో యాత్ర ప్రారంభమైందని, ఆ తర్వాత తాజ్ మహల్, పురాతన నగరం పెట్రా, కొలోసియం, క్రైస్ట్ ది రిడీమర్, పెరూలోని మచ్చు పిచ్చులను సందర్శించానన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను మాత్రమే ఉపయోగించుకున్నట్టు తెలిపారు.

ప్రజాప్రయోజనాల కోసం చేసే స్టింగ్ ఆపరేషన్లు చట్టబద్ధమే

కేరళ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

కొచ్చి: ప్రజా ప్రయోజనాల కోసం మీడియా సంస్థలు చేసే స్టింగ్ ఆపరేషన్లు చట్టబద్ధమేనని కేరళ హైకోర్టు వ్యాఖ్యానించింది. ఎవరైనా వ్యక్తిని లక్ష్యంగా చేసుకొని అవమానించడానికి దురుద్దేశంతో చేసే స్టింగ్ ఆపరేషన్లకు చట్టం మద్దతు ఉండదని స్పష్టం చేసింది. నిజాన్ని వెలికితీసి, ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో స్టింగ్ ఆపరేషన్ చేస్తే విచారణ నుంచి మినహాయింపు ఉంటుందని కోర్టు పేర్కొన్నది. 2013లో సోలార్ కుంభకోణం కేసులో ఇద్దరు రిపోర్టర్లు పతనంతిట్ట జిల్లా జైలుకు వెళ్లి నిందితుని స్టేట్‌మెంట్‌ను దాటుగా రికార్డు చేశారు. దీంతో వారిపై క్రిమినల్ చట్టం కింద కేసు నమోదైంది. ఈ కేసును కొట్టేసిన కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీవీ కున్హికృష్ణన్ పై వ్యాఖ్యలు చేశారు. పాలకుల్లో జవాబుదారితనం తీసుకురావడం, అధికార దుర్వినియోగం, తప్పులు చేయకుండా చూసే బాధ్యత ఫోర్త్ ఎస్టేట్‌కు ఉంటుందని న్యాయమూర్తి అన్నారు.

వాణిజ్య

చిన్న షేర్లు.. పెద్ద లాభాలు

ఈ ఏడాది 30 శాతం ఎగిసిన బీఎస్‌ఈ మిడ్‌క్యాప్

27 శాతం ఎగబాకిన స్మాల్‌క్యాప్ సూచీ



న్యూఢిల్లీ, జూలై 17: దేశీయ స్టాక్ మార్కెట్లలో పెద్ద షేర్ల కంటే.. చిన్న షేర్లే ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా మదుపరులకు ఎక్కువగా లాభాలను పంచినవి స్మాల్, మిడ్ స్టాక్స్ మరి. జనవరి మొదలు ఈ నెల 16దాకా స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్‌ఈ) మిడ్‌క్యాప్ సూచీ 10,984.72 పాయింట్లు లేదా 29.81 శాతం ఎగిసింది. అలాగే స్మాల్‌క్యాప్ సూచీ 11,628.13 పాయింట్లు లేదా 27.24 శాతం ఎగబాకింది. ఇదే సమయంలో లార్జ్‌క్యాప్ ఇండెక్స్‌గా పరిగణించే సెన్సెక్స్ 8,476.29 పాయింట్లు లేదా 11.73 శాతమే పెరిగింది.

ఇదీ సంగతి..

మ్యూచువల్ ఫండ్స్, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పీఎంఎస్), ప్రత్యక్ష పెట్టుబడుల ద్వారా మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీల్లోకి పెద్ద ఎత్తున దేశీయ మదుపరుల నుంచి నగదు మొత్తాలు రావడమే ఈ లాభాలకు కారణమని స్టాక్ మార్కెట్ నిపుణులు ఈ ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. పెద్ద షేర్లండే సెన్సెక్స్ కూడా బాగానే పెరుగుతుం పెట్టిందని, అయితే విదేశీ సంస్థాగత మదుపరుల (ఎఫ్‌ఐఐ) అమ్మకాలు ప్రభావితం చేశాయని స్వస్తికా ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ ఎండీ సునీల్ న్యాతి అన్నారు. మంగళవారం బీఎస్‌ఈ సెన్సెక్స్ రికార్డు స్థాయిలో 80,898.30 వద్ద ముగిసింది. అలాగే మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా మునుపెన్నడూ లేనివిధంగా 48,175.21 వద్ద, 54,617.75 వద్ద నిలిచాయి.

ఎల్ఐసీ షేర్లు 79 శాతం వృద్ధి

ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) షేర్ విలువ.. గడిచిన ఏడాది కాలంలో 79 శాతం పుంజుకున్నది. గత ఏడాది జూలై 18న బీఎస్‌ఈలో రూ.620గా ఉన్న ఎల్ఐసీ షేర్.. మంగళవారం (ఈ జూలై 16) రూ.1,109.15 వద్ద స్థిరపడింది. రూ.489.15 పెరిగినట్టైంది. ప్రత్యర్థి సంస్థలు హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ షేర్లతో పోల్చితే చాలా ఎక్కువగా తమ ఇన్వెస్టర్లకు ఎల్ఐసీ లాభాలను పంచడం విశేషం. ఇక హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ షేర్ విలువ నిరుడు ఇదే సమయంలో రూ.666.55 వద్ద ఉంటే.. ఇప్పుడు రూ.646.55 వద్ద ఉన్నది. రూ.20 తగ్గింది. అలాగే ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ షేర్ విలువ 12 శాతమే పెరిగింది. గత ఏడాది జూలై 18న రూ.582గా ఉన్నది. ప్రస్తుతం రూ.654.10 వద్ద ముగిసింది. మరో ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎస్బీఐ లైఫ్ కూడా ఎల్ఐసీతో దూసుకుపోలేకపోయింది. గడిచిన ఏడాది కాలంలో రూ.1,314 నుంచి రూ.1,621.20 వరకే పెరిగింది. ఇన్వెస్టర్లకు 23 శాతం రాబడులే అందించింది.

కలిసొచ్చిన బుల్ రన్

వరుస లాభాల్లో స్టాక్ మార్కెట్లు పరుగులు పెట్టడం.. బ్లూచిప్ షేర్లతోపాటు, చిన్న-మధ్యతరహా సంస్థల షేర్లకూ కలిసొచ్చిందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అమెరికాసహా, ఎన్నో దేశాల స్టాక్ మార్కెట్లు లాభాల్లో నడుస్తుండటాన్ని వారిక్కడ గుర్తుచేస్తున్నారు. ఈ ఉత్సాహం భారతీయ స్టాక్ మార్కెట్లలోనూ కనిపిస్తున్నది. దీనికితోడు దేశీయ మదుపరుల వద్ద సమృద్ధిగా ఉన్న నగదు నిల్వలు, భారత ఆర్థిక వ్యవస్థకున్న బలమైన మూలాలు లాభించాయని వారు చెప్తున్నారు. కాగా, ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరి-జూన్)లో పెట్టుబడుల ఉపసంహరణలకే పెద్దపీట వేసిన ఎఫ్‌ఐఐలు.. ద్వితీయార్ధం (జూలై-డిసెంబర్)లో మళ్లీ షేర్ల కొనుగోళ్లకు ఆసక్తి కనబరుస్తున్నట్టు అంచనాలున్నాయని నిపుణులు చెప్తుండటం గమనార్హం. దీంతో ఇకపై ఈ ఏడాది సెన్సెక్స్ షేర్లు ఇంకా పుంజుకుంటాయని అంటున్నారు.



బుధవారం సనోఫీ జీసీసీ సెంటర్‌ను ఆ సంస్థ ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభిస్తున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్‌లో సనోఫీ జీసీసీ విస్తరణ

ఆరేండ్లలో రూ.3,600 కోట్ల పెట్టుబడి పెట్టనున్న సంస్థ

హైదరాబాద్, జూలై 17: అంతర్జాతీయ హెల్త్‌కేర్ సేవల సంస్థ సనోఫీ ఇండియా హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాసిటీ సెంటర్‌ను మరింత విస్తరించనున్నట్టు ప్రకటించింది. వచ్చే ఆరేండ్లలో 400 మిలియన్ యూరోలు(రూ.3,600 కోట్లు) నిధులతో ఈ సెంటర్‌ను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దనున్నట్టు కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మేడిలెన్ రోచ్ తెలిపారు. దీంతో హైదరాబాద్ సెంటర్ అంతర్జాతీయ హబ్‌లో ఇదే అతిపెద్దదవ్వే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఈ విస్తరణతో కొత్తగా 2,600 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ప్రస్తుతం ఈ సెంటర్‌లో వెయ్యి మంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ నూతన పెట్టుబడులను కొత్తగా కంపెనీలను కొనుగోలు చేయడానికి, నూతన ఆవిష్కరణలు జరిపేందుకు వినియోగించనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..ప్రపంచ ఫార్మాస్యూటికల్ రంగంలో తెలంగాణ ప్రాముఖ్యత అంతకంతకు పెరుగుతున్నదని, హైదరాబాద్‌లో సనోఫీ జీసీసీ సెంటర్‌ను విస్తరించడం ఇదొక మైలురాయి వంటిదని పేర్కొన్నారు. హైదరాబాద్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిలో 50 శాతం మంది మహిళలే, ఫార్మాస్యూటికల్స్ సైన్స్‌లో మాస్టర్ చేసిన వారు ఉన్నారు. అలాగే 10 శాతం మంది వైద్యులు కాగా, 20 శాతం మంది పీహెచ్‌డీ నిపుణులు.

విభోర్ ప్లాంట్ సామర్థ్యం రెట్టింపు

హైదరాబాద్, జూలై 17: మహారాష్ట్రలోని సినార్‌లో ఉన్న ప్లాంట్ సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తున్నట్టు విభోర్ స్టీల్ ట్యూబ్స్ ప్రకటించింది. ఈ యూనిట్లో కొత్తగా జీఐ(గాల్వనైజింగ్ ఐరన్) యూనిట్‌ను ప్రారంభించడం వల్లనే ఈ ప్లాంట్ కెపాసిటీ 24 వేల టన్నుల నుంచి 48 వేల టన్నులకు చేరుకున్నదని కంపెనీ ఎండీ విజయ్ కౌశిక్ తెలిపారు. ఈ ప్లాంట్ సామర్థ్యం రెట్టింపు చేయడంతో పెరుగుతున్న డిమాండ్‌ను అందిపుచ్చుకోవడానికి వీలు పడనున్నదని, భవిష్యత్తులో ఈ యూనిట్ స్టీల్ ట్యూబ్స్, పైపుల ఉత్పత్తిలో కేంద్ర బిందువుగా మారుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. హర్యానా కేంద్రంగా సేవలు అందిస్తున్న మీసేటీఐఎల్ లేదా వ్యాపారం మహారాష్ట్రలో, తెలంగాణలో ప్లాంట్లు ఉన్నాయి. ఈ రెండు యూనిట్లతో ఏటా 2.21 లక్షల టన్నులను ఉత్పత్తి చేస్తున్నది. అలాగే ఒడిశాలో ఏర్పాటు చేయతలపెట్టిన ప్లాంట్ అందుబాటులోకి వస్తే మొత్తం సామర్థ్యం 3.41 లక్షల టన్నులకు చేరుకోనున్నది.



రాయల్ ఎన్‌ఫీల్డ్ సరికొత్త గెరిల్లా 450 బైక్‌ను పరిచయం చేసింది. బీని ఎక్స్‌షోరూం ప్రారంభ ధర రూ. 2.39 లక్షలు. ఐదు కలర్లు, మూడు వేరియంట్లలో లభించనున్న ఈ మోటర్‌సైకిల్ బుకింగ్ అమ్మకాలు దేశీయంగా ఆగస్టు 1 నుంచి మొదలవుతాయి.

ఎల్‌టీఐమైండ్‌ట్రీ ప్రాఫిట్ డౌన్

ముంబై, జూలై 17: దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఎల్‌టీఐమైండ్‌ట్రీ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను సంస్థకు రూ.1,135 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన లాభంతో పోలిస్తే 1.5 శాతం తగ్గినట్టు పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 5 శాతం ఎగబాకి రూ.9,142.6 కోట్లకు చేరుకున్నది. ఈ సందర్భంగా కంపెనీ ఎండీ, సీఈవో దేబాశిష్ చటర్జీ మాట్లాడుతూ..గత త్రైమాసికంలో 1.4 బిలియన్ డాలర్ల విలువైన నూతన ఆర్డర్లు లభించాయి. ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు, వరుస త్రైమాసికంలో ఆదాయంతో పోలిస్తే 2.8 శాతం వృద్ధి నమోదైందన్నారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, బీమా రంగాల నుంచి వచ్చే ఆదాయం తగ్గుముఖం పట్టడం వల్లనే లాభాల్లో గండిపడిందని పేర్కొంది. కొత్తగా 1,400 మంది ఫ్రెషర్లు చేరినప్పటికీ మొత్తం ఉద్యోగులు 82,738 నుంచి 81,934కి తగ్గారు.

బడ్జెట్‌లో పన్నులు తగ్గాలి

దేశంలోని 56 శాతం మందిది ఇదే మాట

ఉపాధి కల్పనకు పెద్దపీట వేయాలన్న అభిప్రాయాలు ● ఓ తాజా సర్వేలో వెల్లడి




న్యూఢిల్లీ, జూలై 17: ద్రవ్యోల్బణం విజృంభిస్తున్న నేపథ్యంలో దేశంలో చాలామంది రాబోయే బడ్జెట్‌లో ఆదాయ పన్ను (ఐటీ) కోతల్ని ఆశిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను ఈ నెల 23 (మంగళవారం) లోక్‌సభలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న సమయం తెలిసిందే. ఈ క్రమంలో జరిగిన ఓ సర్వేలో ఏకంగా 56 శాతం మంది ఆదాయ పన్నుల భారం నుంచి ఉపశమనాన్ని కోరుకుంటున్నట్టు తేలింది. నిజానికి ఇప్పటికే భారతీయ వ్యాపార, పారిశ్రామిక వర్గాలు సైతం ఐటీ అంశాన్ని మోదీ సర్కారు దృష్టికి తీసుకెళ్లాయి. మార్కెట్‌లో వినిమయ సామర్థ్యం, కొనుగోలు శక్తి పెరగడానికి పన్ను కోతలు దోహదం చేస్తాయని, జనాల చేతుల్లో మరింత నగదు ఉండేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆర్థిక మంత్రిని కోరాయి.

నిరుద్యోగ సమస్యపై..

ఈసారి బడ్జెట్‌లో నిరుద్యోగ సమస్య పరిష్కారం దిశగా కూడా అడుగులు వేయాలని 37 శాతం మంది కోరుకుంటుండటం గమనార్హం. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తగ్గిపోయాన్నాయి. వాటిని పెంచడంపై బడ్జెట్ దృష్టిపెడితే బాగుంటుందని ఎకనామిక్ టైమ్స్ ఇన్ఫోర్మేషన్‌తో నిర్వహించిన ఈ సర్వేలో అభిప్రాయపడ్డారు. అయితే గత రెండు దఫాల్లో మోదీ సర్కారుకు ఎదురైన ఇబ్బందులు వంటివే ఈసారి పోల్చితే ఈ దఫా కేంద్రంలో సొంత బలం లేకపోవడం, మిత్రపక్షాల మద్దతుతో గద్దెనెక్కారు. దీంతో ఈ బడ్జెట్‌లో ఇతర పార్టీల అభిప్రాయాలూ బీజేపీ గౌరవించాల్సి వస్తున్నది. కాబట్టి పెద్దగా బడ్జెట్‌పై ఆశలు పెట్టుకోవద్దన్న అంచ నాలా వినిపిస్తున్నాయి. గతంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పన్నుల తగ్గింపులను ఇక ఇవ్వాలని చేసిన యోచనలు గుర్తున్నాయి. ట్యాక్స్ పేయర్లు తమకు ఏదో లాభం కలగాలని కొత్త, పాత పన్ను విధానాలను ఎంచుకోవాలని సూచించారు.

సుంకాలను హేతుబద్ధం చేయాలి

బడ్జెట్‌లో కస్టమ్స్ సుంకాలను ప్రభుత్వం



హేతుబద్ధం చేయాలని ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) కోరింది. ఇది దేశంలో ఉక్కు, సోలార్ బ్యాటరీ, అల్యూమినియం, లిథియం సెల్స్ తయారీకి ఉపయోగపడుతుందని ఐసీసీ అధ్యక్షుడు అమేయ ప్రభు అన్నారు. విదేశాల నుంచి దేశంలోకి దిగుమతి అవుతున్న ఆయా ముడి సరుకులపై సుంకాల భారంగా పరిణమించిందన్నారు. ఇదిలావుంటే తయారీ రంగంలో కొత్త కంపెనీల కోసం గతంలో ప్రకటించిన రాయితీల పన్ను విధానాన్ని పొడిగించాలని ట్యాక్స్ కన్సల్టెన్సీ సంస్థ డెలాయిట్ అంటున్నది.

• ఐదు నెలలుగా జీతాలేవీ?



పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా నందిపేటలో బలమ్మ విగ్రహం వద్ద గుత్ప, అలీసాగర్ లిఫ్ట్ నిర్వహణ కాంట్రాక్ట్ కార్మికులు బుధవారం ధర్నాకు దిగారు. వేలాది ఎకరాలకు సాగునీరందించే ఎత్తిపోతల పథకాల్లో పనిచేసే తమకు ఐదు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే జీతాల బకాయిలు విడుదల చేయాలని, తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. - నందిపేట్

జలదోపిడీపై నిలదీత



సీతారామ ప్రాజెక్టు నీటిని మైదాన ప్రాంతాలకు తీసుకెళ్లి ఏజెన్సీ ప్రాంతాలకు అన్యాయం చేస్తారా? అంటూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గిరిజనులు బుధవారం నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బద్దుతండాలో స్థానికులు 'మొదట ఏజెన్సీ ప్రాంతాలకే గోదావరి నీళ్లు ఇవ్వాలి' అనే కరపత్రాలను ప్రదర్శించారు. ముగ్గురు మంత్రులున్నా 'కోయజాతి'కి అన్యాయం చేస్తారా? అని మండిపడ్డారు. - టేకులపల్లి

బస్సు సర్వీసు కోసం నిరసన



తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసును పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలం రామచంద్రునిపేట పంచాయతీ పాతతొగ్గూడెంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామస్థులు నిరసన తెలిపారు. తమకు ఎంతో ఉపయోగకరంగా ఉండే 'బోడు' బస్సును తిరిగి ప్రారంభించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. - టేకులపల్లి

సింగరేణి ఓసీ గనుల్లోకి భారీగా చేరిన నీరు

రూ.కోటి వరకు నష్టం

భూపాలపల్లి రూరల్, జూలై 17 : జయశంకర్ భూపాలపల్లి జిల్లావ్యాప్తంగా మంగళవారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో సింగరేణి ఉపరితల (ఓసీ) బొగ్గు గనుల్లో భారీగా నీరు, మట్టి చేరి ఉత్పత్తికి అంతరాయం కలిగినట్టు అధికారులు తెలిపారు. భూపాలపల్లి ఓసీ-2, 3 గనుల్లో 6 వేల టన్నులు, తాడిచర్ల ఓసీలో 4 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగిందని చెప్పారు. సింగరేణికి దాదాపు రూ.కోటి వరకు నష్టం వాటిల్లిందని వారు పేర్కొన్నారు.

వైద్యశాఖలో సీనియార్టీ లొల్లి?

- జాబితా తప్పుల తడకగా ఉన్నదని ఆరోపణలు
- నేటి నుంచి 'ఫిజికల్ కౌన్సెలింగ్'
- సీనియార్టీని చెక్ చేస్తారా?



హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): వైద్యశాఖలో గురువారం నుంచి బదిలీలు ప్రారంభం కానున్నాయి. ఆన్‌లైన్ అలాట్‌మెంట్ కాకుండా.. ఫిజికల్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. అయితే ఇప్పటివరకు ప్రకటించిన సీనియార్టీ జాబితాపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పబ్లిక్ హెల్త్ విభాగంలో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచిన సీనియార్టీ జాబితా పూర్తిగా తప్పులతడకగా ఉన్నదని కొన్నిరోజులుగా నర్సులు డీపీహెచ్ ఆఫీస్ ముందు ఆందోళన చేస్తున్నారు. పేర్లు, సీనియార్టీ, సర్వీస్ వంటి వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెప్తున్నారు. సగం జాబితా తప్పుల తడకగా ఉన్నదని ఆరోపిస్తున్నారు. వాస్తవానికి సీనియార్టీ జాబితా ప్రకటించిన మొదటిరోజే భారీ స్థాయిలో తప్పులు దొర్లాయని నర్సులు చెప్తున్నారు. కొందరికి పదేండ్లు అదనంగా సర్వీస్‌లో ఉన్నట్టు పడిందని అంటున్నారు. దీనిపై డీపీహెచ్ కార్యాలయం ముందు నిరసన తెలుపగా.. ఆ జాబితాను మార్చారని, కానీ రెండోసారి ప్రకటించిన జాబితాలోనూ అదే పునరావృతం అయ్యిందని తెలిపారు. మళ్లీ విమర్శలు రావడంతో మూడోసారి కూడా సీనియార్టీ జాబితా మార్చారని అయినా తప్పులు పోలేదని చెప్తారు. మూడుసార్లు జాబితా మార్చినా తప్పులు కొనసాగడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

పరిశీలించే వ్యవస్థ ఏది?

ఈ విషయంలో డీపీహెచ్ కార్యాలయంలోని కొందరు అవినీతి సిబ్బంది, యూనియన్ నేతల ప్రమేయం ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసే సమయంలోనే ఒకేచోట పనిచేసిన కాలాన్ని రాయాలనే తక్కువ రాయించినట్టు సమాచారం. 'కౌన్సెలింగ్ సమయంలో మనల్ని ఎవరూ అడగరు. ఆన్‌లైన్‌లో మనం రాసిందే లెక్క. నిజమా? కాదా? అని పరిశీలించే వ్యవస్థ లేదు' అన్న భావనతో ఇష్టం వచ్చినట్టు సర్వీసు రాశారని అంటున్నారు. ఇది ఈ ఒక్క విభాగానికే పరిమితమా? మిగతా విభాగాల్లోనూ ఇలాగే జరిగిందా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. వాస్తవానికి ఒక వ్యక్తి ఇచ్చిన వివరాలు నిజమో కాదో నిర్ధారించేందుకు వైద్యారోగ్య శాఖ ఇప్పటివరకు ఎలాంటి వ్యవస్థనూ ఏర్పాటు చేయలేదు. ఇదే అక్రమార్కులకు అవకాశంగా మారిందని, ఇదంతా పెద్ద కుంభకోణమనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా సర్వీస్‌ను నిర్ధారించే ఏర్పాట్లు చేయాలని, పారదర్శకంగా బదిలీలు జరపాలని కోరుతున్నారు.

317 అమలు చేయకుండా.. బదిలీలెలా?

వైద్యవిధాన పరిషత్తు (టీవీవీపీ) లోని జిల్లా క్యాడర్ ఉద్యోగులది విచిత్ర పరిస్థితి. టీవీవీపీ పరిధిలో మల్టీజోన్, జోనల్ స్థాయి పోస్టులకు 317 జీవో అమలు ప్రక్రియ పూర్తయినా.. జిల్లా క్యాడర్‌కు అమలు కాలేదు. ల్యాబ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్స్, డ్రైవర్లు, జూనియర్ అసిస్టెంట్ వంటి 17 రకాల పోస్టులు ఉన్నాయి. దీంతో ప్రస్తుతం చేపడుతున్న సాధారణ బదిలీల్లో తమకు అవకాశం రావడం లేదని వాపోతున్నారు.

బధిర విద్యార్థులకు అండగా స్కిల్‌సాఫ్ట్ ఇండియా

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): నైపుణ్యాభివృద్ధి సంస్థ స్కిల్ సాఫ్ట్ ఇండియా హైదరాబాద్ ఔదార్యాన్ని చాటుకుంది. మలక్‌పేటలోని బధిరుల ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించింది. సీఎస్ఆర్ నిధులతో డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేసింది. విద్యార్థులకు యూనిఫారాలు అందించడంతోపాటు, భవనం ఆధునీకరణ పనులు చేపట్టినట్టు స్కిల్‌సాఫ్ట్ ఉపాధ్యక్షుడు రామకృష్ణన్ తెలిపారు.

రేపు ఐఐటీ మద్రాస్ స్నాతకోత్సవం

హైదరాబాద్, జూలై 17(నమస్తే తెలంగాణ): ఐఐటీ మద్రాస్ 61వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం నిర్వహించనున్నారు. రసాయనశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన బ్రియాన్ కే కొబిల్కా ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.

సింగరేణి ఓసీపీ-2లో ప్రమాదం

- సైడ్‌వాల్ కూలి ఇద్దరు కార్మికుల దుర్మరణం
- మరో ఇద్దరికి గాయాలు
- ప్రమాదంపై కార్మిక సంఘాల కన్నెర్ర
- అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఫైర్




విద్యాసాగర్(ఫైల్), వెంకటేశ్వర్లు (ఫైల్)

రామగిరి, జూలై 17: సింగరేణిలో పండుగపూట ఘోర ప్రమాదం జరిగింది. రామగుండం-3 డివిజన్ పరిధిలోని ఓపెన్‌కాస్ట్-2 (ఉపరితల గని)లో సైడ్‌వాల్ కూలి ఇద్దరు కార్మికులు మృతిచెందారు. పెద్దపల్లి జిల్లా సెంటినరీ కాలనీకి చెందిన ఉప్పుల వెంకటేశ్వర్లు ఫిట్టర్‌గా, అదే కాలనీకి చెందిన మాదం సమ్మయ్య, ఫైవ్ ఇంక్లయిన్ కాలనీకి చెందిన గాదం విద్యాసాగర్, పెద్దపల్లికి చెందిన ఎర్రం శ్రీనివాసరాజు ఓసీపీ-2 (ఉపరితల గని)లో జనరల్ మజ్దూర్లుగా పనిచేస్తున్నారు. మూడు రోజులుగా గనిలోని క్వారీలో హైవాల్ సంప్ వద్ద పైప్‌లైన్ మరమ్మతులు చేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సెకండ్ షిఫ్ట్ డ్యూటీకి హాజరయ్యారు. క్వారీ వద్ద పనులు చేస్తుండగా, ప్రమాదవశాత్తు సైడ్‌వాల్ కూలి మీద పడటంతో వెంకటేశ్వర్లు (58), విద్యాసాగర్ (34) అక్కడికక్కడే మృతిచెందారు. పక్కనే ఉన్న కార్మికులు శ్రీనివాసరాజు, సమ్మయ్యకు గాయాలు కాగా, వారిని సెంటినరీకాలనీ డిస్పెన్సరీలో చేర్పించారు. వెంకటేశ్వర్లు, విద్యాసాగర్ మృతదేహాలను గోదావరిఖని సింగరేణి ఏరియా దవాఖానకు తరలించారు. కాగా, డ్యూటీకి వెళ్లిన కొద్ది గంటలకే తమ ఇంటి పెద్దలు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లారు. సింగరేణి సంస్థ డైరెక్టర్ జీవీ రెడ్డి ఇదే ఏరియాలో పర్యటించి భద్రతా చర్యలపై అధికారులతో సమీక్షించి వెళ్లిన కొద్ది గంటలకే ఈ ప్రమాదం జరగడం గమనార్హం.

అధికారుల నిర్లక్ష్యంపై కార్మికుల కన్నెర్ర

ప్రమాదంపై కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు కన్నెర్ర చేశారు. ప్రతికూల పరిస్థితిలో వర్షంలోనూ పనులు చేయించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో మరమ్మతులు చేయడం కష్టతరంగా ఉన్నదని ఉప్పుల వెంకటేశ్వర్లు మూడు రోజులుగా చెప్తున్నా అధికారులు పట్టించుకోలేదని, పైగా పనిచేయాలని ఒత్తిడి చేసి మృతికి కారణమయ్యారని ఆరోపించారు. పని స్థలం వద్ద ఒక ఇంజినీర్, సూపర్‌వైజర్ ఉండి పనులు కొనసాగించాల్సి ఉండగా, అక్కడ ఎవరూ లేకపోవడం ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నదని మండిపడ్డారు.

క్వారీ గుంతలో ఈతకు దిగి ముగ్గురు మృతి

సూర్యాపేట జిల్లా బొప్పారంలో ఘటన





రాజా, శ్రీపాల్‌రెడ్డి, ఉపాంశ (ఫైల్)

ఆత్మకూర్(ఎస్), జూలై 17: క్వారీ గుంతలో మునిగి ముగ్గురు మృత్యువాతపడ్డారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూర్.ఎస్ మండలం బొప్పారంలో చోటుచేసుకున్నది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జూపెడకు చెందిన ఉప్పారెడ్డి శ్రీపాల్‌రెడ్డి (40) ఏపీలోని నరసరావుపేటకు చెందిన తన స్నేహితుడు రాముల రాజా కుటుంబంతో కలిసి అత్తగారి ఊరైన బొప్పారం గ్రామానికి రెండ్రోజుల క్రితం వచ్చారు. బుధవారం ఉదయం పల్లె అందాలను చూద్దామని శ్రీపాల్‌రెడ్డి, ఆయన పెద్ద కుమారుడు చేతన్‌రెడ్డి, రాజా, ఆయన ఇద్దరు కూతుర్లు ఉపాంశ (12), రిషిక, శ్రీపాల్‌రెడ్డి వదిన కూతురు వర్షిత కలిసి బయటకు వెళ్లారు. శ్రీపాల్‌రెడ్డి మామ ఉపేందర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లివస్తూ చెరువు సమీపంలో ఉన్న క్వారీని చూసి ఆగారు. క్వారీలో నీళ్లు కనిపించడంతో సరదాగా ఈత కొడదామనుకున్నారు. చేతన్‌రెడ్డి నీళ్లలోకి దూకి బయటకు వచ్చేలోపే రాజా, ఆయన పెద్ద కూతురు ఉపాంశ నీటిలోకి దిగగా జారిపడి లోపలికి వెళ్లిపోయారు. వారిని కాపాడే ప్రయత్నంలో శ్రీపాల్‌రెడ్డి కూడా నీటిలో మునిగాడు. అదే సమయంలో రాజా చిన్న కూతురు రిషిక కూడా నీళ్లలోకి జారింది. చేతన్‌రెడ్డి రిషికను మాత్రం బయటకు తీసుకురాగలిగాడు. అప్పటికే రాజా, ఉపాంశ, శ్రీపాల్‌రెడ్డి పూర్తిగా నీటిలో మునిగిపోయారు. స్థానికులు వచ్చేసరికి శ్రీపాల్‌రెడ్డి, రాజా, ఉపాంశ ప్రాణాలు వదిలారు. శ్రీపాల్‌రెడ్డి ఖమ్మంలో బిల్డర్‌గా, రాజా హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఈ ఘటనతో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొన్నది.

జూరాలకు మొదలైన వరద

తుంగభద్రకు 71,682 క్యూసెక్కులు

ధరూరు/అయిజ, జూలై 17 : జూరాలకు వరద మొదలైంది. బుధవారం కర్ణాటకలోని నారాయణపూర్ డ్యాం 12 గేట్లను తెరిచి దిగువకు 37,260 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దీంతో జూరాల ప్రాజెక్టుకు 2,500 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదైంది. డ్యాం పూర్తిస్థాయి సామర్థ్యం 9.657 టీఎంసీలకుగాను ప్రస్తుతం 3.956 టీఎంసీలు ఉన్నట్టు అధికారులు తెలిపారు. తుంగభద్ర డ్యాంకు ఇన్‌ఫ్లో 71,682 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 293 క్యూసెక్కులుగా నమోదైంది. గరిష్ఠ నీటినిల్వ 105.788 టీఎంసీలకుగాను ప్రస్తుతం 41 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

మేడిగడ్డ బరాజ్‌కు భారీగా వరద

మహదేవపూర్/కాళేశ్వరం/కన్నాయిగూడెం/చర్ల, జూలై 17 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ (లక్ష్మి) బరాజ్‌కు ఎగువ నుంచి భారీగా వరద వస్తున్నది. ఎగువన ఉన్న మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత నది ద్వారా బుధవారం 49,500 క్యూసెక్కుల వరద రాగా, బరాజ్‌లోని మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు వదులుతున్నారు.

సమ్మక్క బరాజ్ వద్ద పెరుగుతున్న గోదావరి

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బరాజ్‌కు బుధవారం ఎగువ నుంచి 86,630 క్యూసెక్కుల వరద వస్తుండటంతో నీటిమట్టం 74.50 మీటర్ల ఎత్తుకు చేరుకున్నది.

తాలిపేరు ప్రాజెక్టుకు..

ఎగువన నుంచి భద్రాద్రి జిల్లాలోని తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. మొత్తం 25 గేట్లు ఎత్తి 70.75 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు.

భూమిపైనే పెట్టుబడి!



సినీతారల తళుకులు కెరీర్ పీక్‌లో ఉన్నంత కాలమే! అందుకే తమ కంటూ గుర్తింపు సంపాదించుకున్నాక వారి సంపాదనలో కొంత మొత్తాన్ని పెట్టుబడిగా మార్చుకుని భవిష్యత్తుని భద్రంగా మలుచుకునే ప్రయత్నం చేస్తారు. అయితే, ఎంత పెట్టుబడి పెడుతున్నామనే దానికంటే ఎక్కడ ఇన్వెస్ట్ చేస్తున్నామన్నదే ముఖ్యం. 'భూమిపై పెట్టుబడి ఎప్పటికైనా లాభదాయకమే' అనేది చాలామంది ఆర్థిక నిపుణులు ఇచ్చే సలహా. అదే బాటలో పయనిస్తున్నారు సినీతారలు. బాలీవుడ్, టాలీవుడ్ తేడా లేకుండా చాలామంది నటీనటులు భూములు కొనుగోలు చేస్తూ స్థిరాస్తులను పెంచుకుంటున్నారు. తాజాగా బాలీవుడ్ భామ కృతి సనన్ కూడా ఈ జాబితాలో చేరిపోయింది. సౌత్ ముంబయిలోనే ఖరీదైన ప్రాంతంగా పేరొందిన అలీబాగ్ టౌన్‌లో 2,000 స్క్వేర్ ఫీట్ ప్లాట్ కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. 'అందమైన డెవలప్‌మెంట్ అయిన సోల్ డి అలీబాగ్ లోని ద హౌజ్ ఆఫ్ అభినందన్ లోధాలో నేను కూడా ఒక గర్వమైన, సంతోషకరమైన ల్యాండ్ ఓనర్ అయ్యాను. భూమి కొనడం అనేది చాలా పెద్ద నిర్ణయం. నేను గత కొన్నాళ్లుగా అలీబాగ్‌లో ల్యాండ్ కొనాలని ఆలోచిస్తూ ఉన్నాను. ఇన్నాళ్లకు నా కల నెరవేరింది' అంటూ చెప్పుకొచ్చింది ఈ అందాల భామ. ఇటీవలే బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ సైతం ఇదే టౌన్‌లో 10,000 చదరపు అడుగుల ప్లాట్ కొనుగోలు చేయడం విశేషం.

నమస్తే తెలంగాణ

జిందగీ

11

హైదరాబాద్ | గురువారం 18 జూలై 2024 www.ntnews.com

ఆకలి రాజ్యంలో అమ్మ

ఆకలి రాజ్యంలో 'కూటి కోసం కూలి కోసం' పాటను గుర్తుకుతెస్తోంది ఓ చిత్రం. తల్లిగా బిడ్డను వదిలిపెట్టి బయటకురాలేని ఓ పేద తల్లి కథ ఇది. కన్నపిల్లాడు చేసేది లేక వీపున మోస్తూ, ఆ పసివాడి బాధ్యతను తీసుకుంటూనే పని చేస్తున్న తల్లి అమె. కడుపుకోసం కష్టపడుతున్న ఆ తల్లి బిడ్డ భవిష్యత్తు కోసం గుండె దిటవు చేసుకుని బతుకుపోరాటంలో గెలుస్తోంది అమ్మ. 'ఎంత కష్టం ఈ పేదతల్లికి' అంటూ లోకం ఆమెకు సంఘీభావం ప్రకటిస్తున్నది. జగ్ దీప్ చాన్‌కోడియా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియోను జూలై 16 నాటికి 90 మిలియన్ల వీక్షణలు, 7 లక్షల లైక్స్‌తో సోషల్ మీడియాలో నెటిజన్లను ఆకర్షించింది. సోషల్ మీడియాలో చాలామంది ప్రశంసలు, అభినందనలు అందుకుంటున్నది. ఈ తల్లి కష్టం తీరాలన్న నెటిజన్ల మాట నిజమవ్వాలని మనమూ కోరుకుందాం.



మీ వంటింట్లో ఇవి ఉన్నాయా?

ఉదయం లేవగానే ఇంటి పనులతోపాటు వంట చేసుకుని పిల్లలకు బాక్సులు కట్టి, ఆఫీసుకు క్యారేజీ సిద్ధం చేసుకొని పోవాలని పరిగెత్తడం ఇంటింటా సర్వసాధారణమే! అరగంట ఆలస్యంగా నిద్ర లేచామా... ఆ రోజు బాక్సులోకి పచ్చడి మెతుకులే గతి! అలాంటి సమయంలో ఇబ్బంది లేకుండా మార్కెట్లోకి వచ్చినవే స్మార్ట్ కిచెన్ గ్యాడ్జెట్స్. తక్కువ టైమ్‌లో ఎక్కువ వంటలు వండి చార్జే ఆ గ్యాడ్జెట్స్ ఏంటో మీరూ ఓ లుక్కేయండి.

మల్టీ కుక్కర్




ఒక్కో వంటకానికి ఒక్కో కుక్కర్, పాత్రలు వాడే అవసరం లేకుండా అన్నిరకాల వంటల్ని వండేందుకు అనువైనదే ఈ మల్టీ కుక్కర్. ఈ ఒక్క కుక్కర్‌తో అన్నం, ఇడ్లీ, సాంబార్, మ్యాగీ, కూరలు... ఇలా అన్నిరకాల వంటలు చేసుకోవచ్చు. ఐసోలేటెడ్ బౌల్‌తో అందుబాటులో ఉన్న దీన్ని శుభ్రం చేయడం కూడా తేలిక. వర్కింగ్ ఉమెన్స్‌కి, బ్యాచిలర్స్‌కి ఇది బాగా ఉపయోగపడుతుంది.

పాప్‌కార్న్ మేకర్



చిన్నాపెద్దా తేడా లేకుండా ఎక్కువగా ఇష్టపడే స్నాక్స్‌లో ఒకటి పాప్‌కార్న్. బయటికెళ్లి అందులు పెడితే గానీ దొరకని పాప్‌కార్న్ కాదు. ఈ ఖర్చును నియంత్రించేలా పాప్‌కార్న్ మేకర్ కొంటే సరి. ఏ కష్టం లేకుండా ఇంట్లోనే పిల్లలకు ఈవినింగ్ స్నాక్స్ నిమిషాల్లో సిద్ధం చేసేయొచ్చు.



స్టీల్ చాపింగ్ బోర్డ్

వంటింట్లో ఎక్కువగా వాడే వస్తువుల్లో ఒకటి చాప్ బోర్డ్. ఏ వంట చేయాలన్నా ముందుగా కూరగాయలు తరగాల్సిందే. అయితే చెక్కతో చేసిన చాప్ బోర్డ్ తరచూగా తడవడం వల్ల పాడవుతుంది. ఇక వైబర్, ప్లాస్టిక్ చాప్‌బోర్డ్‌ల వాడకం వల్ల వాటిలోని రేణువులు వంటలో కలిసే అవకాశం ఉంది. ఈ సమస్యలన్నిటికీ స్టీల్ చాపింగ్ బోర్డ్‌తో చెక్ పెట్టేయొచ్చు. ఏ చింతా లేకుండా స్టీల్ బోర్డ్‌పై చక్కగా కూరలు తరిగి వంటపాత్రలు మాదిరిగానే శుభ్రం చేసి, పెట్టుకుంటే సరి.





కబడ్డీ క్వీన్ మాధవి

కొందరి జీవితాలు నిత్య స్ఫూర్తిమంత్రాలు. ఆడామగా అన్న భేదాన్ని అధిగమించిన విజయ పతాకలు. ముందు మనకు నచ్చింది చేస్తే సమాజమూ మెచ్చుతుందని చేసి చూపించే మార్పు గొంతుకలు. అలాంటి వారిలో 'మాధవి బండారి' కూడా ఒకరు. నలభైయ్యేండ్ల క్రితం ఆడపిల్లలకు కబడ్డీ ఏంటి... అని వింతగా చూసిన సమాజంలోనే తాను కబడ్డీ ప్లేయర్‌నని గర్వంగా చెప్పుకొన్నారామె. జాతీయ స్థాయిలో పతకాలు గెలుచుకోవడమే కాదు, ఆ తర్వాత రాష్ట్ర టీమ్‌కి కోచ్‌గా, ప్రొ కబడ్డీ కమెంటేటర్‌గా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున పీఈటీలకు ట్రైనర్‌గా... ఏ పని చేసినా తన సావాసం కబడ్డీతోనే. ఇష్టంగా కష్టపడటమే తన విజయ రహస్యం అంటూ ఆట గురించి ఆమె 'జిందగీ'తో పంచుకున్న మాటలు.

ఆట గురించి చెప్పమంటే ఒకటో రెండో విషయాలు కాదు... నా దగ్గర బోలెడు కొత్త సంగతులు ఉంటాయి. ఎందుకంటే కబడ్డీ అనేది ఒక పోటీనో, ఒక విజయమో, ఒక పతకమో, ఒక పరాజయమో కాదు. అది నా జీవితం. నాతోపాటే పుట్టి నాతోపాటే పెరిగింది. ఒక రకంగా నా శరీరంలో ఒక భాగం. అందుకే నాకు ఊహ తెలిసిన నాటి నుంచి నేటి వరకూ పెండ్లి, పిల్లలు, ఉద్యోగం, బాధ్యతలు... అన్నిటితోపాటే ఆట ఉంది. దాని లోని ప్రతి అడుగునూ నేను ఆస్వాదిస్తా. పడుతూ లేస్తూ ఆడే ఈ ఆట నన్ను జీవితంలో పడకుండా నిలబెట్టింది. అయితే చిన్నప్పుడు పిల్లలతో కలిసి కబడ్డీ ఆడటమే మొదలుగా చూసే ఇదే సమాజంలో పెండ్లయి, పిల్లలు పుట్టాక కూడా దాన్ని కొనసాగించగలిగానంటే, అందుకు నా నేపథ్యం, కుటుంబమే కారణం.



పల్లె నేపథ్యం వల్లే...

మాది యాదగిరిగుట్ట దగ్గరి టీటీనగర్. నాన్న హైదరాబాద్‌లో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేసేవారు. నేను మా ఇద్దరు అక్కలు, ఇద్దరు అన్నయ్యలు... అందరం నాయనమ్మ, తాతయ్య దగ్గరే పెరిగాం. ఇంట్లో నేనే చిన్నదాన్ని. పల్లెటూరు అవడంతో రోజంతా ఆటలే ఆటలు. అందులోనూ ముఖ్యంగా కబడ్డీ, ఖోఖో... ఆడేవాళ్లం. అక్కడ ఏడో తరగతి పూర్తయ్యాక హైదరాబాద్ వచ్చాను. తర్వాత సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్లో చేర్పించారు. నాతోపాటు ఊరి నుంచి మరికొందరు పిల్లలు కూడా వచ్చారు. గేమ్స్ పీరియడ్‌లో ఇక్కడి వాళ్లు కూర్చుని ఆడే, ఇదే చేస్తుంటే... మా బ్యాచ్ మాత్రం పోటాపోటీగా కబడ్డీ, ఖోఖో ఆడేవాళ్లం. దాంతో పీఈటీ సర్ మమ్మల్ని ప్రత్యేకంగా ఆదరించారు. నేను స్కూల్ నేషనల్స్‌కి కూడా ఆడాను. అప్పటికే మమ్మల్ని శిక్షణ ఇచ్చే కబడ్డీ వ్యవస్థాపకులు బలరాం యాదవ్ చూశారు. వాళ్ల క్లబ్‌లో చేర్పించాలని ఎంతగానో ప్రోత్సహించారు. తర్వాత కస్తూర్బా కాలేజీలో ఇంటర్మీడియెట్ చేస్తూ కూడా జాతీయ స్థాయిలో ఆడాను. సీనియర్స్ విభాగంలో తొలిసారి తెలంగాణ జట్టుకు సిల్వర్ మెడల్ తీసుకొచ్చాం. ఇవన్నీ చూసి విశాఖ పోర్ట్ ట్రస్ట్ వారు పిలిచి ఉద్యోగం ఇచ్చారు. వాళ్ల టీంలో తెలంగాణ నుంచి ఎంపికైన మొదటిదాన్ని నేనే.

అప్పుడు మరి చిన్నదాన్ని అవడం వల్ల ఏడాది మాత్రమే పనిచేసి ఇంటికొచ్చేశాను.

ఉదాహరణగా చెబుతారు...


హైదరాబాద్ వచ్చాక ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో చేరాను. ఆటను మాత్రం కొనసాగించాను. తర్వాత పెండ్లయింది. ఏడాదికే బాబు, మళ్లీ పాప. పసిపిల్లలు అవడంతో కొన్నాళ్లు ప్రాక్టీస్ చేయలేదు. అప్పుడే రాష్ట్రంలో ఆఫ్రో ఏషియన్ గేమ్స్ ప్రారంభమయ్యాయి. మహిళా కోటలకు ప్రాధాన్యం ఉంటుందని తెలియడంతో మావారి సహకారంతో నేను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బెంగళూరులో డిప్లొమా ఇన్ స్పోర్ట్స్ కోచింగ్‌లో చేరాను. నా జీవితంలో అత్యంత కష్ట సమయం అది. రెండు మూడేండ్ల పిల్లలు, భర్తను వదిలిపెట్టి ఎక్కడో దూరంగా ఒక్కదాన్ని ఉండటం. అంతే కాదు, ప్రసవాల కారణంగా ఫిట్‌నెస్‌కి దూరమవడంతో అక్కడ ప్రాక్టీస్ చాలా కష్టమయ్యేది. అక్కడివాళ్లు తొలుత ఈ పిల్లల తల్లి ఎందుకొచ్చింది అన్నట్టు చూశారు. కానీ నాకు వెనక్కి తిరిగి రావడం ఇష్టం లేదు. అందుకే మూడు వారాలపాటు విపరీతంగా కష్టపడి ఫిట్‌నెస్ పెంచుకున్నా. కాలి ఎముకలు బాగా వాచిపోయాయి. కానీ నేషనల్ ప్లేయర్‌గా నా సత్తా ఏంటో ఆ తర్వాతే వాళ్లు చూశారు. ఇంటికి పంపించేద్దాం అనుకున్న అమ్మాయిలో ఇంత ప్రతిభ ఉందా అని ఆశ్చర్యపోయారు. ఇప్పటికీ సాయ్‌లో పాఠాలు చెప్పేటప్పుడు నన్ను ఉదాహరణగా చెబుతుంటారని విన్నప్పుడు నా కష్టం వృథా పోలేదు అనిపిస్తుంది.

గొంతు గుర్తుపడతారు...

అక్కడినుంచి వచ్చాక మన స్టేట్ టీంకి కొన్నేండ్లపాటు కోచ్‌గా పనిచేశా. దాంతోపాటు బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఎంఫిల్, పీహెచ్‌డీ... ఇలా చదువులూ పైచదువులూ కానిచ్చాను. అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయికి ఎదిగాను. తర్వాత డీఎస్సీ పడటంతో పీఈటీగా పనిచేశా. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసిన నేను ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ ఇవ్వడమేంటని ఎవ్వరూ అనుకోలేదు. ఆట ఎంజాయ్ చేశా. దీన్ని ఆస్వాదించా. మాటలు ఇప్పటికీ ఎక్కువన్నా ఆనందంగా ఉంటాం. అది వంద శాతం నిజం. జీవితంలో నా శిక్షణను చూసి రాష్ట్రంలోని పీఈటీలకు మీరు కోచింగ్ ఇవ్వాలంటూ

వాళ్ల ప్రోత్సాహమే

ఇప్పుడంటే నేను కబడ్డీ ప్లేయర్‌ని అని గొప్పగా చెప్పుకుంటున్నారు. కానీ, ఒకప్పుడు కబడ్డీ ఆడతా... అంటే ఒక రకంగా చూసేవాళ్లు. కానీ అలాంటి సమయంలో కూడా మా నాన్న నన్నెప్పుడూ నిరుత్సాహపరచలేదు. స్కూల్లో ఉన్నప్పుడు తెల్లవారుజామున నాలుగు గంటలకు లేచి నన్ను లేపి ప్రాక్టీస్‌కి తీసుకెళ్లే వారు. ప్రత్యేకంగా ఆహారం పెట్టేవారు. ఏ పనిచేసినా 'నీకింది బిడ్డా... తగ్గుతుంటే' అని ప్రోత్సహించేవారు. మా వారు అచ్చం అలాగే దొరకడం నా అదృష్టం. నా ప్రతి అడుగులో ఆయన ఉంటారు. ఆయన ప్రోత్సాహం ఉంటుంది. మా పిల్లలు అంతే సపోర్ట్ చేస్తారు. ఆడపిల్లలు కబడ్డీ ఇలా... అని నాకెప్పుడూ అనిపించలేదు. అందుకే నేను కూడా నా పిల్లలు, నేను పాఠాలు చెప్పే పిల్లలు ఎవరి దగ్గరైనా ఆడామగా తేడా చూపించను. కోచింగ్‌లోనే కాదు, కెరీరు పట్టుదలన్నా, కోర్ట్‌లో మార్గాలు చేయాలన్నా... అన్నిటా ఆడపిల్లలు ఉండాల్సిందే అని చెబుతాను. వాళ్లకిచ్చేదుకు మనవాళ్లంతా ఇవ్వాలని. మనం సమానత్వం కోరుకుంటున్నప్పుడు అన్నిటా సమానంగా ఉండాల్సిందే. అప్పుడే మనం విజయం సాధించగలం.



నన్ను హైదరాబాద్‌కి పిలిచారు. గత కొన్నేండ్ల నుంచి ఇక్కడే డెప్యుటేషన్ మీద పనిచేస్తున్నాను. ఇక్కడ చేస్తున్న సమయంలోనే స్టార్ స్పోర్ట్స్ వాళ్లు ప్రొ కబడ్డీ లీగ్‌కి మంచి కామెంటేటర్ కావాలని కబురు చేయడంతో మహిళా కోచ్‌గా నా పేరు వాళ్లకి చేరింది. తొలి పరీక్షలోనే వాళ్లు నా కామెంటరీ విని ఆశ్చర్యపోయారు. అలా ప్రొ కబడ్డీకి తొలి తెలుగు మహిళా కామెంటేటర్‌గా పనిచేశా. ఆ సీజన్లు విపరీతంగా హిట్ అవడంతో నా గొంతు కూడా అంతే ఫేమస్ అయింది. చాలామంది గుర్తుపడతారు కూడా. మొత్తం ఎనిమిది సీజన్లకు కమెంటేటర్‌గా పనిచేశా. ఖేలో ఇండియా, తెలంగాణ ప్రీమియర్ లీగ్, కబడ్డీ వరల్డ్ కప్ ఈవెంట్లలో వ్యాఖ్యాతగా వ్యవహరించా. నాకు ఆట మీద పట్టు ఉండటంతో స్టార్ స్పోర్ట్స్ హిందీ, ఇంగ్లిష్ భాషల కామెంటేటర్లకు నాతో పాఠాలు చెప్పించేవాళ్లు. కబడ్డీకి నా వంతు ఏదో తిరిగి ఇవ్వాలి అనేది నా గొంతు పాత్ర కూడా ఉండటం గొప్పగా అనిపిస్తుంటుంది.

... లక్ష్మీహరిత ఇంద్రగంటి

గడసంతల శ్రీనివాస్

నీ బ్లౌజు బంగారం కానూ..!

బంగారం పెట్టి కొనడం తెలిసిందే. బంగారు అంచు చీరలు కట్టుకోవడమూ చిన్నదే. కానీ ఇప్పుడు కనకపు జాకెట్లు తొడుక్కుంటున్నారు సినీగాల వనితలు. మొన్న అంబానీ ఇంట పెండ్లి వేడుకల్లో పాడుహిమన ఈ వింతలు, కాంతులు కాంచనంపై ఉండే మక్కువను మిక్కిలి చేసి చూపిస్తున్నాయి. జాకెట్లుగల అమ్మ ఏ కోఫ్యాయిలా వేస్తుంది అన్నట్లు, డబ్బులున్న అమ్మాయి ఏ రవికైనా తొడుగుతుంది అనుకుంటే పప్పు. కానీ, అందులోనూ ఎన్నో ప్రత్యేకతలు ఉండేలా ఈ జాకెట్లను డిజైనర్లు తీర్చిదిద్దడంతో అవి వార్తల్లో నిలిచాయి. తన తమ్ముడి పెండ్లిలో ఈశా అంబానీ వేసుకున్న రవికను ప్రముఖ డిజైనర్ అబు జానీ సందీప్ ఖోస్లా రూపొందించారు. ఆమె తల్లి కట్టుకున్న చీర నుంచి తీసుకున్న జరీ దారాలు, దారాలతో లాకెట్టులాంటి వాటిని ఇందులో కూర్చారు. కెంపులు, పచ్చలు, వజ్రాలు పొదిగిన ఈ రవిక నిండి నగలా ఆకర్షించింది. ఇక, మరో రోజు ఇదే ఈవెంట్‌లో ప్రముఖ నటి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ మరో బంగారు రవికలో మెరిసింది. కాయలు, లక్ష్మీ లాకెట్లు, మామిడిపిందెలు, చిలుకల డిజైన్లు ఇందులో తళతళ్లాడుతున్నాయి. హిమది బెంగాల్ అనిరారిత మొదల్లోనే దీన్ని అలంకరించారు. ఇక, అంతర్జాతీయంగా ఓ ఈవెంట్ కోసం అమెరికన్ ఫ్యాషన్ మోడల్ గిగి హదిద్ కూడా అచ్చంగా బంగారం రవికను ధరించింది. కామసూత్ర స్ఫూర్తితో రూపొందించిన ఈ రవికలో దక్షిణ భారత దేశానికి చెందిన టెంపుల్ జువెల్లరీ డిజైన్లను పొదిగారు. దీన్ని కూడా అబు జానీ సందీప్ ఖోస్లానే డిజైన్ చేశారు. మొత్తానికి బంగారు బ్లౌజ్ నేటి హాట్ ట్రెండ్ అయిందన్న మాట!



సాయం చేయనిద్దాం..

పిల్లల విషయంలో తల్లిదండ్రులకు ఆకాశమంత అంచనాలు ఉంటాయి. వారు ప్రయోజకులు కావాలని ప్రణాళికాబద్ధంగా ఎన్నో చేస్తుంటారు. ఈ క్రమంలో వారిని ఒత్తిడికి కూడా గురిచేస్తుంటారు. అంతేకాదు, స్వేచ్ఛగా తిరగనివ్వరు కూడా. దాంతో పిల్లలు తల్లిదండ్రుల మాట వినకపోవడం, క్రమశిక్షణ కారణంగా యాక్టివ్‌గా లేకపోవడం వంటివి గమనించొచ్చు. కఠిన నియమాల్లో పెరిగిన పిల్లలు పెద్దయ్యాక కొరకరాని కొయ్యల్లా తయారయ్యే ప్రమాదం ఉంది. అందుకే, పిల్లల విషయంలో తల్లిదండ్రులు పట్టువిడుపులు ప్రదర్శిస్తేనే వారి భవిష్యత్తుకు బంగారు బాటలు పరిచినవారు అవుతారు.



సహాయపడే గుణం: తల్లిదండ్రుల గుణగణాలు పిల్లలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. మీరు స్వార్థంగా ఉంటూ... పిల్లలు నిజాయతీగా ఉండాలని కోరుకోవడం సరికాదు. ఇతరులకు సాయం చేసే లక్షణం మీలో ఉన్నప్పుడే... అది పిల్లలకు చెప్పకుండానే అలవడుతుంది. మీరు ఆపదలో ఉన్నవారికి సాయం చేస్తే... వాళ్లూ అలాగే తయారవుతారు. ఎవరికి సాయం చేయాలి, ఎందుకు చేస్తున్నాం, సాయం పొందిన వారి అవసరం ఎంత అనేవి సరిగా తెలియజేయాలి. అప్పుడే నలుగురికీ సాయం చేసే లక్షణం మీ పిల్లల్లో పెంపొందుతుంది.

పాజిటివ్ ఆలోచనలు: పిల్లల్లో ముందుగా పాజిటివ్ ఆలోచనలను పెంపొందించాలి. చదువు, ఇలా ఏ అంశంలోనైనా వారిని ప్రోత్సహించాలి. వారికి ఎందులో ఆసక్తి ఉందో గమనించి... ఆ దిశగా నడిపించాలి. మార్కులు సరిగ్గా రాకపోతే నిరుత్సాహపరచకూడదు. చదువు ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ నాలుగు మంచిమాటలు చెబుతూ వారిని నిరాశావాదం దారిలోకి వెళ్లనివ్వకూడదు.

బాధ్యతలు అప్పగించాలి: పిల్లలు ఎదుగుతున్న కొద్దీ వారిని చదువుకోమని చెబుతూ ఉంటాం. చదువుతోపాటు ఇంట్లో చిన్నచిన్న పనులు వాళ్లకు అప్పగించాలి. ఆ పని పూర్తిచేసే బాధ్యత వారిదేనని చెప్పాలి. దానివల్ల పిల్లల్లో కృషి, పట్టుదల పెరుగుతాయి.

పోటీ ముఖ్యం: ఏ పని మొదలుపెట్టినా దానిని సక్రమంగా పూర్తి చేయాలని పదేపదే చెబుతూ ఉండాలి. పోటీ పెట్టి చేసే పూర్తిచేసిన పని ఏదీ ఉండదని చెప్పాలి. ఒక గోల్ పెట్టుకుని దాని దిశగా పయనించి సాధించడం అలవాటు చేయాలి. అంతేకాదు, ఏ విషయమైనా తల్లిదండ్రులతో పంచుకునే స్వేచ్ఛ ఇవ్వాలి.

మనసుల్ని మాయచేసే బొమ్మలాట



'చిన్నప్పుడు అందరం బొమ్మలాట ఆడే ఉంటాం. పిల్లలందరం కలిసి ఏదో వంట వండినట్టుగా, వడ్డిస్తున్నట్టుగా, తింటున్నట్టుగా నటించే ఉంటాం. 'ఇదిగో నీకోసం వండాను తిను..' అంటే మనం ఏమీ లేకపోయినా తిన్నట్టు నటిస్తాం. 'కల్కి 2898ఏడీ' సినిమా అలాంటిదే. ప్రేక్షకుల్ని అలా మాయ చేస్తుంది. అందర్నీ ఆ మాయలో పడేసినవాడే నాగ్అశ్విన్.. ఒకప్పుడు సింగీతం శ్రీనివాసరావు ఇలాగే ఉండేవారు.' అన్నారు మహానటుడు కమల్‌హాసన్. 'కల్కి 2898ఏడీ'లో ఆయన యాస్కిన్‌గా అతి క్రూరమైన పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఈ సినిమా వెయ్యికోట్లకు పైగా వసూళ్లను రాబట్టి, విజయవంతంగా ప్రదర్శితమవుతున్న సందర్భంగా ఈ సినిమా బృందం తమ అనుభవాలు పంచుకుంటున్నది. ఈ సందర్భంగా కమల్‌హాసన్ మాట్లాడారు. 'ఈ సినిమాకొస్తున్న ఆదరణ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి సక్సెస్‌లు ప్రభాస్‌కు రొటీన్‌గా మారాయి. ఆతను నటించిన చాలా చిత్రాలు వెయ్యికోట్ల క్లబ్‌లో చేరాయి. నాకు మాత్రం ఈ సినిమా చాలా ప్రత్యేకం. ఇప్పటికే థియేటర్లో నాలుగుసార్లు చూశా. యాస్కిన్ పాత్ర కోసం ఆ గెటప్ చూసి, ముందు ఇబ్బందిగా అనిపించినా, తర్వాత ఉత్సాహం పెరిగింది. ఈ ఒక్కపాత్ర మేకప్‌కోసం లాస్ ఏంజిల్స్ వెళ్లాం. పార్ట్-2లో యాస్కిన్ పాత్ర ఇంకా ఎక్కువ ఉంటుంది' అన్నారు కమల్‌హాసన్.

14 ఏళ్ల తర్వాత రీఎంట్రీ



సంభవయ్యవ వడిలో కూడా వన్నెతరగని అందంతో అలరిస్తున్నది చెన్నై సోయగం త్రిష. 'పొన్నియన్ సెల్వన్' చిత్రంతో తిరిగి ఇండస్ట్రీలో పూర్వ వైభవాన్ని సంపాదించుకున్న ఈ భామ ప్రస్తుతం భారీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. కమల్‌హాసన్‌తో 'థగ్‌లైఫ్', చిరంజీవితో 'విశ్వంభర', మలయాళంలో మోహన్‌లాల్ సరసన ఓ సినిమాలో నటిస్తున్నది త్రిష. తాజా సమాచారం ప్రకారం ఈ భామ బాలీవుడ్‌లో రీఎంట్రీ ఇవ్వనుందని సమాచారం. 14 ఏళ్ల క్రితం అక్షయ్‌కుమార్‌తో కలిసి 'ఖట్టా మీఠా' అనే చిత్రంలో నటించింది త్రిష. ఆ తర్వాత పూర్తిగా దక్షిణాది చిత్రాలకే పరిమితమైపోయింది. ప్రస్తుతం సౌత్‌లో ఆమెకున్న క్రేజ్ దృష్ట్యా బాలీవుడ్ దర్శకనిర్మాతలు కూడా అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. తాజాగా ఈ సొగసరి బాలీవుడ్‌లో సల్మాన్‌ఖాన్ సరసన 'ది బుల్' అనే చిత్రంలో నటించబోతున్నది. తమిళ దర్శకుడు విష్ణువర్ధన్ రూపొందిస్తున్న ఈ సినిమా త్వరలో సెట్స్‌పైకి షూటింగ్ జరుపుకోనుంది. దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత త్రిష బాలీవుడ్‌లో రీఎంట్రీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది.

ఆర్.నారాయణమూర్తికి స్వల్ప అస్వస్థత



పీపుల్స్‌స్టార్, అభ్యుదయ చిత్రాల రూపకర్త, దర్శక నిర్మాత ఆర్.నారాయణమూర్తి బుధవారం స్వల్ప అస్వస్థతకు లోనయ్యారు. ఆయన హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్నారు. నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ఆధ్వర్యంలో వైద్యులు ఆయన్ని పర్యవేక్షిస్తున్నారు. ఆయన క్రమంగా కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందంతో ఆర్. నారాయణమూర్తికి మెరుగైన చికిత్స అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా నిమ్స్ డైరెక్టర్‌ను ఆదేశించారు. తన ఆరోగ్యం గురించి అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దేవుడి దయవల్ల బాగానే కోలుకుంటున్నానని, త్వరలో అన్ని విషయాలను వెల్లడిస్తానని ఆర్.నారాయణమూర్తి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

పండగ వచ్చిందే చాన్నాళ్లకు..



విక్రమ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'తంగలాన్'. కోలార్ బంగారు గనుల నేపథ్యంలో యథార్థ ఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పా.రంజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మాత. పార్వతి తిరువోతు, మాళవిక మోహనన్ కథానాయికలు. త్వరలో ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని 'మనకి మనకి..' అనే లిరికల్ సాంగ్‌ను బుధవారం విడుదల చేశారు. జీవీ ప్రకాష్‌కుమార్ స్వరపరచిన ఈ పాటకు భాస్కరభట్ల సాహిత్యాన్ని అందించారు. 'మనకి మనకి మనలో మనకి పండగ వచ్చిందే చాన్నాళ్లకి..అలికీ అలికీ ఊరే అలికీ ముగ్గులు వేసేద్దాం ముంగిళ్లకి..' అంటూ చక్కటి భావాలతో ఈ గీతం సాగింది. ఈ సినిమాలో కోలార్ ప్రాంతంలోని ఓ తెగకు నాయకుడి పాత్రలో విక్రమ్ కనిపించనున్నారు.

మేజర్ వరదరాజన్ సాహసాలు



శివకార్తికేయన్ కథానాయకుడిగా నటిస్తున్న 'అమరన్' చిత్రం దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని మేకర్స్ బుధవారం ప్రకటించారు. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కమల్‌హాసన్, ఆర్.మహేంద్రన్ నిర్మిస్తున్నారు. సాయిపల్లవి కథానాయిక. శివ్ అరూర్, రాహుల్‌సింగ్ రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్' అనే పుస్తకంలోని 'మేజర్ వరదరాజన్' పాత్ర ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. కశ్మీర్ నేపథ్యంలో నడిచే ఈ యాక్షన్ డ్రామాలో శివకార్తికేయన్ ఆర్మీ మేజర్ పాత్రలో కనిపిస్తారు. అత్యుత్తమ సాంకేతిక విలువలతో దేశభక్తి ప్రధానంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నామని మేకర్స్ తెలిపారు



హైదరాబాద్ నా సెకండ్ హోమ్

ఇటీవలే తన చిరకాల మిత్రుడు, గ్యాలరిస్ట్ నికోలస్ సచ్‌దేవ్‌ను పెళ్లాడింది కథానాయిక వరలక్ష్మి శరత్‌కుమార్. థాయ్‌లాండ్‌లో వీరి పెళ్లి జరిగింది. వివాహానంతరం తొలిసారి తన భర్తతో కలిసి హైదరాబాద్‌కు విచ్చేసింది వరలక్ష్మి శరత్‌కుమార్. ఈ సందర్భంగా కొత్త దంపతులు మీడియాతో ముచ్చటించారు. వరలక్ష్మి శరత్‌కుమార్ మాట్లాడుతూ 'నా సినీ ప్రయాణంలో తెలుగు ప్రేక్షకులు చూపించిన ఆదరణ మరువలేనిది. హైదరాబాద్ నాకు సెకండ్‌హోమ్. నా భర్తతో కలిసి ఫస్ట్‌టైమ్ హైదరాబాద్‌కు రావడం చాలా ఆనందంగా ఉంది. మీ ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాలు చేస్తాను. మీ ఆదరణ కలకాలం ఉండాలని కోరుకుంటున్నా' అని చెప్పింది. తన భార్య గ్రేట్ హ్యూమన్ బీయింగ్ అని, ఆమెను పెళ్లాడటం తన అదృష్టమని నికోలస్ సచ్‌దేవ్ అన్నారు.

ఫ్యామిలీ సినిమాలు ఎవర్‌గ్రీన్

వైవిధ్యమైన కథలతో సినీ ప్రయాణం సాగిస్తున్నారు ప్రియదర్శి. గత ఏడాది 'బలగం' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఆయన నటిస్తున్న తాజా రొమాంటిక్ చిత్రం 'డార్లింగ్'. అశ్విన్‌రామ్ దర్శకుడు. నభానటేష్ కథానాయికగా నటించింది. ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా బుధవారం ప్రియదర్శి పాత్రికేయులతో పంచుకున్న విశేషాలు..




- ప్రస్తుతం కంటెంట్‌కే మంచి రోజులొచ్చాయి. ప్రేక్షకులు కొత్త కథలను, వినూత్న ఆలోచనలను ఇష్టపడుతున్నారు. మల్లేశం, బలగం, సేవ్ ది టైగర్స్ చిత్రాలు ఫ్యామిలీ డ్రామాస్‌కు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని నిరూపించాయి.
- 'డార్లింగ్' సినిమాలో కథానాయిక పాత్ర స్ప్లిట్ పర్సనాలిటీతో బాధపడుతుంటుంది. ఈ క్రమంలో పండే వినోదం కడుపుబ్బా నవ్విస్తుంది. తెరపై హీరోహీరోయిన్లు ఇద్దరూ బాధపడుతుంటే ప్రేక్షకులకేమో నవ్వొస్తుంటుంది. డార్క్ కామెడీలో ఉన్న మ్యాజిక్ అది. సరికొత్త కాన్సెప్ట్‌తో పాటు దానిని ప్రజెంట్ చేసిన విధానం కూడా విభిన్నంగా అనిపిస్తుంది.
- నభానటేష్‌తో నటించడం మంచి ఎక్స్‌పీరియన్స్. మా ఇద్దరి జోడీ చాలా ఫ్రెష్‌గా ఉందని చాలా మంది చెప్పారు. ఈ సినిమా కోసం మేమిద్దరం పదిహేను రోజుల పాటు వర్క్‌షాప్‌లో పాల్గొన్నాం. ఇందులో మా ఇద్దరి క్యారెక్టర్స్ పరస్పర విరుద్ధంగా కనిపిస్తాయి. ఈ క్రమంలో చక్కటి వినోదం పండుతుంది.
- 'హనుమాన్' వంటి పాన్ ఇండియా సక్సెస్‌ఫుల్ మూవీ తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నుంచి వస్తున్న చిత్రమిదే కావడం ప్రత్యేకంగా భావిస్తున్నా. 'హనుమాన్' రిలీజ్‌కు ముందే 'డార్లింగ్' సినిమా కథ ఓకే అయింది. నిర్మాతలు నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను తెరకెక్కించారు.
- ఈ సినిమాలో నేను డ్యాన్సులు కూడా చేశాను. అంత బాగా చేస్తానని నాకే తెలియదు (నవ్వుతూ). దర్శకుడు అశ్విన్‌రామ్, డ్యాన్స్ మాస్టర్ విజయ్ సహకారంతో మంచి డ్యాన్స్ పర్‌ఫార్మ్ చేసే అవకాశం దక్కింది. సంగీత దర్శకుడు వివేక్‌సాగర్‌కు 25వ సినిమా ఇది. మేం 25 ఏళ్లుగా మంచి మిత్రులం. ఈ సినిమాకు అద్భుతమైన పాటలిచ్చాడు.
- ఏడాదికి రెండొందల సినిమాలొస్తే అందులో థియేటర్స్‌లో చూసి నచ్చుకునే సినిమాలు పదిలోపే ఉంటాయి. 'డార్లింగ్' అదే విధంగా గుర్తుండిపోతుంది. కావాల్సినంత వినోదం, మంచి పాటలు, ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాతో ఆకట్టుకుంటుంది. నా తదుపరి చిత్రం '35 చిన్న కథ కాదు' ఆగస్ట్ 15న విడుదలవుతున్నది. ఆ తర్వాత ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నా. వైజయంతీ మూవీస్‌లో రోషన్‌తో ఓ సినిమా ఉంది. 'సేవ్ ది టైగర్స్ సీజన్-3' కూడా చేయాల్సి ఉంది.

యథార్థ ఘటన ఆధారంగా..



రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్ కనకాల ముఖ్యపాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ది బర్త్‌డే బాయ్'. విస్కీ దర్శకుడు. ఈ నెల 19 రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాత భరత్ చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'నేను, దర్శకుడు ఇద్దరం అమెరికాలో మంచి మిత్రులం. దర్శకుడు విస్కీ లైఫ్‌లో జరిగిన ఓ సంఘటన ఆధారంగా ఈ సినిమా తీశాం. థ్రిల్లర్ జోనర్‌లో సాగే ఈ చిత్రంలో వినోదంతో పాటు ఫ్యామిలీ డ్రామా కూడా ఉంటుంది. బర్త్‌డే పార్టీ కొందరి మిత్రుల జీవితాలను ఎలా మార్చిందనేది ఆసక్తికరంగా ఉంటుంది. అమెరికాలో కూడా ఈ సినిమాను విడుదల చేస్తున్నాం. 48 గంటల్లో జరిగే కథగా అద్యంతం ఆకట్టుకుంటుంది' అన్నారు.



ఆగస్ట్‌లో వస్తున్న 'బడ్డీ'

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న చిత్రం 'బడ్డీ'. శామ్‌ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. అడ్వెంచరస్ యాక్షన్ డ్రామాగా సరికొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆగస్ట్ 2న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. టెడ్డీబేర్ నేపథ్యంలో సాగే ఈ కథ అద్యంతం ఉత్కంఠను పంచుతుందని, చక్కటి ఎమోషన్స్‌తో ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది. హిప్‌హాప్ తమిళ అందించిన పాటలకు మంచి స్పందన లభిస్తున్నదని దర్శకుడు తెలిపారు. గాయత్రి భరద్వాజ్, అజ్మల్ అమీర్, ప్రిషా రాజేష్‌సింగ్, ముఖేష్‌కుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కృష్ణన్ వసంత్, సంగీతం: హిప్‌హాప్ తమిళ, రచన-దర్శకత్వం: శామ్ ఆంటోన్.



భయపెట్టే 'భవనం'

సప్తగిరి, ధనరాజ్, షకలక శంకర్, అజయ్, మాళవిక సతీషన్, స్నేహ ఉల్లాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'భవనమ్'. 'ది హాంటెడ్ హౌజ్' ఉపశీర్షిక. బాలాచారి కూరెళ్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సూపర్‌గుడ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తున్నది. ఈ సినిమాను ఆగస్ట్ 9న విడుదల చేయబోతున్నట్లు నిర్మాతలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఓ భవంతి నేపథ్యంలో సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో సాగే కథాంశమిదని, చక్కటి వినోదం కూడా ఉంటుందని చిత్ర బృందం పేర్కొంది. ఇటీవల విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని నిర్మాతలు పేర్కొన్నారు. తాగుబోతు రమేష్, బిత్తిరి సత్తి, మునిరోగౌడ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాతలు: ఆర్.బి.చౌదరి, వాకాడ అంజన్ కుమార్, వీరేంద్ర సీర్వి.

మహిళా సాధికారత నేపథ్యంలో..

వినోద్‌కిషన్, అనూష కృష్ణ జంటగా నటిస్తున్న చిత్రం 'పేక మేడలు'. నీలగిరి మామిళ్ల దర్శకుడు. రాకేష్ వర్రే నిర్మాత. ఈ నెల 19న విడుదల కానుంది. డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని విడుదల చేస్తున్నారు. దర్శకుడు మాట్లాడుతూ 'మహిళా సాధికారత ప్రధాన అంశంగా ఈ చిత్రాన్ని రూపొందించాం. సమాజానికి చక్కటి సందేశం ఉంటుంది. ఇటీవల వేసిన పెయిడ్ ప్రీమియర్స్‌కు మంచి స్పందన లభించింది' అన్నారు. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతకు కూడా కనెక్ట్ అయ్యే కథ ఇదని నిర్మాత రాకేష్ వర్రే తెలిపారు. సందేశాత్మక కథలో భాగం కావడం ఆనందంగా ఉందని నాయకానాయికలు పేర్కొన్నారు. ఈ చిత్రానికి స్మరణ్ సాయి సంగీతాన్నందిస్తున్నారు.

